RNI.No. APTEL/2014/57702

ESTD: 1999

www.voodayam.com



వుదయం


సంబరాల జీవితం సౌభాగ్యాల సౌరభం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
46 Years
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

గుంటూరు | 03-06-2026 బుధవారం | సంపుటి : 13 | సంచిక : 87 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously Published from Guntur, Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Warangal | Postal Regd. No. GTR/117/2025-27 | Follow us on

అమరవీరుల త్యాగాలు, దశాబ్దాల ప్రజాస్వామ్య పోరాటాల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం

గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా



హైదరాబాద్, జూన్ 2 (వుదయం):

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అమరవీరుల త్యాగాలకు, దశాబ్దాల ప్రజాస్వామ్య పోరాటాలకు ప్రతీక అని రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం లోక్‌భవన్‌లో గవర్నర్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు.అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఆయన ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ, ప్రపంచ వ్యాప్తంగా నివసిస్తున్న తెలంగాణ బిడ్డలందరికీ గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగించారు. ఆధునిక తెలంగాణ నిర్మాణానికి పునాదులు వేసిన ప్రతి ఒక్కరినీ ఈ సందర్భంగా స్మరించుకోవాలని గవర్నర్ పిలుపునిచ్చారు. "జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ" అనే సూక్తిని ప్రస్తావిస్తూ, జన్మభూమి స్వర్గం కంటే గొప్పదని పేర్కొన్నారు. తెలంగాణ శతాబ్దాల నాటి సంస్కృతి, సంప్రదాయాలు, గ్రామీణ వ్యవసాయ వారసత్వం రాష్ట్ర అసలైన జీవనాడిగా నిలిచాయని గవర్నర్ అన్నారు. కాకతీయుల కాలం నాటి గొలుసుకట్టు చెరువుల నుంచి నేటి ఆధునిక సాగునీటి ప్రాజెక్టుల వరకు రైతాంగం చేసిన కృషి తెలంగాణను సస్యశ్యామలం చేసిందని కొనియాడారు.వ్యవసాయ రంగంతో పాటు ఐటీ, ఫార్మా, స్టార్టప్ తదితర రంగాల్లో తెలంగాణ అంతర్జాతీయ గుర్తింపు సాధించడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలు, 'సర్వే భవంతు సుఖినః' అనే ఆదర్శ స్ఫూర్తితో గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమం, నగరాల ఆధునికీకరణ సమపాళ్లలో సాగుతూ సుసంపన్న తెలంగాణ నిర్మాణం జరగాలని గవర్నర్ ఆకాంక్షించారు.తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించి దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషించాలని గవర్నర్ ఆకాంక్షించారు.వేడుకల్లో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం దాన కిషోర్, సంయుక్త కార్యదర్శి శ్రీ శశికిరణా చారి, లోక్ భవన్ అధికారులు, ఉద్యోగులు ,సిబ్బంది పాల్గొన్నారు.

అమరుల త్యాగాల పునాదులపై
స్వేచ్ఛా తెలంగాణ



- 'తెలంగాణ రైజింగ్ - 2047': అన్నదాతే ఈ రాష్ట్రానికి ఊపిరి
- రూ.20,616 కోట్ల రుణమాఫీ.. రైతులకు రుణవిముక్తి
- సాగునీటి రంగానికి అగ్రప్రాధాన్యత: పెండింగ్ ప్రాజెక్టులపై నజర్

హైదరాబాద్, జూన్ 2 (వుదయం):

హైదరాబాద్: తెలంగాణ స్వరాష్ట్ర అస్తిత్వం కోసం దశాబ్దాల ఉద్యమంలో ఎందరో అమరులు తమ ప్రాణాలను త్యాగం చేశారని ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమరుల త్యాగాలకు, తెగువకు ఆయన శిరస్సు వంచి నమస్కరించారు. ప్రతి ఏటా ఈ త్యాగాల చరిత్రను స్మరిస్తూ, భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసుకునే ఒక భావోద్వేగ సందర్భం జూన్ 2 అని పేర్కొన్నారు. కోట్ల మంది కలలు కన్న స్వరాష్ట్ర స్వప్నాన్ని నిజం చేసిన నాటి ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీ మన్మోహన్ సింగ్, నాటి యూపీఏ చైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధీలకు తెలంగాణ సమాజం తరఫున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా శ్రేయస్సే పరమావధి.. పాలకులం కాదు సేవకులం "పుట్టుక నీది... చావు నీది, బతుకంతా దేశానిది" అన్న ప్రజాకవి కాళోజీ మాటల స్ఫూర్తితోనే తమ ప్రభుత్వం పనిచేస్తోందని సీఎం స్పష్టం చేశారు. డిసెంబర్ 7, 2023న బాధ్యతలు స్వీకరించిన క్షణం నుండి ప్రతిక్షణం తెలంగాణ హితమే పరమార్థంగా, పేదరిక నిర్మూలనే ప్రాధాన్యంగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. గత రెండున్నరేళ్లలో జరిగిన ఉప ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు చూపిన ఆదరణ మరువలేనిదని, కుట్రలను తిప్పికొట్టి ప్రజలు తమకు అండగా నిలవడం వల్లే మరింత బాధ్యత పెరిగిందని చెప్పారు. తమ ప్రభుత్వం ప్రజలను కేవలం ఓటర్లుగా కాకుండా, సమాజంలోని అన్ని వర్గాల——రైతులు, యువత, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేదల సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి కోసం శ్రమిస్తోందని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నామని గర్వంగా ప్రకటించారు. 30 నెలల పాలనలో ప్రజాస్వామ్య కాంతులు అభివృద్ధి, సంక్షేమం ఒక ఎత్తయితే... ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం మరో ఎత్తు అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. దశాబ్దాల ఉద్యమం కేవలం సంక్షేమం కోసమే కాదని, ఈ గడ్డపై ప్రతి బిడ్డ ఆత్మగౌరవంతో బతకాలనే పోరాటం జరిగిందన్నారు. నాటి రాచరికం, నియంతృత్వ పోకడలను ఓడించి ప్రజలు తమ ప్రభుత్వాన్ని గెలిపించుకున్నారని గుర్తు చేశారు. "మేము పాలకులం కాదు.. ప్రజల మనోభావాలకు ప్రతినిధులం, ప్రజా ఆకాంక్షలకు వారధులం. ప్రభుత్వం అంటే నలుగురి చేతుల్లో పెత్తనం కాదు, నాలుగు కోట్ల ప్రజల ఉమ్మడి ప్రతినిధి. ఇది కేవలం పరిపాలన చేసే ప్రభుత్వం కాదు... ప్రజాస్వామ్య ఆకాంక్షలను నెరవేర్చే ప్రజా ప్రభుత్వం." గడిచిన 30 నెలల్లోనే రకరకాల అడ్డంకులను అధిగమిస్తూ ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చడంలో విజయవంతంగా ముందుకు సాగుతున్నామని వివరించారు.

తెలంగాణలో జనసేన పోటీ చేస్తుంది

- గద్దర్ గారి విగ్రహం ఏపీలోనూ ఏర్పాటు చేస్తాం
- చెరువు కబ్జా అని తేలితే స్వచ్ఛందంగా అప్పగిస్తాను
- ప్రాంతీయ విద్వేషాల వల్ల జాతీయ సమగ్రత దెబ్బతింటుంది



హైదరాబాద్, జూన్ 2 (వుదయం):

హైదరాబాద్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ 'జనసేన పార్టీ తెలంగాణ నాయకులు చాలాసార్లు తెలంగాణలో పార్టీని విస్తరించాలని అడిగారు. అయితే తెలంగాణ ప్రజలకు అవసరం వచ్చినపుడు, ఇక్కడి ప్రజలు కోరుకున్నపుడు జనసేన పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్తామని చెప్పాను. తెలంగాణలో ప్రస్తుతం జరుగుతున్న రాజకీయాలు, దేశ సమగ్రతను దెబ్బతీసే కుయుక్తులు చూస్తుంటే కచ్చితంగా తెలంగాణలో కూడా జనసేన పార్టీ ఉండాలి. ఇప్పుడు చెబుతున్నాను.. తెలంగాణలోనూ జనసేన పోటీ చేస్తుంది. ఇక నుంచి తెలంగాణలో జనసేన పార్టీ రాజకీయంగా పోరాడుతుంద'ని జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. స్వయంగా తెలంగాణ కదనరంగంలోకి తానే దిగుతానని, ప్రజల మధ్య తిరుగుతాని అన్నారు.ప్రజల సమస్యల మీద, ఆకాంక్షల సాధనకు జనసేన పార్టీ బలమైన పోరాటం చేస్తుందని, వచ్చే హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలతో పాటు, వచ్చే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సైతం పోటీ చేస్తుందని చెప్పారు. ప్రతి సమస్య మీదా మాట్లాడతాం... ప్రతి అన్యాయాన్నీ ఎదుర్కొంటాం అన్నారు. నా తెలంగాణ భారతదేశంలో అంతర్భాగమని చెప్పారు. మంగళవారం హైదరాబాద్ లో జనసేన తరఫున నిర్వహించ తలపెట్టిన తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సమావేశం సాధక్ల సమ్మేళనానికి తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం హైదరాబాద్ జూబ్లీ హిల్స్ లోని తన నివాసం వద్ద తెలంగాణ రాష్ట్ర జనసేన నాయకులతో కలసి విలేకర్ల సమావేశం నిర్వహించి శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడారు. ఈ సమావేశం గురించి తెలిసి భారీ సంఖ్యలో జనసేన నేతలు, వీర మహిళలు, కార్యకర్తలు శ్రీ పవన్ కళ్యాణ్ గారి నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "పొత్తులతో ముందుకు వెళ్తామా..? ఒంటరిగా వెళ్తామా అనేది కాలం నిర్ణయిస్తుంది. ఇక సహనానికి చరమగీతం పాడి ఎత్తులకు పైఎత్తులు వేస్తాము. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దశాబ్దాలుగా చేసిన పోరాటాలను గౌరవించి, తెలంగాణ యువత సమష్టి స్ఫూర్తికి ప్రణమిల్లి, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేలా తెలంగాణ రాష్ట్రాన్ని అప్పటి పాలకులు ఇవ్వలేదు. పార్లమెంటు తలుపులు మూసి, సభ్యులను బయటకు నెట్టి తెలంగాణను ప్రకటించడాన్ని మాత్రమే జనసేన పార్టీ తప్పు పట్టింది. సుమారు 1200 మంది బలిదానాలకు ఇవ్వాల్సిన మర్యాద అదా..? ఇలా ప్రకటించడం కోసమా..? సగటు తెలంగాణ పోరాటయోధులు ఇన్నేళ్లు కష్టపడ్డారనే ఆవేదనతోనే నేను 11 రోజులు అన్నం మానేశాను. అంతే తప్ప తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఏనాడూ జనసేన పార్టీ కానీ, నేను కానీ వ్యతిరేకం కాదు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు సముచిత గౌరవం ఇవ్వకుండా విభజించిన తీరునే ప్రస్తావించాను.

అమెరికాలో 30 మంది భారతీయ ట్రక్ డ్రైవర్లు అరెస్టు

అమెరికా : అమెరికాలో అక్రమంగా నివాసం ఉంటున్నవారిపై ట్రంప్ యంత్రాంగం కొరడా ఝుళిపిస్తోంది. తాజాగా అమెరికాలో ట్రక్ డ్రైవర్లుగా పనిచేస్తున్న 30 మంది భారతీయులను అక్కడి అధికారులు అరెస్టు చేశారు. వారిని త్వరలోనే అక్కడినుంచి బహిష్కరించేందుకు సిద్ధమయ్యారు.
యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ (సీబీపీ) ఈ అరెస్టుల వివరాలను వెల్లడిస్తూ సోమవారం ఓ ప్రకటన జారీ చేసింది. దాని ప్రకారం.. గత నెలలో ఆరిజోనాలోని యూమా సెక్టార్‌కు చెందిన బోర్డర్ పెట్రోల్ ఏజెంట్లు 'ఆపరేషన్ చెక్‌మేట్'ను చేపట్టారు. ఇందులోభాగంగా అమెరికాలో చట్ట విరుద్ధంగా ఉంటున్న 52 మందిని అరెస్టు చేశారు. వారిలో 36 మందిని సెమీ ట్రక్కులు నడిపేవారుగా గుర్తించారు. ఈ డ్రైవర్లలో 30 మంది భారతదేశానికి చెందినవారు కాగా.. మిగిలిన ఆరుగురు మెక్సికో, ఎల్ సాల్వడార్, రష్యాకు చెందినవారని తేలింది. వారి వద్ద కాలిఫోర్నియా, న్యూయార్క్, వాషింగ్టన్, వర్జీనియా రాష్ట్రాల నుంచి పొందిన వాణిజ్య డ్రైవింగ్ లైసెన్స్‌లు ఉన్నాయి. మరికొందరి వద్ద అయితే అసలు లైసెన్సులే లేవు. వీరందరిపై ఫెడరల్ చట్టం ప్రకారం అధికారులు చర్యలు తీసుకున్నారు. త్వరలోనే వీరిని దేశం నుంచి బహిష్కరించనున్నారు. ఈ క్రమంలో భారత్‌కు చెందిన 30 మంది కూడా స్వదేశానికి తిరిగి రానున్నారు. వాణిజ్య ట్రక్కులు నడుపుతూ దేశంలో చట్టవిరుద్ధంగా ఉంటున్న వ్యక్తులను గుర్తించి, అరెస్టు చేయడమే ఈ 'ఆపరేషన్ చెక్‌మేట్' ఉద్దేశం.

ప్రాజెక్టులపై విస్తృత క్షేత్రస్థాయి ప్రణాళిక

హైదరాబాద్, జూన్ 2 (వుదయం):

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నీటి పారుదల ప్రాజెక్టులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు రోజుల పాటు తనిఖీ చేయనున్నారని, ఈ పర్యటన పాలమూరు ప్రాంతంలో భవిష్యత్ నీటి పారుదల అభివృద్ధి గమనాన్ని నిర్దేశించే ఒక చారిత్రాత్మక ఘట్టమని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అభివర్ణించారు. మంగళవారం నాడు జల సౌధలో సీనియర్ అధికారులతో జరిగిన ఉన్నత స్థాయి సన్నాహక సమావేశానికి అధ్యక్షత వహించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఈ పర్యటన ద్వారా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అనేక నీటి పారుదల ప్రాజెక్టులను పూర్తి చేయడానికి దిశా నిర్దేశం చేయవచ్చని, వాటి వేగ వంతమైన అమలుకు కొత్త నిధులు సమకూరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అభివృద్ధి లో ఉన్న మరియు ప్రతిపాదిత నీటి పారుదల పనుల స్థితిని సమీక్షించడం, ఎదురయ్యే అడ్డంకులను అంచనా వేయడం, వాటిని త్వరగా పూర్తి చేయడానికి అవసరమైన చర్యలను గుర్తించడంపై ముఖ్యమంత్రి పర్యటన దృష్టి సారిస్తుందని ఆయన అన్నారు. ఈ తనిఖీ అనంతరం కరువు పీడిత పాలమూరు ప్రాంతంలో నీటి పారుదల సామర్థ్యాన్ని గరిష్ఠ స్థాయికి పెంచి, లక్షలాది మంది రైతులకు ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో చేపట్టిన కీలక నీటి పారుదల ప్రాజెక్టులకు ప్రధాన విధాన నిర్ణయాలు, మంజూరులు, భారీ నిధుల విడుదల జరిగే అవకాశం ఉందని అన్నారు. పూర్వ మహబూబ్‌నగర్ జిల్లా నీటి పారుదల స్వరూపాన్ని మార్చాలనే రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబించే ఈ ప్రతిపాదిత పర్యటనను ఒక చారిత్రాత్మక, అపూర్వమైన చర్యగా మంత్రి అభివర్ణించారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు సీనియర్ మంత్రులు ఉండే అవకాశం ఉందని అన్నారు.



'సైకిల్' పవర్ చాటేందుకు.. సైకిల్‌పైనే వెళ్లండి: చంద్రబాబు



అమరావతి: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెదేపా ఎమ్మెల్యేలకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. జనసేన, భాజపాతో కలిసి సమన్వయం చేసుకొని 'సర్'ని పర్యవేక్షించాలన్నారు. తెదేపా ప్రధాన పార్టీగా ఉన్నందున పూర్తి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. 'సర్'పై తెదేపా ఎమ్మెల్యేలకు చంద్రబాబు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ తరగతులకు హాజరుకాని నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.
''రాష్ట్రంలో 2002 తర్వాత ఓటర్ల జాబితా సవరణ జరుగుతోంది. మన ఓట్లు తీసేసి.. వాళ్ల ఓట్లు పెట్టేలా కుట్రలకు గొడ్డలి పార్టీ వెనుకాడదు. 'సర్' సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. మాకేం సంబంధం లేదన్నట్లుగా ఎంపీలు ఉంటే సరికాదు. జులై 14 లోపు ఓట్లు ఉండేలా చూసుకోకపోతే ఇబ్బందులు ఎదురవుతాయి. పార్టీ ఉంటేనే ప్రభుత్వం వస్తుందనే బాధ్యతతో ప్రతి ఒక్కరూ పని చేయాలి. పవర్ ఆఫ్ సైకిల్ చాటేందుకు నెలలో కొన్ని రోజులు సైకిల్‌పై వెళ్తా.
సైకిల్ పవర్ చూపించేందుకు ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ సైకిల్ వాడండి. దీని వల్ల ఖర్చు సున్నా.. ఆరోగ్యానికి ఆరోగ్యం. ఎలక్ట్రిక్ సైకిల్‌పై వీలైనన్ని ఎక్కువ ఇళ్లకు తిరుగుదాం. ఈ నెల 4న ఎన్డీయే సమావేశం తర్వాత భవిష్యత్ కార్యాచరణ చేపడతాం. 2024లో కూటమికి వచ్చిన ఓట్ల కంటే వచ్చే ఎన్నికల్లో పెరగాలి. ప్రతి బుధవారం పార్టీ క్యాలెండర్ తప్పనిసరిగా అమలు కావాలి'' అని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

వుదయం

పేట కలెక్టరేట్ లో అట్టహాసంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నారాయణపేట జూన్02
(వుదయం ప్రతినిధి)



నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ లో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య , క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి హాజరై తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ పతకాన్ని ఆవిష్కరించి సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డీఆర్వో రాజేశ్వరి, అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్, ఎస్ డీసీ రాజేందర్ గౌడ్, ఆర్డీవో రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి, కలెక్టరేట్ ఏ వో, డిసిసిబి మాజీ చైర్మన్ కుంభం శివకుమార్ రెడ్డి అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ లొ ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పాల్గొన్న జహీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ.సాయి చరణ్
జహీరాబాద్ జూన్ 2
(వుదయం ప్రతినిధి)



జహీరాబాద్ పట్టణంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జహీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ.సాయి చరణ్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.

అనంతరం సాయిచరణ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని, రాష్ట్ర పురోగతికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాధన కోసం త్యాగాలు చేసిన ఉద్యమకారుల సేవలను స్మరించుకుంటూ, వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కండే.నర్సింలు ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి , డైరెక్టర్లు కండే. సుజాత , శేఖర్ ,కిషన్ రాథోడ్. అఖిల్ అహ్మద్ , ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఉత్సాహ భరితంగా నిర్వహించబడ్డాయి.

ఇందిరమ్మ ఇళ్లతో గ్రామాలన్నీ కలకల

- లబ్ధిదారుల కళ్ళల్లో సంతోషం
కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం లబ్ధిదారులు
మంజూరైన ఇళ్లన్నీ దాదాపు పూర్తి
మూడు రంగులతో మెరిసిపోతున్న ఇందిరమ్మ ఇల్లు
యాలాల జూన్ 2
(వుదయం ప్రతినిధి)



: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో గ్రామాలు కలకలాడుతున్నాయి. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులు చకచకా చేసుకుంటున్నారు. యాలాల మండలంలో మంజూరైన ఇళ్లు దాదాపు నేటి వరకు పూర్తి కావస్తున్నాయి. మండలానికి ఇళ్లు మంజూరు కావడం జరిగింది. వాటిలో కొంత మంది లబ్ధిదారులు స్థలం లేక నిరుపేదలై ఉండి డబ్బులు లేక మంజూరైన ఇళ్లు రద్దయ్యాయి. కొందరు లబ్ధిదారులు ఎలాగైనా ఇళ్లు నిర్మించుకోవాలని పట్టుబట్టి సుమారు 75% పూర్తి కావడం జరిగింది . మరి కొందరు లబ్ధిదారులు పూర్తి చేసుకుని గృహప్రవేశాలు చేసుకున్నారు. పూర్తి అయిన ఇళ్లను తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గృహప్రవేశాలలో పాల్గొన్నారు. గృహప్రవేశం పాల్గొని ఇళ్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులను సన్మానించారు.ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై ఆరా తీశారు. ఇండ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం చేయరాదని ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. దీంతో గృహ నిర్మాణ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ పనులు వేగవంతం చేయించారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మండల పర్యటనకు వచ్చినప్పుడు ఇందిరమ్మ ఇళ్లను ప్రత్యేకంగా పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశం చేసుకున్న లబ్ధిదారులు కళ్ళలో సంతోషం నిండుకుంది. గతంలో బిఆర్ఎస్ పదిసంవత్సరాలు అధికారంలో ఉండి ఒక్క గ్రామంలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత నియోజకవర్గానికి 3500 మంజూరు చేశారు. వాటిని పార్టీలకు అతీతంగా ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఎంపికతో ఇళ్లు మంజూరు అయ్యాయి. గ్రామంలో నిరుపేదలయుండి ఇళ్లు నిర్మించుకునే స్థోమత ఉన్నవారికి ఇళ్లు మంజూరు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షల రూపాయలు మంజూరు చేసింది.ఇళ్లు నిర్మాణ దశల వారిగా బిల్లు మంజూరు చేయడం జరిగింది. యాలాల మండలంలో అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. గ్రామాల్లో అక్కడక్కడ మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు పూర్తి చేయడంతో మూడురంగులతో కళకళలాడుతున్నాయి. పూర్తయిన లబ్ధిదారులు రంగులు వేసుకొని గృహప్రవేశాలు చేసుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని లబ్ధిదారులు పేర్కొంటున్నారు. మొదటి విడుదల మంజూరైన ఇళ్లు పూర్తి చేయడంతో రెండో విడత ఇళ్ల కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ప్రకటన చేయడంతో లబ్ధిదారులు ఎంతో ఆసక్తితో తమకు ఇళ్లు మంజూరు అవుతుందని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు.

ఈనెల 4న మక్తల్ కు ముఖ్యమంత్రి రాక

నారాయణపేట జూన్02
(వుదయం ప్రతినిధి)



నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గ పరిధిలో కృష్ణా, భీమానది మీద రెండు బ్యారేజీల నిర్మాణం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే చేయడానికి ఈ నెల 4న మక్తల్ కు రానున్నారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్ తో కలిసి సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించారు. మక్తల్ గురుకుల పాఠశాల సమీపంలో సీఎం హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు.

ఈ నెల 3 న కర్ణాటక ముఖ్యమంత్రి డీ. కే. శివ కుమార్ ప్రమాణ స్వీకారానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరై, మరుసటి రోజు 4న కర్ణాటక నుంచి హెలికాప్టర్ లో నేరుగా మక్తల్ కు చేరుకుని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి తో కలిసి కృష్ణా, భీమా నది పై నిర్మించే రెండు బ్యారేజీల నిర్మాణం కోసం ఏరియల్ సర్వే నిర్వహించనున్నారు. అనంతరం సీఎం మళ్ళీ మక్తల్ కు చేరుకుని నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశంలో పాల్గొననున్నారు.

కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచింది – నాగేష్ ముదిరాజ్

ముషీరాబాద్,
జూన్2(వుదయం)



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చావు అంచుల వరకు వెళ్లి ఉద్యమాన్ని నడిపించిన మహనీయుడు, తెలంగాణ జాతిపిత (కేసీఆర్) అని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నగేష్ ముదిరాజ్ పేర్కొన్నారు.తెలంగాణ అమరుల త్యాగాలు, విద్యార్థుల పోరాటాలు, ప్రజల ఆకాంక్షల ఫునాదులపై ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం, బీఆర్ఎస్ పాలనలో దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఆయన అన్నారు. సాగునీటి రంగంలో విప్లవాత్మక మార్పులు, రైతు సంక్షేమ పథకాలు, 24 గంటల ఉచిత విద్యుత్, గ్రామీణాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, విద్యా మరియు వైద్య రంగాల బలోపేతంతో తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు.అంతేకాకుండా, పారిశ్రామిక అభివృద్ధి, ఐటీ రంగ విస్తరణ, ఉపాధి అవకాశాల పెంపు, సంక్షేమ పథకాల అమలుతో తెలంగాణ సర్వతోముఖ అభివృద్ధి దిశగా దూసుకెళ్లిందని తెలిపారు. దేశవ్యాప్తంగా తెలంగాణ మోడల్‌కు ప్రత్యేక గుర్తింపు లభించడానికి కేసీఆర్ దూరదృష్టి, నాయకత్వమే కారణమని అన్నారు.అయితే ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆకాంక్షలను విస్మరించి, రాష్ట్ర అభివృద్ధిని వెనక్కి నెడుతోందని నగేష్ ముదిరాజ్ విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతులు, యువత, మహిళలు, ఉద్యోగులు తీవ్ర నిరాశలో ఉన్నారని ఆరోపించారు. తెలంగాణ కోసం పోరాడిన శక్తులను బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని, రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, రాష్ట్ర అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అమరుల ఆశయాలకు అనుగుణంగా బంగారు తెలంగాణ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అనేక పోరాటాలు ,త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు

వికారాబాద్, జూన్ 02:
(వుదయం జిల్లా ప్రతినిధి);



ఎస్పీ స్నేహ మెహ్రా అనేక పోరాటాలు, త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి ఆమె రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, అనేక పోరాటాలు, త్యాగాల ఫలితంగా సిద్ధించిందని , తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి అన్ని రంగాలలో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, ఆ అభివృద్ధిలో భాగస్వాములు కావడం మనందరికీ గర్వకారణమని ఎస్పీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ శాఖ సాధించిన అతిపెద్ద విజయమని, ఇది ప్రతి ఒక్కరికీ గర్వకారణమని ఎస్పీ స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడంలో, శాస్త్రీయ పద్ధతులను అవలంబించడంలో తెలంగాణ పోలీస్ దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు. వృత్తిపరమైన నిబద్ధత, ప్రజలతో మర్యాదపూర్వక ప్రవర్తన మరియు తక్షణ ప్రజా సేవలో రాష్ట్ర పోలీసులు దేశానికే రోల్ మోడల్‌గా నిలిచారని ఎస్పీ ప్రశంసించారు.జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు అహర్నిశలు శ్రమిస్తున్న పోలీస్ సిబ్బంది పనితీరుపై ఎస్పీ హర్షం వ్యక్తం చేశారు.ఇదే ఉత్సాహంతో భవిష్యత్తులో కూడా బాధ్యతాయుతంగా పనిచేస్తూ, జిల్లాకు మరియు తెలంగాణ పోలీస్ శాఖకు మరింత మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో డిసిఆర్‌బి డిఎస్‌పి జానయ్య, డిటిసి డిఎస్‌పి శ్రీనివాస్, వికారాబాద్ డిఎస్‌పి అంజయ్య,ఏఆర్ డిఎస్‌పి వీరేష్,ఇన్స్పెక్టర్ లు, ఆర్ఐ లు,ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధరూర్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ధరూర్, జూన్ 02
(వుదయం బ్యూరో)



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గద్వాల నియోజక వర్గంలోని ధరూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు మండల నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ ఉద్యమ అమరులకు ఘన నివాళులర్పించారు.నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన దీర్ఘకాల పోరాటం, ఉద్యమకారుల త్యాగాలు చిరస్మరణీయ మని పేర్కొన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని, ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన పలు కార్యక్రమా లు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచాయని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం మరింత కృషి చేయాలని సంకల్పించారు. ఈకార్యక్రమంలో అబ్రహం అల్లాపాడు మాజీ సర్పంచ్ ప్రతాప్ సికె రంగన్న దేవదాస్ మాల కర్ణ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

ఊరుకొండలో BRS పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు



ఊర్కొండ న్యూస్ 2
వుదయం ప్రతినిధి

నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఈరోజు ఊరుకొండ మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి (BRS) పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం BRS సీనియర్ నాయకుడు ధృప వీరారెడ్డి అధ్యక్షతన జరిగింది. వేడుకల్లో భాగంగా జాతీయ జెండాతో పాటు BRS పార్టీ జెండాను ఆవిష్కరించి ఎగురవేశారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులకు ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సి. లక్ష్మారెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమ చరిత్రను, ఉద్యమ సమయంలో 1200 మంది విద్యార్థుల ప్రాణ త్యాగాలే తెలంగాణ ఏర్పడడానికి కారణమని అన్నారు అస్తిత్వం ఆత్మగౌరవం కోసం నీళ్ల కోసం ఉద్యోగుల కోసం అగ్నిపర్వతాలాంటి ఉద్యమాన్ని సృష్టించిన నేల తెలంగాణ ఈ ఉద్యమ గర్భం నుంచి త్యాగాల రక్తంతో పుట్టిన ఈ తెలంగాణ గడ్డ అని తెలంగాణ ప్రజలు తెలిపారు ఈ కార్యక్రమం ప్రభుత్వ అధికారులు మరియు వివిధ గ్రామ సర్పంచులు ఉపసర్పంచ్లు ప్రైవేటు ప్రభుత్వ టీచర్లు మరియు వివిధ పార్టీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకలు



మరికల్ జూన్ 2
(వుదయం ప్రతినిధి)

మరికల్ ధన్వాడ మండలాల తో పాటు వివిధ గ్రామాలలో ప్రభుత్వ ప్రైవేటు ఆఫీసులలో ఘనంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవ దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు మరియు వివిధ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ ఘనంగా జరిపారు 12 సంవత్సరాలు అయినా తెలంగాణ రాష్ట్ర ఏర్పడి ప్రాణ త్యాగాలు అమరవీరులకు నివాళులు అర్పించారు ఎన్నో సంవత్సరాల నుండి ఆంధ్ర పాలకులకు స్వస్తి చెప్పి తెలంగాణ కోసం

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ కార్యక్రమాలు

ఆకట్టుకున్న చిన్నారుల నృత్య కార్యక్రమాలు
జిల్లాలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు
తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, ప్రభుత్వ సలహాదారు ఎ.పి.జితేందర్ రెడ్డి
గద్వాల జూన్ 02 (వుదయం)



అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని, తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌తో ముందుకెళ్తున్నట్లు ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, క్రీడా వ్యవహారాల సలహాదారు ఎ.పి.జితేందర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి న్యూ ఢిల్లీ, ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఎ.పి.జితేందర్ రెడ్డి హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, గద్వాల, అలంపూర్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, ఇతర అతిథులతో కలిసి మహనీయుల చిత్రపటాలకు పూజా కార్యక్రమం అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం సాంస్కృతిక సారధి కళాకారులచే తెలంగాణ గీత ఆలాపన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, క్రీడా వ్యవహారాల సలహాదారు ఎ.పి. జితేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, స్వరాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన వారి త్యాగాల పునాదులపైనే నేటి తెలంగాణ అభివృద్ధి సాధిస్తోందని పేర్కొంటూ, అమరుల కుటుంబాలు, ఉద్యమకారులకు ప్రణామాలు తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో పేదల సంక్షేమం, సమగ్ర 15 ప్రజావాణి నిర్వహిస్తూ అర్జీలపై సత్వర చర్యలు తీసుకుంటున్నా మన్నారు. అనంతరం బాలభవన్, దివ్య, రెబల్ డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు అద్భుత మైన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలతో అలరించారు. వారి ప్రతిభను గుర్తిస్తూ ముఖ్య అతిథులు జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో విశేష కృషి చేసిన వ్యవసాయ, మహిళా, శిశు సంక్షేమ, విద్య, పంచాయతీ రాజ్, ఎస్సీ అభివృద్ధి, యువజన క్రీడలు, వైద్య ఆరోగ్య, అటవీ, జిల్లా గ్రామీణాభివృద్ధి, పురపాలక, పరిశ్రమల, పోలీస్, తదితర శాఖల అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేసి సత్కరించారు. మహిళల ఆర్థిక సాధికారతకు 172 స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.18 కోట్ల 38 లక్షల 40 వేల విలువైన చెక్కులను ముఖ్య అతిథులు పంపిణీ చేశారు. అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను వారు పరిశీలించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ జెడ్పి కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్మృతి వనంలోని అమరవీరుల స్మారక స్తూపము వద్ద ముఖ్యఅతిథి జితేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పుష్పాంజలితో నివాళులర్పించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద 1969 తొలి దశ తెలంగాణ ఉద్యమములో తమ ప్రాణాలను అర్పించిన జిల్లా వాసులు పాశం సర్వరెడ్డి, కొట్టం వేణుగోపాల్ విగ్రహాలకు పూలమాలలు వేసి ముఖ్య అతిథి, ఇతర అతిథులు నివాళులర్పించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జిల్లా ఎస్పి శ్రీనివాసరావు, గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అలంపూర్ శాసన సభ్యులు విజయుడు, తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకలు అభివృద్ధి సహకార సమాఖ్య చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య, వాల్మీకి బోయ కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, అదనపు కలెక్టర్లు మధు మోహన్, నర్సింగ రావు, అదనపు ఎస్పీ శంకర్, ఆర్డిఓ శ్రీనివాస రావు, డీఎస్పీ మొగిలయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆవిర్భావ వేడుకల్లో ప్రతిభకు పట్టం

500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం
ధరూర్ జూన్ 02 (వుదయం బ్యూరో)



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గద్వాల నియోజక వర్గంలోని ధరూర్ మండలం రేవులపల్లి జడ్పీ హెచ్ ఎస్ పాఠశాలలో సోమవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను స్మరించుకున్నారు.అనంతరం ఇటీవల విడుదలైన పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో 500కు పైగా మార్కులు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. విద్యార్థుల ప్రతిభ నుకొనియాడిన అతిథులు,నిరంతర కృషి, క్రమశిక్షణ, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వమే ఈ విజయాలకు మూలమని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, ఉపస ర్పంచ్ మాట్లాడుతూ విద్యాభివృద్ధే గ్రామాభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యా ర్థుల ప్రతిభలో ఏమాత్రం వెనుకబడి లేరని, సరైన ప్రోత్సాహం అందితే మరిన్ని ఉన్నత విజయాలు సాధించగలరని అభిప్రాయ పడ్డారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలతో పాటు ప్రతిభావంతులైన విద్యార్థుల సన్మానం పాఠశాల ప్రాంగణంలో ఉత్సాహభరిత వాతావరణాన్ని నెలకొల్పింది.

అప్పంపల్లిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



మరికల్ జూన్ 2
(వుదయం ప్రతినిధి)

మరికల్ మండల కేంద్ర పరిధిలోని అప్పంపల్లి గ్రామంలో మంగళవారం నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి మరియు మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మరియు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ చేశారు అప్పంపల్లి గ్రామస్తులు అయినా తవుడు ఆంజనేయ రెడ్డికి చెక్కు అందజేశారు ఈ కార్యక్రమంలో మాలి దామోదర్ రెడ్డి ఒకటో వార్డు మెంబర్ పెంట మీది రాజేశ్వరి రఘు కాంగ్రెస్ పార్టీ నాయకులు పి రామకృష్ణ జంగిడి రవి అనిష్ బొంత మోహన్ సర్దార్ రాజు తదితరులు పాల్గొన్నారు

జర్నలిస్టుల సంక్షేమమే మా బాధ్యత

ఇన్సూరెన్స్ పత్రాలు అందజేసిన మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి
నారాయణపేట టౌన్ జూన్02
(వుదయం ప్రతినిధి)



సమాజ హితం కోసం నిరంతరం శ్రమిస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సుంకి రాజేందర్ రెడ్డి అన్నారు.జిల్లా కేంద్రంలోని పార్టీ కార్



గ్రేటర్ హైదరాబాద్



ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



రంగారెడ్డి జిల్లా.

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి & జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు పోలీసులు గౌరవ వందనం సమర్పించగా, జిల్లా యంత్రాంగం తరఫున ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం మరియు రాష్ట్ర సమగ్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరుల ఆశయాల సాధనే వారికి నిజమైన నివాళి అని అన్నారు. జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో అమలు అవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మరియు సాధించిన ప్రగతిని వివరించారు.అమరవీరుల కుటుంబాలకు సన్మానం తె లం గా ణ ఉద్యమ అమరవీరుల కుటుంబ సభ్యులను మంత్రి ఆప్యాయంగా పలకరించి సన్మానించారు. ఉద్యమ అమరవీరుల వారి త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు.స్వయం సహాయక సంఘాలకు రూ.57.38 కోట్ల ఆర్థిక సహాయం జిల్లాలోని 672 స్వయం సహాయక సంఘాలకు రూ.57 కోట్ల 38 లక్షల విలువైన చెక్కును మంత్రి అందజేశారు. అదేవిధంగా ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ సంస్థల అభివృద్ధి పథకం (PMFME) కింద యాచారం మండలంలోని రెండు యూనిట్లకు రూ.4.27 లక్షల ఆర్థిక సహాయ చెక్కులను పంపిణీ చేశారు. ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థులు ప్రదర్శనలు ఇచ్చి సభికులను ఆకట్టుకున్నారు.ప్రతిభ కనబరిచిన చిన్నారులకు మంత్రి మెమెంటోలు అందజేసి అభినందించారు.అమరవీరుల స్మారక స్థూపం వద్ద నివాళులు అంతకుముందు కలెక్టరేట్ ఆవరణలోని తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, శంషాబాద్ డీసీపీ,అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కిరణ్మయి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, కాలే యాదయ్య, డీఆర్ఓ శారద తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అమరవీరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నేడు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం మరింత ప్రగతి సాధిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ శాఖల స్టాల్స్ సందర్శన రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్స్‌ను మంత్రి సందర్శించి, శాఖల పనితీరు మరియు ప్రజలకు అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థల చైర్మన్ మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, కిరణ్మయి, డీఆర్ఓ శారద, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలు



రామచంద్రాపురం

ఈరోజు పటాన్‌చెరు నియోజకవర్గం రామచంద్రాపురం జీహెచ్ఎంసీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ ఆదర్శ్ రెడ్డి గారు, భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి గారు పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మహానేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు నడిపిన ఉద్యమం ఫలితంగానే తెలంగాణ ఆవిర్భవించిందని, అనంతరం ఆయన నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు, యాదాద్రి పుణ్యక్షేత్రం, 125 అడుగుల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం, నూతన సచివాలయం, పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్, అమరవీరుల స్మృతి కేంద్రం వంటి ప్రతిష్టాత్మక నిర్మాణాలు తెలంగాణ అభివృద్ధికి నిదర్శనమని తెలిపారు.అదేవిధంగా కేసీఆర్ సుపరిపాలనలో విద్యుత్, తాగునీరు, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందని, దండుగగా భావించిన వ్యవసాయాన్ని పండుగగా మార్చి తెలంగాణను దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా తీర్చిదిద్దిన మహానీయుడు కేసీఆర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్,తొంట అంజయ్య,బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, పరమేష్ యాదవ్, బేకు యాదయ్య,శ్రీకాంత్ రెడ్డి,ఐలేష్ యాదవ్, జంగయ్య యాదవ్,అప్పల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆవిర్భావం అరవై ఏళ్ల కల సాకారం

తెలంగాణ ఉద్యమకారుడు మామిడిపల్లి శరత్ కృష్ణ చారి

షాద్‌నగర్:



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బీఆర్ఎస్వీ ప్రెసిడెంట్, బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి మామిడిపల్లి శరత్ కృష్ణ చారి తెలంగాణ సాధనలో పోరాడిన అమరవీరులు, ఉద్యమకారులు, విద్యార్థులు, ఉద్యోగ సంఘాలు మరియు ప్రజా సంఘాలకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ 2, 2014 తెలంగాణ ప్రజల దశాబ్దాల కల సాకారమైన చారిత్రాత్మక రోజని పేర్కొన్నారు. 1956లో జరిగిన విలీనంతో ప్రారంభమైన అన్యాయాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన సుదీర్ఘ పోరాటం ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు.2011లో జరిగిన సకల జనుల సమ్మె తెలంగాణ ఉద్యమ చరిత్రలో కీలక ఘట్టమని, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రైతులు, విద్యార్థులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలు ఉద్యమంలో పాల్గొని తెలంగాణ సంకల్పాన్ని దేశానికి చాటిచెప్పారని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ నాయకత్వం, ఆయన చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఉద్యమాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లాయని అన్నారు. అలాగే ప్రొఫెసర్ జయశంకర్ వంటి మేధావుల ఆలోచనలు, ఉద్యమకారుల అంకితభావం, ప్రజల మద్దతుతో తెలంగాణ కల సాకారమైందని పేర్కొన్నారు.తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువలేమని, వారి పోరాట స్ఫూర్తి భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ అంటే కేవలం ఒక రాష్ట్రం మాత్రమే కాదని, అది ఆత్మగౌరవం, స్వాభిమానం, కోట్లాది ప్రజల పోరాట ఫలితమని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. బంగారు తెలంగాణ నిర్మాణానికి ప్రతి తెలంగాణ బిడ్డ కృషి చేయాలని పిలుపు నిచ్చారు..

ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

షాద్‌నగర్ తాలూకా జేఏసీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి ఘన నివాళులు
ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం

షాద్‌నగర్, జూన్ 2:



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని షాద్‌నగర్ తాలూకా జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫరూఖ్‌నగర్ మండల కార్యాలయం ఎదుట ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలు, అమరవీరుల సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ తాలూకా జేఏసీ చైర్మన్ ఎం. జనార్ధన్, టి.జి. శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పిశెట్టి కరుణాకర్, కన్వీనర్ నక్క బాల్‌రాజ్ యాదవ్, మాజీ జెడ్పీటీసీ పంది వెంకట్రామిరెడ్డి, ఆర్టీసీ అర్జున్ కుమార్, గ్రంథాలయ కమిటీ చైర్మన్ కొప్పుల మదన్ మోహన్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్, బాదేపల్లి సిద్ధార్థ, కౌన్సిలర్ రాజు నాయక్, క్యూసెట్ శ్రీనివాస్, రోమియో రమేష్ తదితరులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళులర్పించారు..

గవర్నర్ గారికి ప్రేమతో...దివ్యాంగురాలి ప్రత్యేక కానుక

-తెలంగాణ అవతరణ వేడుకల్లో భావోద్వేగ సన్నివేశం.
-అనుకోని కానుక... గవర్నర్‌ను కదిలించిన అభిమానం
-అభినందించి, ఆశీస్సులు అందజేసిన గవర్నర్ దంపతులు

హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు లోక్ భవన్‌లోని సంస్కృతి కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా జరుగుతున్న వేళ, అక్కడ చోటుచేసుకున్న ఓ హృద్యమైన ఘటన అందరి హృదయాలను తాకింది. అది ఓ దివ్యాంగురాలి అభిమానానికి, ఆత్మవిశ్వాసానికి, కళాప్రతిభకు ప్రతీకగా నిలిచిన అపురూప క్షణం. జీహెచ్ఎంసీలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వైష్ణవి చిన్ననాటి నుంచే జీవిత సవాళ్లతో పోరాడుతోంది. అయితే శారీరక వైకల్యాన్ని ఆమె ఎన్నడూ తన కలలకు అడ్డంకిగా భావించలేదు. తన కాళ్లనే చేతులుగా మార్చుకుని చిత్రకళలో అసాధారణ నైపుణ్యాన్ని సాధించి, ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తోంది. రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లాపై ఉన్న అభిమానాన్ని ప్రత్యేకంగా వ్యక్తం చేయాలని వైష్ణవి నిర్ణయించుకుంది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గవర్నర్ చిత్రపటాన్ని తన కాలి వేళ్లతో అద్భుతంగా చిత్రించింది. ఆ చిత్రాన్ని స్వయంగా గవర్నర్‌కు అందించాలన్న ఆమె కోరిక వేడుకల సందర్భంగా నెరవేరింది.గవర్నర్‌ను కలిసి తన కాలి వేళ్లతో గీసిన చిత్రాన్ని అందజేసిన వైష్ణవిని చూసి అక్కడున్న వారంతా భావోద్వేగానికి లోనయ్యారు.చిత్రాన్ని పరిశీలించిన గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా దంపతులు భావోద్వేగానికి లోనయ్యారు. ఆమె ప్రతిభను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. జీవితంలో ఎదురైన ప్రతికూల పరిస్థితులను అధిగమించి కళారంగంలో తనదైన ముద్ర వేస్తున్న వైష్ణవి సంకల్పాన్ని కొనియాడారు.ఈ సందర్భంగా గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా, ఆయన సతీమణి శ్రీమతి జానకి శుక్లా వైష్ణవిని ప్రత్యేకంగా సన్మానించి మెమెంటో, నగదు ప్రోత్సాహం అందజేశారు. ఆమెకు ఆశీస్సులు అందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఆ క్షణం కేవలం ఒక సన్మానం మాత్రమే కాదు... ప్రతిభకు శారీరక పరిమితులు అడ్డుకావని, సంకల్పం ముందు అవరోధాలు తలపంచుతాయని చాటిచెప్పిన స్ఫూర్తిదాయక సందేశం.గవర్నర్‌కు ప్రేమతో వైష్ణవి అందించిన ఆ చిత్రం కేవలం ఒక చిత్రం మాత్రమే కాదు... ఒక దివ్యాంగురాలి హృదయంలోని గౌరవం, అభిమానం, కృతజ్ఞత, ఆత్మవిశ్వాసం కలిసిన అపురూప భావోద్వేగ కానుక.

కోట్లాది ప్రజల ఆకాంక్షల ఫలితమే తెలంగాణ రాష్ట్రం



మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

షాద్‌నగర్

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలుతెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమకారులను ఘనంగా సన్మానించి,వారి త్యాగాలు, సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమం కేవలం రాజకీయ పోరాటం కాదని, అది కోట్లాది ప్రజల ఆత్మగౌరవం, స్వాభిమానానికి ప్రతీక అని అన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆశయాలను సాకారం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న ఆయన, ఉద్యమకారుల త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాకారమైందని అన్నారు. తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారులను శాలువాలతో సన్మానించి వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మాజీ ఎస్సి ఎస్టీ కమీషన్ సభ్యులు రాంబాల్ నాయక్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, పీఏసిఎస్ చైర్మన్ బక్కన్న యాదవ్, మాజీ పార్టీ అధ్యక్షులు నటరాజన్, లక్ష్మణ్ నాయక్, మెండే కృష్ణ, కోస్గి శ్రీనివాస్, మాజీ గ్రంథాలయ చైర్మన్ లక్ష్మీ నరసింహారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్, నాయకులు చేగూరి వేణుగోపాల్, వెంకట్ రెడ్డి, జామీ, నరసింహా రెడ్డి, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



బాచుపల్లి, జూన్ 2, (వుదయం ప్రతినిధి),

సిఎంసీ ప్రగతినగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 3 మంకీ జంక్షన్ వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సబర్ అలీ చేతుల మీదుగా జాతీయ జెండా ఎగురవేయడం జరిగింది. నిజాంపేట్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు బొమ్ము వెంకటేశ్వర రెడ్డి(తాతిరెడ్డి), మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావూరి మౌళేశ్వర రావు, సీనియర్ నాయకులు కొలన్ జీవన్ రెడ్డి, నిజాంపేట్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కడియాల ఇందిరా, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు రఫియా బేగం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు అమరవీరుల స్తూపం వద్ద పూలమాలలు వేసి తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించి తెలంగాణ తల్లి, సోనియా గాంధీ చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మురళీ కృష్ణ, డా.మద్ది నారాయణ రెడ్డి, మర్రెడ్డి ప్రశాంత్ రెడ్డి, చల్లా సందీప్ రెడ్డి, గంగి రెడ్డి ఆదిరెడ్డి, దాసరి మహేష్, వల్లూరి సత్యప్రసాద్, భాస్కర్ రెడ్డి, తులసిదాస్, ఏలూరి సత్య నాని, రాములు నాయక్, అరవింద్ నాయుడు, సురేందర్ యాదవ్, మేడ శ్రీనివాస్, వసంతం హనుమంతరావు, మల్లికార్జున్, అంజనేయ వర్మ, భాస్కరచారి, అల్లాడి మహేష్ గుప్తా,సుబ్బు, శివ యాదవ్, యుగంధర్ రెడ్డి, శివ కుమార్, అర్జున్ రావు, ప్రకాష్, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్, రామానాయుడు, ప్రవీణ్ (లడ్డు),గిరిజ కుమారి, యశోదదేవి, కుంచపు రమ, బికెంషా, బత్తుల చిరంజీవి, బొట్టు రవీందర్,స్థానిక నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు, ఉద్యమ కారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ, వార్డు సభలను విస్తృతం చేయండి



రంగారెడ్డి జిల్లా

జిల్లాలో గ్రామ సభలు, వార్డు సభలను విస్తృతంగా నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంతోపాటు ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల నమోదు అధికారులు (ఈఆర్ఓలు), ఎంపీడీఓలు, వ్యవసాయ, పంచాయతీరాజ్, మున్సిపల్, పౌర సరఫరాలు తదితర శాఖల అధికారులతో పర్యావరణ వారోత్సవాలు, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, గ్రామ సభలు - వార్డు సభల నిర్వహణ, ప్రత్యేక విస్తృత పునర్విమర్శ (ఎస్ఐఆర్), రైతు నమోదు, ఘన వ్యర్థాల నిర్వహణ, వర్షాకాల సన్నాహాలు, ధాన్యం సేకరణ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జూన్ 4, 6, 8, 10 తేదీలలో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ పరిధిలోని వార్డులలో గ్రామ సభలు, వార్డు సభలను విస్తృత స్థాయిలో నిర్వహించాలని తెలిపారు. ప్రతి సభను సంబంధిత సీనియర్ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించాలని, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో చేపడుతున్న కార్యక్రమాలపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామస్థాయి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించే వేదికగా గ్రామ సభలను వినియోగించుకోవాలని పేర్కొన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న ప్రత్యేక విస్తృత పునర్విమర్శ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి అధికారి చురుకుగా పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితాల సవరణ, నవీకరణ, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాల తొలగింపు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా జరుగుతున్న మ్యాపింగ్ కార్యక్రమాన్ని వేగవంతం సూచించారు. గ్రామ సభలు, వార్డు సభలలో మ్యాపింగ్ ప్రక్రియపై ప్రత్యేక అవగాహన నిర్వహించాలని, ప్రజలు అక్కడికక్కడే తమ వివరాలను నమోదు చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ప్రతి సభలో తప్పనిసరిగా పాల్గొని ప్రజలకు మార్గనిర్దేశం చేయాలని, మ్యాపింగ్ ప్రక్రియను పారదర్శకంగా,సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. రైతు నమోదు కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో చేపడుతోందని, జిల్లాలోని ప్రతి రైతు వివరాలు నమోదు అయ్యేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. మండలాల వారీగా నమోదు పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలు, సబ్సిడీలు, బీమా, మార్కెటింగ్ అవకాశాలు నమోదు ఆధారంగానే అందుబాటులోకి వస్తాయని రైతులకు వివరించాలని తెలిపారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో అన్ని శాఖలు ముందస్తు సన్నాహాలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాంతాలు, చెరువులు, వాగులు, కాలువల పరిస్థితిని సమీక్షించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో డ్రైనేజీల శుభ్రత, నీటి నిల్వలు ఏర్పడకుండా చర్యలు, గ్రామీణ ప్రాంతాల్లో వర్షపు నీటి పారుదల ఏర్పాట్ల పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సమీక్షిస్తూ, ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని ఐదు రోజులలోగా మిల్లులకు తరలించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం తరలింపునకు అవసరమైన రవాణా వాహనాలను అందుబాటులో ఉంచి ఎలాంటి ఆలస్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలిగించే విధంగా నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పర్యావరణ వారోత్సవాల సందర్భంగా జిల్లాలో మొక్కల నాటకం, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, నీటి సంరక్షణ, పరిశుభ్రత కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డులో ప్రజల భాగస్వామ్యంతో మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణను గ్రామాలు, పట్టణాల్లో మరింత సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. చెత్త వేరు చేసే విధానం, తడిపొడి వ్యర్థాల నిర్వహణ, కంపోస్టింగ్ యూనిట్ల వినియోగం, స్వచ్ఛ గ్రామాలు - స్వచ్ఛ పట్టణాల లక్ష్య సాధనపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. గ్రామ సభలు, వార్డు సభలలో ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేయాలని సూచిస్తూ, గ్రామ సభలు, వార్డు సభల ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని అభివృద్ధి ప్రణాళికల్లో ప్రతిబింబించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కిరణ్మయి, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ఈఆర్ఓలు, మండల వ్యవసాయ శాఖాధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లాలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా.

జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించిన ప్రభుత్వ సలహాదారు గౌ.డా.కె.కేశవరావు వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి, డిసిపి సురేష్ కుమార్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్... మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్నిపురస్కరించుకుని జిల్లా సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వేడుకలలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ సలహాదారు గౌ. డా.కె.కేశవరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జిల్లా కలెక్టర్ మను చౌదరి, డిసిపి సురేష్ కుమార్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ లతో కలిసి గౌ.డా.కె.కేశవరావు పోలీస

వుదయం




'నేను కోట్ సూట్ వేసుకోవడం పైనా కొందరు విమర్శలు గుప్పిస్తున్నారు. ఎందుకు, మనం సూటుకోటు వేసుకోకూడదా? కేవలం అణచివేసే శక్తులు, అధికారం చెలాయించే వారే సూటుకోటు వేసుకోవాలా? అయినా నేనేమైనా రంగురంగుల సూట్లు వేసుకుంటున్నానా? నా మనసు లాగే కేవలం రెండు రంగులు.. నలుపు, తెలుపు మాత్రమే ధరిస్తున్నాను. నన్ను ట్రోల్ చేసేవారికి ఒకటే విన్నపం.. దయచేసి మీ విమర్శలు ఆపకండి. అవే నాకు మరింత శక్తినిస్తాయి. మీరు విమర్శలు చేస్తూనే ఉండండి, నేను ప్రజలకు మంచి చేస్తూనే ఉంటాను' అని వ్యాఖ్యలు చేశారు.

- సీఎం విజయ్

వే'మన' పద్యం


పాల నీడిగింట గ్రోలుచునుండెనా
మనుజులెల్లగూడి మద్యమండ్రు
నిలువదగనిచోట నిలువ నిందలువచ్చు
విశ్వదాభిరామ వినురవేమ



విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం!

దేశంలో ప్రతిష్టాత్మక విద్యా సంస్థ అయిన సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) 12వ తరగతి పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనంలో అనేక లోపాలు, తేడాలు బయటపడడం దేశవ్యాప్తంగా తీవ్ర అలజడి సృష్టిస్తోంది. దేశాన్ని కుదిపేసిన 'నీట్' (NEET) ప్రశ్నపత్రాల లీక్ సంఘటన మరువక ముందే, ఇప్పుడు సిబిఎస్ఇ 12వ తరగతి ఫలితాలు కూడా వివాదాస్పద చర్చకు దారితీస్తున్నాయి. బోర్డు కొత్తగా ప్రవేశపెట్టిన ఆన్‌స్క్రీన్ మార్కింగ్ (ఒఎస్ఎం) విధానంలో దొర్లిన తప్పుల వల్లే ఈ గందరగోళం ఏర్పడిందని విద్యా వర్గాలు మండిపడుతున్నాయి. జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష అయిన క్యూట్‌యుజి (CUETUG) వల్ల విద్యార్థులు వేర్వేరు విశ్వవిద్యాలయాలకు ప్రత్యేకంగా ఎంట్రన్స్ పరీక్షలు రాయవలసిన అవసరం లేకుండా, దేశంలోని అత్యుత్తమ యూనివర్శిటీల్లో సీట్లు పొందే అవకాశం లభించినప్పటికీ.. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA), సిబిఎస్ఇల సాంకేతిక లోపాల కారణంగా విద్యార్థుల భవిష్యత్తు నిరంతరం ప్రశ్నార్థకంగా మారుతోంది. పడిపోయిన ఫలితాలు.. పెరిగిన అనుమానాలు ఈ ఏడాది సిబిఎస్ఇ 12వ తరగతి పరీక్షల ఫలితాలను పరిశీలిస్తే, బోర్డు వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. గత ఏడాది ఉత్తీర్ణత శాతం 88.39% ఉండగా, ఈ ఏడాది అది 85.29%కి దిగజారింది. అంతేకాకుండా, 90 శాతం కన్నా ఎక్కువ స్కోరు సాధించిన విద్యార్థుల సంఖ్య కూడా భారీగా తగ్గింది. తాము ఆశించిన విధంగా ఫలితాలు రాకపోవడంతో ఆందోళనకు గురైన విద్యార్థులు పెద్ద ఎత్తున మూల్యాంకనం కోసం బోర్డును ఆశ్రయించారు. సుమారు 4 లక్షలకు పైగా విద్యార్థులు తమ జవాబు పత్రాల స్కానింగ్ కాపీలు కావాలని అభ్యర్థించారంటే, ఈ ఫలితాల పై ఎంతటి అనుమానాలు వ్యక్తమవుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. ముందస్తు ప్రణాళిక లేని ఆన్‌లైన్ స్క్రీన్ మార్కింగ్ (OSM) ఫిబ్రవరి 17 నుండి ఈ 12వ తరగతి పరీక్షలు ప్రారంభం కాగా, పరీక్షలకు కేవలం పదిరోజుల ముందు మాత్రమే ఆన్‌లైన్ స్క్రీన్ మార్కింగ్ అమలు గురించి ఉపాధ్యాయులకు తెలియజేయడం బోర్డు అనాలోచిత వైఖరికి అద్దం పడుతోంది. ఇలాంటి కనీస అంశాలను పరిశీలించకుండానే హడావిడిగా ఈ విధానాన్ని అమలు చేయడం ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఒక అగ్నిపరీక్షగా మారింది. ఫిబ్రవరి 9న సిబిఎస్ఇ జారీ చేసిన సర్కులర్‌లో.. ఆన్‌లైన్ స్క్రీన్ మార్కింగ్ వల్ల తప్పులు పూర్తిగా తొలగిపోతాయని, మానవ ప్రమేయం తగ్గి మూల్యాంకనం వేగంగా జరుగుతుందని, ఫలితాల తర్వాత రీవెరిఫికేషన్ అవసరమే రాదని గొప్పలు చెప్పుకొచ్చింది. కానీ ఆచరణలో మాత్రం దానికి పూర్తి భిన్నమైన ఫలితాలు వచ్చాయి. ఈ పరీక్ష రాసిన 17 లక్షల మంది విద్యార్థుల కోసం దాదాపు 98 లక్షల జవాబు పత్రాల పుస్తకాలను (సుమారు 40 కోట్ల పేజీలు) రికార్డు సమయంలో మాన్యువల్‌గా స్కానింగ్ చేయాల్సి వచ్చింది. దీనికి కావలసిన కంప్యూటర్లు, లాకింగ్ సిస్టమ్, తగిన మౌలిక సాంకేతిక సదుపాయాలు లేకపోవడంతో వ్యవస్థ అంతా తప్పుల కుప్పగా మారింది. "సిబిఎస్ఇలో జేబుదొంగలున్నారు జాగ్రత్త!" - రాహుల్ గాంధీ ధ్వజం ఈ డిజిటల్ మూల్యాంకన లోపాలపై లోక్‌సభ విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆన్‌లైన్ స్క్రీన్ మార్కింగ్ వ్యవస్థ అక్రమాల పుట్టగా మారిందని విమర్శించారు. "సిబిఎస్ఇలో జేబుదొంగలున్నారు జాగ్రత్త! బోర్డు చేసిన తప్పులకు విద్యార్థులకు బిల్లులు వేస్తున్నారు. డిజిటల్ స్కాన్ కాపీకి రూ. 100, రీటోటలింగ్‌కు రూ. 100, రీఎవాల్యుయేషన్‌లో ప్రతి ప్రశ్నకు రూ. 25 చొప్పున.. ఒక విద్యార్థి తన పేపర్‌ను సరిగ్గా దిద్దించుకోవడానికి దాదాపు రూ. 2000 వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. 4 లక్షల మంది దరఖాస్తు చేసుకుంటే బోర్డుకు ఎంత ఆదాయం వస్తుందో గమనించాలి. ఇదంతా విద్యార్థులకు శిక్ష.. ప్రభుత్వానికి లూటీ ఆదాయం" అని ఎద్దేవా చేశారు. వివాదాస్పద ఎడ్యుటెక్ సంస్థ ఎంపిక వెనుక రహస్యమేంటి? తెలంగాణలో గతంలో తీవ్ర దుమారం రేపిన 'గ్లోబరేనా' అనే సంస్థ పేరును ప్రస్తావిస్తూ.. 2019, 2023 లలో స్కామ్‌లకు పాల్పడిన హిస్టరీ ఉన్న సదరు ఎడ్యుటెక్ సంస్థను సిబిఎస్ఇ ఈ పరీక్షల నిర్వహణకు ఎలా ఎంపిక చేసిందని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఈ బ్లాక్‌లిస్ట్ రికార్డు తెలిసి కూడా ఆ సంస్థకు బాధ్యతలు అప్పగించడం వెనుక ఏదో నిగూఢమైన కారణం ఉందని ఆరోపించారు. అయితే, ప్రభుత్వ ప్రొక్యూర్‌మెంట్ పాలసీ (Procurement Policy) ప్రకారమే ఈ కంపెనీని ఎంపిక చేసినట్టు సిబిఎస్ఇ సమర్థించుకున్నప్పటికీ, జవాబు పత్రాల మూల్యాంకన పోర్టల్‌లోని లోపాలను వినియోగదారులు సాక్ష్యాలతో బయటపెట్టడంతో బోర్డు వెనక్కి తగ్గింది. ఆ లోపాలను అంగీకరిస్తూ, సదరు కంపెనీపై భారీ జరిమానా విధించడానికి సిబిఎస్ఇ సిద్ధమైనట్టు సమాచారం. ఒత్తిడిలో నలిగిపోతున్న విద్యార్థుల భవిష్యత్తు యువత తమ కెరీర్, ఉన్నత చదువుల కోసం రాసే బోర్డు మరియు ప్రవేశ పరీక్షల ఒత్తిడి, విపరీతమైన పోటీ కారణంగా తమ బాల్యాన్ని, స్వేచ్ఛను పూర్తిగా కోల్పోతున్నారు. పరీక్షల నిర్వాహకుల బాధ్యతారాహిత్యం వల్ల విద్యార్థులు తమ ఆత్మస్థైర్యాన్ని సైతం త్యాగం చేయవలసి వస్తోంది. నిరంతరం జరిగే ఈ సాంకేతిక విఫలాలు మరియు విద్యా బోర్డుల లోపాలు.. దేశ భవిష్యత్తు అయిన విద్యార్థి తరానికి జరుగుతున్న ఒక బాధాకరమైన, నిరాశపరిచే నమ్మకద్రోహమని విద్యావేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రచనలు పంపండి



వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

అనితర సాధ్యాలు... సంగం లక్ష్మీబాయి సేవలు

దేశంలో ప్రతిష్టాత్మక విద్యా సంస్థ అయిన సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) 12వ తరగతి పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనంలో అనేక లోపాలు, తేడాలు బయటపడడం దేశవ్యాప్తంగా తీవ్ర అలజడి సృష్టిస్తోంది. దేశాన్ని కుదిపేసిన 'నీట్' (NEET) ప్రశ్నపత్రాల లీక్ సంఘటన మరువక ముందే, ఇప్పుడు సిబిఎస్ఇ 12వ తరగతి ఫలితాలు కూడా వివాదాస్పద చర్చకు దారితీస్తున్నాయి. బోర్డు కొత్తగా ప్రవేశపెట్టిన ఆన్‌స్క్రీన్ మార్కింగ్ (ఒఎస్ఎం) విధానంలో దొర్లిన తప్పుల వల్లే ఈ గందరగోళం ఏర్పడిందని విద్యా వర్గాలు మండిపడుతున్నాయి. జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష అయిన క్యూట్‌యుజి (CUET UG) వల్ల విద్యార్థులు వేర్వేరు విశ్వవిద్యాలయాలకు ప్రత్యేకంగా ఎంట్రన్స్ పరీక్షలు రాయవలసిన అవసరం లేకుండా, దేశంలోని అత్యుత్తమ యూనివర్శిటీల్లో సీట్లు పొందే అవకాశం లభించినప్పటికీ.. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA), సిబిఎస్ఇల సాంకేతిక లోపాల కారణంగా విద్యార్థుల భవిష్యత్తు నిరంతరం ప్రశ్నార్థకంగా మారుతోంది. పడిపోయిన ఫలితాలు.. పెరిగిన అనుమానాలు ఈ ఏడాది సిబిఎస్ఇ 12వ తరగతి పరీక్షల ఫలితాలను పరిశీలిస్తే, బోర్డు వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. గత ఏడాది ఉత్తీర్ణత శాతం 88.39% ఉండగా, ఈ ఏడాది అది 85.29%కి దిగజారింది. అంతేకాకుండా, 90 శాతం కన్నా ఎక్కువ స్కోరు సాధించిన విద్యార్థుల సంఖ్య కూడా భారీగా తగ్గింది. తాము ఆశించిన విధంగా ఫలితాలు రాకపోవడంతో ఆందోళనకు గురైన విద్యార్థులు పెద్ద ఎత్తున మూల్యాంకనం కోసం బోర్డును ఆశ్రయించారు. సుమారు 4 లక్షలకు పైగా విద్యార్థులు తమ జవాబు పత్రాల స్కానింగ్ కాపీలు కావాలని అభ్యర్థించారంటే, ఈ ఫలితాలపై ఎంతటి అనుమానాలు వ్యక్తమవుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. ముందస్తు ప్రణాళిక లేని ఆన్‌లైన్ స్క్రీన్ మార్కింగ్ (OSM) ఫిబ్రవరి 17 నుండి ఈ 12వ తరగతి పరీక్షలు ప్రారంభం కాగా, పరీక్షలకు కేవలం పదిరోజుల ముందు మాత్రమే ఆన్‌లైన్ స్క్రీన్ మార్కింగ్ అమలు గురించి ఉపాధ్యాయులకు తెలియజేయడం బోర్డు అనాలోచిత వైఖరికి అద్దం పడుతోంది. ఇలాంటి కనీస అంశాలను పరిశీలించకుండానే హడావిడిగా ఈ విధానాన్ని అమలు చేయడం ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఒక అగ్నిపరీక్షగా మారింది. ఫిబ్రవరి 9న సిబిఎస్ఇ జారీ చేసిన సర్కులర్‌లో.. ఆన్‌లైన్ స్క్రీన్ మార్కింగ్ వల్ల తప్పులు పూర్తిగా తొలగిపోతాయని, మానవ ప్రమేయం తగ్గి మూల్యాంకనం వేగంగా జరుగుతుందని, ఫలితాల తర్వాత రీవెరిఫికేషన్ అవసరమే రాదని గొప్పలు చెప్పుకొచ్చింది. కానీ ఆచరణలో మాత్రం దానికి పూర్తి భిన్నమైన ఫలితాలు వచ్చాయి. ఈ పరీక్ష రాసిన 17 లక్షల మంది విద్యార్థుల కోసం దాదాపు 98 లక్షల జవాబు పత్రాల పుస్తకాలను (సుమారు 40 కోట్ల పేజీలు) రికార్డు సమయంలో మాన్యువల్‌గా స్కానింగ్ చేయాల్సి వచ్చింది. దీనికి కావలసిన కంప్యూటర్లు, లాకింగ్ సిస్టమ్, తగిన మౌలిక సాంకేతిక సదుపాయాలు లేకపోవడంతో వ్యవస్థ అంతా తప్పుల కుప్పగా మారింది. "సిబిఎస్ఇలో జేబుదొంగలున్నారు జాగ్రత్త!" - రాహుల్ గాంధీ ధ్వజం ఈ డిజిటల్ మూల్యాంకన లోపాలపై లోక్‌సభ విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆన్‌లైన్ స్క్రీన్ మార్కింగ్ వ్యవస్థ అక్రమాల పుట్టగా మారిందని విమర్శించారు. "సిబిఎస్ఇలో జేబుదొంగలున్నారు జాగ్రత్త! బోర్డు చేసిన తప్పులకు విద్యార్థులకు బిల్లులు వేస్తున్నారు. డిజిటల్ స్కాన్ కాపీకి రూ. 100, రీటోటలింగ్‌కు రూ. 100, రీఎవాల్యుయేషన్‌లో ప్రతి ప్రశ్నకు రూ. 25 చొప్పున..ఒక విద్యార్థి తన పేపర్‌ను సరిగ్గా దిద్దించుకోవడానికి దాదాపు రూ. 2000 వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. 4 లక్షల మంది దరఖాస్తు చేసుకుంటే బోర్డుకు ఎంత ఆదాయం వస్తుందో గమనించాలి. ఇదంతా విద్యార్థులకు శిక్ష.. ప్రభుత్వానికి లూటీ ఆదాయం" అని ఎద్దేవా చేశారు. వివాదాస్పద ఎడ్యుటెక్ సంస్థ ఎంపిక వెనుక రహస్యమేంటి? తెలంగాణలో గతంలో తీవ్ర దుమారం రేపిన 'గ్లోబరేనా' అనే సంస్థ పేరును ప్రస్తావిస్తూ.. 2019, 2023 లలో స్కామ్‌లకు పాల్పడిన హిస్టరీ ఉన్న సదరు ఎడ్యుటెక్ సంస్థను సిబిఎస్ఇ ఈ పరీక్షల నిర్వహణకు ఎలా ఎంపిక చేసిందని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఈ బ్లాక్‌లిస్ట్ రికార్డు తెలిసి కూడా ఆ సంస్థకు బాధ్యతలు అప్పగించడం వెనుక ఏదో నిగూఢమైన కారణం ఉందని ఆరోపించారు. అయితే, ప్రభుత్వ ప్రొక్యూర్‌మెంట్ పాలసీ (Procurement Policy) ప్రకారమే ఈ కంపెనీని ఎంపిక చేసినట్టు సిబిఎస్ఇ సమర్థించుకున్నప్పటికీ, జవాబు పత్రాల మూల్యాంకన పోర్టల్‌లోని లోపాలను వినియోగదారులు సాక్ష్యాలతో బయటపెట్టడంతో బోర్డు వెనక్కి తగ్గింది. ఆ లోపాలను అంగీకరిస్తూ, సదరు కంపెనీపై భారీ జరిమానా విధించడానికి సిబిఎస్ఇ సిద్ధమైనట్టు సమాచారం. ఒత్తిడిలో నలిగిపోతున్న విద్యార్థుల భవిష్యత్తు యువత తమ కెరీర్, ఉన్నత చదువుల కోసం రాసే బోర్డు మరియు ప్రవేశ పరీక్షల ఒత్తిడి, విపరీతమైన పోటీ కారణంగా తమ బాల్యాన్ని, స్వేచ్ఛను పూర్తిగా కోల్పోతున్నారు. పరీక్షల నిర్వాహకుల బాధ్యతారాహిత్యం వల్ల విద్యార్థులు తమ ఆత్మస్థైర్యాన్ని సైతం త్యాగం చేయవలసి వస్తోంది. నిరంతరం జరిగే ఈ సాంకేతిక విఫలాలు మరియు విద్యా బోర్డుల లోపాలు.. దేశ భవిష్యత్తు అయిన విద్యార్థి తరానికి జరుగుతున్న ఒక బాధాకరమైన, నిరాశపరిచే నమ్మకద్రోహమని విద్యావేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





(కాలగిరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్)

కర్నాటక సిఎం కుర్చీపై డికె శివకుమార్

ఇటీవల సంచలనాత్మకంగా చకచకా జరిగిన పరిణామాల ఫలితంగా మే 2023 నుంచి ఇప్పటి వరకు ముఖ్య మంత్రిగా విధులు నిర్వహించిన సిద్ధ రామయ్య రాజీనామా చేయడంతో ఆ స్థానంలో 18వ సిఎంగా 03 జూన్ 2026 ఉదయం డి కె శివకుమార్ ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఢిల్లీ కాంగ్రేస్ పెద్దలు నిర్ణయించడం జరిగింది. కర్నాటక రాష్ట్ర చరిత్రలో పూర్తి 5 ఏండ్ల పాటు పదవీ కాలం పూర్తి చేసిన వారు కేవలం ముగ్గురు మాత్రమే. ఫిరాయింపులు, సంకీర్ణ పతనాలు, వర్గ పోరాటాలు, ఢిల్లీ జోక్యాలు, అంతర్గత తిరుగుబాట్లు లాంటి పలు కారణాలతో సిఎం కుర్చీలో ఎప్పుడు ఎవరు ఉంటారో, ఎవరి పదవి ఊడుతుందో తెలియని అనిశ్చిత స్థితి కనబడుతోంది. పూర్తి ఐదేళ్ల పాటు పదవిలో ఉన్న వారిలో నిజలింగప్ప, దేవరాజ్ అర్స్, సిద్ధరామయ్యలు మాత్రమే ఉన్నారు.

మైసూర్ రాష్ట్ర రథ సారథులు:

1947లో దేశానికి స్వాతంత్ర్యం రాగానే కె. చెంగలరాయ రెడ్డి ముఖ్య మంత్రిగా ప్రతిపాదించబడినాడు. 25 అక్టోబర్ 1947 నుంచి 26 జనవరి 1950 వరకు ఈయన తన పదవీ బాధ్యతలను నిర్వహించారు. అనంతరం నాటి మైసూర్ రాష్ట్రానికి ముఖ్యమంత్రులుగా కె. చెంగలరాయ రెడ్డి (1950 1952), కెంగల్ హనుమంతయ్య (1952 1956), కడిదల్ మంజప్ప (1956లో 17 రోజుల పాటు)లు బాధ్యతలు చేపట్టి నాటి మైసూర్ రాష్ట్ర రథ సారథులుగా సేవలు అందించారు. 01 నవంబర్ 1956 రోజున భాషా ప్రయుక్త రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఏర్పడిన మైసూర్ రాష్ట్రానికి రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రిగా ఎస్. నిజలింగప్ప (1956 58), బి. డి. జెట్టి (1958 62), ఎస్. ఆర్. కాంతి (1962లో 99 రోజుల పాటు), ఎస్ నిజలింగప్ప (1962 68), వీరేంద్ర పాటిల్ (1968 71), డి. దేవరాజ్ అర్స్ (1972 73) తమ అమూల్య సేవలను అందించారు.

కర్నాటక రాష్ట్ర రథ సారథులు :

1973 తర్వాత మైసూర్ రాష్ట్ర పేరును కర్నాటక రాష్ట్రానికి మార్చిన తర్వాత సిఎంగా డి. దేవరాజ్ అర్స్ (1973 77), రాష్ట్రపతి పాలన తర్వాత దేవరాజ్ అర్స్ (1978 80), ఆర్. గుండూరావు (1980 83), రామకృష్ణ హెగ్డే (1983 88), ఎస్. ఆర్. బొమ్మై (1988 89), వీరేంద్ర పాటిల్ (1989 90), సారెకొప్ప బంగారప్ప (1990 92), వీరప్ప మొయిలీ (1992 94), హెచ్. డి. దేవెగౌడ (1994 96), జె. హెచ్. పటేల్ (1996 99), ఎస్. ఎం. కృష్ణ (1999 2004), ధరమ్ సింగ్ (2004 06), హెచ్. డి. కుమారస్వామి (2006 07), బి. ఎస్. యడ్యూరప్ప (2007), బి. ఎస్. యడ్యూరప్ప (2008 11), సదానంద గౌడ్ (2011 12), జగదీష్ షెట్టర్ (2012 13), సిద్ధ రామయ్య (2013 18), బి. ఎస్. యడ్యూరప్ప (2018లో 6 రోజుల పాటు), హెచ్. డి. కుమారస్వామి (2018 19), బి. ఎస్. యడ్యూరప్ప (2019 21), బసవరాజ్ బొమ్మై (2021 23), సిద్ధరామయ్య (2023 26) తమ విశిష్ట సేవలను అందించారు. మైసూర్/ కర్నాటక రాష్ట్రాల చరిత్రలో పలుమార్లు అనగా 197172, 197778, 1989లో 193 రోజులు, 1990లో 7 రోజులు, 2007లో 35 రోజులు, 200708 కాలాల్లో రాష్ట్రపతి పాలన కొనసాగింది. అత్యధిక కాలం లేదా 5 ఏండ్ల కన్న అధిక కాలం పాటు సిఎంగా సేవలు అందించిన వారిలో దేవరాజ్ అర్స్ (7 ఏండ్ల 238 రోజులు), నిజలింగప్ప (7 ఏండ్ల 175 రోజులు), సిద్ధరామయ్య (6 ఏండ్ల 112 రోజులు), రామకృష్ణ హెగ్డే (5 ఏండ్ల 216 రోజులు), బి. ఎస్. యడ్యూరప్ప (5 ఏండ్ల 82 రోజులు) లు ఆ పదవిలో కొనసాగారు. స్వాతంత్ర్యానంతరం కర్నాటక సిఎంలుగా 24 మంది పని చేశారు. కర్నాటక సిఎంలుగా సేవలందించిన తర్వాత భారత ఉప రాష్ట్రపతిగా బి. డి. జెట్టి, ప్రధాన మంత్రిగా దేవెగౌడ సేవలు అందించారు. యడ్యూరప్ప సిఎంగా నాలుగు పర్యాయాలు పని చేశారు.

కింగ్‌మేకర్‌గా పేరు తెచ్చుకొని కింగ్ అవుతున్న డి. కె. :

15 మే 1962 రోజు కనకపుర తాలూకా దొడ్డ ఆలహళ్ళి గ్రామంలో కెంపే గౌడ గౌరమ్మ దంపతులకు జన్మించిన డికె శివకుమార్ పొలిటికల్ సైన్స్‌లో డిగ్రీ పొందారు. 18వ ఏటనే విద్యార్థిగా ఎన్ఎస్‌యూఐ ద్వారా రాజకీయ రంగంలోకి కాలిడిన శివకుమార్ 1985 ఎన్నికల్లో దేవెగౌడ చేతిలో స్వల్ప మెజారిటీతో ఓటమిపాలయ్యారు. ఆ తర్వాత 1989లో తొలిసారి ఎంఎల్ఏగా ఎంపికై మంత్రిగా సేవలు అందించారు. 1994, 1999, 2013, 2018 ఎన్నికల్లో ఎంఎల్ఏగా ఎన్నికైనారు. 1999, 2013, 2018 మంత్రివర్గంలో మంత్రిగా పని చేశారు. 200810, 201823 మధ్య కాలంలో కర్నాటక ప్రదేశ్ కాంగ్రేస్ కమిటీ అధ్యక్షుడిగా సేవలు చేశారు. 2023లో ఎంఎల్ఏగా గెలిచి ఇప్పటి వరకు ఉప ముఖ్యమంత్రిగా పని చేస్తూ వస్తున్నారు. మొత్తంగా 8 సార్లు సాతనూర్/ కనకపుర నియోజకవర్గాల నుంచి శాసనసభకు ఎన్నికైన డికె శివకుమార్ మూడుసార్లు మంత్రిగా, ప్రస్తుతం కెపిసిసి అధ్యక్షుడిగా పని చేసారు. 1994లో మాత్రం తనకు కాంగ్రేస్ పార్టీ సీటు దక్కకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా శాసనసభకు ఎన్నికైనారు. కర్నాటక ట్రబుల్ షూటర్, కింగ్‌మేకర్‌గా పేరు తెచ్చుకున్న డికె శివ కుమార్ నేడు కర్నాటకకు కింగ్ కానున్నారు. కాంగ్రేస్ పార్టీకి క్రమశిక్షణ కలిగిన సైనికుడిగా పేరు తెచ్చుకున్న డికె పార్టీలో చేరిన 47 ఏండ్ల తర్వాత సిఎంగా పదవీ బాధ్యతలు తీసుకోనున్నారు. 2023లో చేసుకున్న ఒప్పందం ప్రకారం, రెండున్నరేళ్ల తర్వాత సిఎంగా బాధ్యతలు చేపట్టడానికి అంగీకారం కుదిరినప్పటికీ ఆలస్యంగానైనా ఆయనకు ఆ పదికి దక్కడంతో ఆయన అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

ప్రయత్నాలు విఫలం కావచ్చు. గెలుపు ఆలస్యం కావచ్చు. ఓర్పుతో పోరాడితే గెలుపు ఖాయం అవుతుందని డికె జీవన రాజకీయ పోరాటం స్పష్టం చేస్తున్నది. దైవభక్తి మెండుగా ఉన్న డికె ప్రార్థనలు విన్న ఇష్టదైవం ఇచ్చిన వరంగా సిఎం బాధ్యతలు తేపట్టనున్నారు. సిద్ధరామయ్యకు పాదాభివందనం చేసి దీవెనలు పొందిన డికె రాజకీయ పరిణతి విశాలం, యువ రాజకీయవేత్తలకు ఆదర్శం. జీవితంలో విజయం రెడీమేడ్ కాదు. దానిని సాధించడానికి ఓపిక, పట్టుదల, ఆత్మదమ విశ్వాసం కావాలని డికె రుజువు చేశారు. ఆయన సిఎంగా కర్నాటకలో నీతిపంతమైన పాలన కొనసాగించి పేదల పక్షపాతిగా పేరు తెచ్చుకోవాలని కోరుకుందాం.



డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

నాడు దర్జాగా ఉన్న దర్జీ నేడు దీనంగా ఉన్నాడు

మన శరీర కొలతలకు అనుగుణంగా మనకు నచ్చిన దర్జీ లేదా టైలర్ వద్ద అత్యుత్తమ డ్రెస్ కుట్టించుకొని ధరిస్తే ఆ అందం, ఆనందమే వేరు. రెడీమేడ్ దుస్తుల విప్లవం కొనసాగుతున్న వేళ నేటికీ దర్జీ దగ్గర కుట్టించుకొని ధరించే వారు అధికంగానే కనిపిస్తున్నారు. టైలర్ అనే పదం 'కత్తిరించడం' అని అర్థం చేసుకోవాలి. ఫ్యాషన్ ప్రపంచంలో వివిధ రకాల రెడీమేడ్ డ్రెస్సులు చక్కర్లు కొడుతున్నాయి. వదులు డ్రెస్‌లు, స్కిన్ టైట్ దుస్తులు, బొక్కలున్న చొక్కాలు/జీన్స్, అసంబద్ధ కొలతల డ్రెస్సులు నేటి ఫ్యాషన్ ప్రపంచంలో చక్కర్లు కొడుతున్నాయి. దీనికి ప్రత్యామ్నాయంగా మనం అత్యంత ఆకర్షణీయంగా కనిపించడంలో దర్జీల పాత్ర నేటికీ కీలకంగానే మారింది. ప్రతిభావంతుడైన దర్జీ మన డ్రెస్‌ను లేదా జాకెట్‌ను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దగలడు. దర్జీ కుట్టుపనిని నిర్లక్ష్యం చేస్తూ, యంత్రాల కుట్టుతో తయారైన రెడీమేడ్ దుస్తుల వెంట పడడం చూస్తున్నాం. దర్జీల నిశ్శబ్ద కళను గుర్తించి, ఆ కుట్ల వెనుక దాగిన వారి నైపుణ్యానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపడానికి ప్రతి ఏటా జూన్ మాసంలోకి తొలి బుధవారం, అనగా 03 జూన్ 2026 రోజున "జాతీయ దర్జీల దినోత్సవం (నేషనల్ టైలర్స్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది.

దర్జీల కుట్టు కళ మహా అద్భుతం :

స్థానిక దర్జీకి ధన్యవాదాలు తెలుపడంతో పాటు మరో కొత్త డ్రెస్‌ను తుట్టించుకునే సందర్భంగా ఈ దినోత్సవం ఉపకరిస్తున్నది. అద్భుతమైన కుట్టుపని నిపుణుల పట్ల ప్రశంసలు కురిపించడం, ఆలింగనం చేసుకొని థాంక్స్ చెప్పడం మన కనీస కర్తవ్యంగా భావించాలి. రెడీమేడ్ దుస్తులు వరదలు పారుతున్నాయి. టైలర్‌కు పని కరువు అవుతున్నది. తమను సరిపోయే కొలతలతో డ్రెస్సులు కుట్టించుకోవడానికి బదులు తమ కొలతలకు సరిపోని ఏదో ఒక రెడీమేడ్ డ్రెస్సును వేసుకోవడం ఫ్యాషన్ అయిపోయింది. ఒకప్పుడు పట్టణాలే కాదు పల్లెల్లో సహితం



దర్జీ లేదా మేరోళ్లకు భలే గిరాకీ ఉండేది. మన బట్టలను కుట్టడానికి చాలా రోజుల సమయం తీసుకునే వారు. ఎంత ధర వెచ్చించి రెడీమేడ్ డ్రెస్ తీసుకున్నా మన శరీరానికి అతికే విధంగా అవి ఉండవు. వాటిని కూడా మన దర్జీ సవరణలు చేసి ఇస్తున్నాడు. నేటికీ మనలో చాలా మంది పూర్తి షూట్ కుట్టించుకోవడానికి రెడీమేడ్‌కు బదులు టైలర్ వద్దనే కుట్టించుకుంటున్నారు. నేటికీ మహిళలు తమ జాకెట్లు లేదా డ్రెస్సులను దర్జీల వద్దనే కుట్టించుకోవడంతో మహిళా దర్జీల ప్రాధాన్యం పెరుగుతున్నది. పురుష టైలర్స్‌తో పాటు మహిళా దర్జీలు కూడా తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తూ తమ కాళ్ల మీద తాము నిలబడే విధంగా వృత్తిని కొనసాగిస్తున్నారు. కుటుంబ పోషణలో మహిళా దర్జీలు కూడా ముందంజలో ఉండడం హర్షదాయకం.

దర్జీల బతుకులు దయనీయంగా మారుతున్నాయా !

వస్త్రాలు, సూదుల పనిలో నిష్ణాతులైన టైలర్స్ వద్దకు వెళ్లి కృతజ్ఞతలు తెలుపుదాం. మనకు నచ్చిన దర్జీలకు బహుమతులు, ఆత్మీయ ఆలింగనాలు, కార్డులను అందజేద్దాం. మన అందం ఇనుమడింపజేయుటకు టైలర్ అందిస్తున్న కృషి అమూల్యం. నేటి టైలర్స్ పనిలేకుండా పస్తులు ఉండే రోజులు నడుస్తున్నాయి. మనం నేడే ఒక కొత్త డ్రెస్‌ను దర్జీ వద్ద కుట్టించుకుందాం. వారి కుటుంబ సభ్యుల ముఖాల్లో చిరునవ్వులకు కారణం అవుదాం. రెడీమేడ్ వస్త్రాల వెల్లువలో దర్జీల బతుకులు వెలవెలా పోతున్నాయి. మారిన ఫ్యాషన్ ప్రపంచంలో దర్జాలేనిరెడీమేడ్ రంగం విస్తరిస్తూ, టైలరింగ్ రంగానికి గిరాకీ తగ్గిపోతున్నది. నేటికీ క్రమక్రమంగా దర్జీల పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయి. ఏండ్ల తరబడి కుట్టటంతో తమ జీవితాలను పెనవేసుకున్నారు. అద్దె గదుల్లో నెట్టుకొస్తున్నారు. వారి జీవితాల చుట్టు అభద్రత కంచెలు వేస్తున్నారు. ఆరోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. కంటి చూపు దెబ్బ తింటోంది. భవిష్యత్తు అంధకారంగా మారుతోంది. దర్జీల బతుకు వెతలు, రెడీమేడ్



జాతీయం-అంతర్జాతీయం





తెలంగాణ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు

- ప్రత్యేక సందేశం పంపిన ప్రధానమంత్రి మోదీ

న్యూఢిల్లీ,జూన్ 02 (జి.ఎన్.ఎస్):

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సహకరించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, అభివృద్ధి చెందిన భారత్ కల సాకారం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రధాని మోదీ చెప్పారు. 2014జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ తన ఎక్స్ అకౌంట్‌లో గ్రీటింగ్స్ చెబుతూ.. తెలంగాణ ప్రజలు తమ సృజనాత్మకతకు, వ్యాపార దృక్పథానికి ప్రసిద్ధులు అని పేర్కొన్నారు. ఈ రాష్ట్రం ధైర్యానికి, సంకల్పానికి,పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన గొప్ప చరిత్ర, వైభవోపేతమైన సంస్కృతిని కలిగి ఉందన్నారు. వికసిత భారత్ అనే మన స్వప్నాన్ని సాకారం చేసే దిశగా తెలంగాణ అభివృద్ధి ప్రస్థానానికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించడానికి కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మంచి ఆరోగ్యం, సుఖసంతోషాలూ,విజయాలూ కలగాలని ప్రార్థిస్తున్నట్లు తన ఎక్స్‌లో ప్రధాని మోదీ చెప్పారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అవిష్కరణలు, అభివృద్ధి రంగంలో తెలంగాణ దూసుకెళ్తోందన్నారు. తెలంగాణకు ఘనమైన సాంస్కృతిక వారసత్వం ఉందని, అక్కడ ప్రజలు చాలా కష్టజీవులు అని ఆమె అన్నారు. తెలంగాణ ప్రజలు నిరంతరం ప్రగతి సాధించాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడించారు.

కోర్టులో విజయ్‌కు ఊరట

పిటిషన్‌ను కొట్టేసిన మద్రాసు హైకోర్టు

చెన్నై,జూన్ 02 (జి.ఎన్.ఎస్):

ఆదాయ వివరాలను దాచిపెట్టిన కేసులో మనీల్యాండరింగ్ చట్టం కింద దర్యాప్తు చేపట్టాలని తమిళనాడు సీఎం విజయ్(CM Vijay)పై నమోదు అయిన పిటీషన్‌ను మద్రాసు హై కోర్టు తిరస్కరించింది. చీఫ్ జస్టిస్ ఎస్ఏ ధర్మాధికారి,జస్టిస్ జీ అరుల్ మురుగన్‌తో కూడిన డివిజన్ బెంచ్ ఇవాళ ఈ కేసులో ఇవాళ విచారణ చేపట్టింది. అయితే పిటీషనర్ తన అభ్యర్థనను వెనక్కి తీసుకుంటున్నట్లు కోర్టును కోరారు. ఈ అంశంలో ఆ పిటీషన్ విత్‌డ్రా చేసుకునేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. పిటీషనర్ ప్రకారం.. 2015లో విజయ్ నివాసంలో



ఆదాయపన్ను శాఖ సోదాలు చేపట్టింది. ఆ సమయంలో అతని ఇంట్లో సుమారు 15 కోట్ల నగదు చిక్కింది. పులి సినిమాకు రెమ్యునరేషన్‌లో భాగంగా ఆ మొత్తం అందిటన్లు తెలుస్తోంది.కానీ అకౌంట్స్ లెక్కల్లో ఆ డబ్బు గురించి వెల్లడించలేదు.దీంతో ఐటీశాఖ విజయ్‌పై సుమారు 1.5 కోట్ల పెనాల్టీ విధించింది. ఆ జరిమానాకు వ్యతిరేకంగా మద్రాసు హైకోర్టులో విజయ్ పిల్ వేశారు.ఫిబవరి 5వ తేదీన కోర్టు ఆ పిటీషన్‌ను డిస్మిస్ చేసింది.కొడంగయ్యూర్కు చెందిన ఎం రాజ్‌కుమార్ కొత్తగా మరో పిటీషన్ వేశారు. గతంలో సోదాలు నిర్వహించిన సమయంలో దొరికిన మెటీరియల్ ఆధారంగా ఆదాయపన్ను శాఖ సోదాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఐటీ చట్టం కింద చర్యలు తీసుకోవాలని కోరారు. నేరానికి పాల్పడిన విజయ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు. ఆదాయ వివరాలను దాచిన విజయ్‌పై చీటింగ్, క్రిమినల్ కేసు పెట్టాలని పిటీషన్ కోరారు. అయితే ఆ పిటీషన్‌ను వెనక్కి తీసుకునేందుకు పిటీషనర్ అంగీకరించడంతో కోర్టు ఓకే చెప్పింది.



త్వరలోనే టీఎంసీలో చీలిక

న్యూఢిల్లీ జూన్ 02 (జి.ఎన్.ఎస్):

తృణమూల్ కాంగ్రెస్ రెండుగా చీలడానికి సిద్ధంగా ఉందని పశ్చిమ బెంగాల్ మంత్రి తపస్ రాయ్ వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్రలో కనిపించిన పరిస్థితులే ఇక్కడా రానున్నాయన్నారు. ఆ రాష్ట్రంలో శివసేన పార్టీ రెండు ముక్కలైన సంగతి తెలిసిందే. పార్టీ గుర్తు విషయంలోనూ వివాదం నడిచింది. దానిని ఉద్దేశించే మంత్రి మీడియాతో మాట్లాడారు. రాజకీయంగా పెద్దగా ప్రాధాన్యం లేనివారికి టీఎంసీ చోటు కల్పించిందని.. అందుకే ఇప్పుడు పార్టీలో అంతర్గతంగా నెలకొన్న అసంతృప్తి బయటపడుతోందన్నారు.టీఎంసీ విచ్ఛిన్నదిశగా ఉందని, చివరకు రాజకీయరంగం నుంచి కనుమరుగవుతుందన్నారు. ఈ నేత 2024లో తృణమూల్ కాంగ్రెస్ నుంచి భాజపాలో చేరారు. తిరుగుబాటు వర్గానికి టీఎంసీ ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ నాయకత్వం వహిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. తమ పార్టీని ఐప్యాక్ హైజాక్ చేసిందని, అది ఇక మమతా బెనర్జీది కాదని ఈ ఎమ్మెల్యే వ్యాఖ్యలు చేశారు. సుమారు 50 మంది ఎమ్మెల్యేలు మమత నాయకత్వం నుంచి బయటకు వచ్చి పార్టీ గుర్తును సొంతం చేసుకోవాలనుకుంటున్నారని పార్టీ జాతీయ ప్రతినిధి రిజుదత్తా అన్నారు. రితబ్రత బెనర్జీ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత కావాలని కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు కోరుకుంటున్నారని చెప్పారు. శోభన్‌దేబ్ చటోపాధ్యాయ ఉండాలని మమత భావిస్తున్నారన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని రితబ్రత, సందీపన్ సాహోను టీఎంసీ బహిష్కరించింది. అలాగే రిజును సస్పెండ్ చేసింది.

ఇదిలా ఉంటే.. ఎన్నికల అనంతరం తమ పార్టీ నేతలపై జరుగుతోన్న దాడులకు వ్యతిరేకంగా మమత మంగళవారం కోల్‌కతాలో భారీ ధర్నా చేపట్టారు. ''నేను పోరాడుతాను లేకపోతే చనిపోతాను. ఒక వేదిక ఏర్పాటు చేసుకోవడానికి కూడా మాకు అనుమతి ఇవ్వలేదు'' అంటూ ఈ సందర్భంగా బెంగాల్‌లోని భాజపా ప్రభుత్వంపై దీదీ విమర్శలు గుప్పించారు. ఇటీవల ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీపై కూడా రాళ్లు, గుడ్లు విసిరి దాడి చేసిన సంగతి తెలిసిందే.

అమెరికాతో చర్చలు బంద్

- నిలిపివేస్తున్నట్టు ఇరాన్ ప్రకటన
- లెబనాన్‌పై ఇజ్రాయెల్ సైన్యం దాడులకు నిరసనగా నిర్ణయం
- హార్ముజ్,మండెబ్‌ను పూర్తిగా మూసేస్తామని వార్నింగ్
- పశ్చిమాసియాలో మళ్లీ తీవ్రమైన ఉద్రిక్తతలు
- అంతకుముందు ఇరాన్‌పై అమెరికా భీకర దాడులు
- ప్రతిగా కువైట్‌లోని యూఎస్ బేస్‌లపై విరుచుకుపడ్డ ఇరాన్

టెహ్రాన్:

పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నట్టు కనిపిస్తున్నది. ఓవైపు సీజ్‌ఫైర్ కొనసాగుతుండగానే దాడులు జరుగుతున్నాయి. తాజాగా లెబనాన్ మీద ఇజ్రాయెల్ దాడిచేయడంపై ఇరాన్ తీవ్రంగా స్పందించింది. వెంటనే అమెరికాతో శాంతి ఒప్పంద చర్చలు ఆపేసినట్టు టానిమ్ న్యూస్ ఏజెన్సీ తెలిపింది. కాల్పుల విరమణ ఒప్పందంలో లెబనాన్ కూడా ఉందని.. అయితే ఒప్పందాన్ని బ్రేక్ చేసి దాడులు చేశారని ఆరోపించింది.అలాగే హార్ముజ్‌ను పూర్తిగా మూసేయడానికి టెహ్రాన్ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తున్నది. హార్ముజ్‌తోపాటు బాబ్ అల్ మండెబ్ జలసంధిని కూడా మూసివేసేందుకు ఇరాన్, రెసిస్టెన్స్ ఫ్రంట్ సిద్ధమైనట్టు ఇరాన్ మీడియా తెలిపింది.

దక్షిణ లెబనాన్‌పై దాడులకు ఇజ్రాయెల్ ఆదేశించడంతో తాజా ప్రతిష్ఠంభన ఏర్పడింది. లెబనాన్ మీద దాడుల తర్వాత ట్రంప్‌నకు ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి అబ్బాస్ అరాగ్చి వార్నింగ్ ఇచ్చారు. యూఎస్ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందంలో లెబనాన్ కూడా ఉందని చెప్పారు. కానీ ఇజ్రాయెల్ దాన్ని మర్చిపోయి దాడులు చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్టు అబ్బాస్ వెల్లడించారు. దీనికి యూఎస్, ఇజ్రాయెల్ బాధ్యత వహించాలన్నారు. ఇంకోవైపు ట్రంప్ మాత్రం చర్చలు బాగా జరుగుతున్నాయని, మంచి ముగింపు వస్తుందంటూ వరుస



పోస్టులు పెడుతున్నారు. దీంతో పశ్చిమాసియా లో యుద్ధం ముగుస్తుందా కొనసాగుతుందా అనే టెన్షన్ ప్రపంచ వ్యాప్తంగా నెలకొంది.వారాంతంలో అమెరికన్ డ్రోన్‌ను ఇరాన్ కూల్చివేసిన నేపథ్యంలో ఇందుకు ప్రతీకారంగా సోమవారం ఇరాన్‌లోని రాడార్, డ్రోన్ కేంద్రాలపై బాంబు దాడులు జరిపినట్లు అమెరికా ప్రకటించింది. అమెరికా సైనిక సెంట్రల్ కమాండ్ శని, ఆది వారాల్లో ఇరాన్‌లోని గేరుక్ నగరం చుట్టూ, ఖైష్మ దీవిపై దాడులు జరిపింది. అంతర్జాతీయ జలాలపై కార్యకలాపాలు సాగిస్తున్న యూఎస్ ఎంక్యూ 1 డ్రోన్‌ను కూల్చివేయడంతో ఇరాన్ దుందుడుకు చర్యలకు సమాధానంగా దాడులు చేసినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ తెలిపింది. ఇరాన్ దాడులకు ప్రతీకారంగా కువైట్‌లోని అమెరికా బేస్‌లే లక్ష్యంగా ఇరాన్ దాడులు చేసింది.

సర్వోన్నత న్యాయస్థానంలో సరికొత్త రికార్డు



న్యూఢిల్లీ జూన్ 02 (జి.ఎన్.ఎస్):

సుప్రీంకోర్టు కు కొత్తగా మరో అయిదు గురు జడ్జీలు వచ్చేశారు.ఇవాళ ఆ అయిదుగురు కొత్త జడ్జీలు ప్రమాణ స్వీకారం చేశారు. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. దీంతో సుప్రీంకోర్టులో జడ్జీల సంఖ్య 37కు చేరుకున్నది.

ప్రస్తుతం ఒకే ఒక్క పోస్టు ఖాళీగా ఉంది. సుప్రీంకోర్టులో పెండింగ్ కేసుల సంఖ్య పెరగడం వల్ల..కొత్త జడ్జీల నియామకం కోరుతూ మే 16వ తేదీన ఆర్డినెన్స్ జారీ చేశారు. సుప్రీం కోర్టులో సుమారు 93 వేల కేసులు ఉన్నట్లు తెలిసింది. ఇవాళ జడ్జీలుగా ప్రమాణ స్వీకారం చేసిన వారిలో పంజాబ్‌హర్యానా హైకోర్టు సీజే శ్రీ చంద్రశేఖర్, మధ్యప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ సచ్‌దేవ్, జమ్మూకశ్మీర్ అండ్ లడాక్ హైకోర్టు సీజే అరుణ్ పల్లి ఉన్నారు. సుప్రీంకోర్టు జడ్జీలు, న్యాయవాదులు, కుటుంబసభ్యులు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఏడాది చివరలో నలుగురు సుప్రీంకోర్టు జడ్జీలు రిటైర్‌కానున్నారు.

నేపాల్ సరిహద్దు వివాదం



- 98 శాతం సమస్యలు పరిష్కారమయ్యాయన్న భారత్

న్యూఢిల్లీ,జూన్ 02 (జి.ఎన్.ఎస్):

భారత్ నేపాల్ సరిహద్దు అంశం తాజాగా చర్చనీయాంశం అవుతోంది. సరిహద్దులపై నేపాల్ ప్రధాని బాలేంద్ర షా వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే ఈ సమస్యను పరిష్కరించేందుకు తమ రెండు దేశాలు అంగీకారానికి వచ్చాయని, ఈ సరిహద్దు అంశాన్ని చైనా, బ్రిటన్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం స్పందించింది.

''భారత్‌నేపాల్ సరిహద్దుకు సంబంధించి నేపాల్ ప్రధాని చేసిన వ్యాఖ్యలు, తర్వాత ఆ దేశ విదేశాంగశాఖ చేసిన ప్రకటనను గమనించాం. రెండు దేశాల సరిహద్దులో 98 శాతం గుర్తించినదే. పరిష్కారం కాని కొన్ని అంశాలు ఉన్నాయి. కాలక్రమంలో గండక్ నది ప్రవాహం మారడమూ ఈ అపరిష్కృత అంశాలకు ఓ కారణం. సరిహద్దు ఆక్రమణలు, ఎవరికీ చెందని భూభాగంలో చొరబాట్లు వంటి సమస్యలు ఉన్నాయి. ఈ సరిహద్దు అంశాలను పరిష్కరించుకోవడానికి ద్వైపాక్షిక యంత్రాంగం ఉంది. రెండు దేశాల వ్యవహారంలో మూడో పక్షం జోక్యం లేదని స్పష్టంగా తెలియజేస్తున్నాం'' అని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జయస్‌వాల్ మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. అమెరికా తాజాగా 30 మంది భారత ట్రక్కు డ్రైవర్లను భారత్‌కు తిప్పి పంపించిందని రణ్‌ధీర్ జయస్‌వాల్ తెలిపారు.

అక్రమ వలసలను భారత్ సమర్థించదని స్పష్టం చేశారు. డిపోర్టేషన్ ఆపరేషన్ విషయంలో అమెరికా ప్రభుత్వానికి సహకరిస్తామన్నారు. అయితే, వారి పౌరసత్వాన్ని పరిశీలించిన తర్వాతే దేశంలోకి అనుమతిస్తామని చెప్పారు.

గ్లోబల్ షిప్పింగ్‌కు ఇరాన్ ముప్పు




పశ్చిమాసియా లో ఉద్రిక్తతలు మళ్లీ తీవ్రస్థాయికి చేరాయి. లెబనాన్ లో ఇజ్రాయెల్ సైనిక చర్యలకు ప్రతిగా కీలకమైన బాబ్ అల్‌మండెబ్ జలసంధిని అడ్డుకుంటామని ఇరాన్ హెచ్చరించింది.హార్ముజ్ జలసంధి పై ఇప్పటికే ఉన్న ఆంక్షలతో సతమతమవుతున్నప్రపంచ నౌకా వాణిజ్యానికి ఈ తాజా పరిణామం కొత్త ఆందోళనలు రేకెత్తిస్తోంది. జూన్ 1న ఇరాన్ ఈ హెచ్చరికలు జారీ చేసింది.అమెరికాతో పరోక్షంగా జరుపుతున్న చర్చలను నిలిపివేస్తున్నట్లు, బాబ్ అల్‌మండెబ్ సహా పలు మార్గాల్లో ప్రతి ఘటనను పూర్తిస్థాయిలో క్రియాశీలం చేయడంపై ఆలోచిస్తున్నట్లు ఇరాన్ ప్రభుత్వ అనుబంధ మీడియా పేర్కొన్నది. దక్షిణ లెబనాన్‌లో పౌరులు, పారామెడిక్స్ మృతికి కారణమైన ఇజ్రాయెల్ దాడుల తర్వాత ఇరాన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎర్ర సముద్రానికి దక్షిణ ప్రవేశ ద్వారంగా, యెమెన్, హోర్ముజ్ ఆఫ్ ఆఫ్రికా మధ్య బాబ్ అల్‌మండెబ్ జలసంధి ఉంది. దీనిని 'గేట్ ఆఫ్ టియర్స్' అని కూడా పిలుస్తారు. ప్రపంచ సముద్ర వాణిజ్యంలో దాదాపు 1215 శాతం ఈ మార్గం గుండానే సాగుతుంది. ముఖ్యంగా సూయజ్ కాలువకు వెళ్లే నౌకలకు ఇది అత్యంత కీలకం. ఈ జలసంధిపై ఇరాన్‌కు ప్రత్యక్ష నియంత్రణ లేనప్పటికీ, యెమెన్‌లోని హౌతీల ద్వారా గణనీయమైన ప్రభావాన్ని కలిగి ఉంది.లెబనాన్, గాజాలలో ఇజ్రాయెల్ చర్యలు కొనసాగితే, తమ 'యాక్సిస్ ఆఫ్ రెసిస్టెన్స్' హార్ముజ్ తరహాలోనే బాబ్ అల్‌మండెబ్‌లో కూడా నౌకా రవాణాను అడ్డుకుంటామని ఐఆర్‌జీసీ ఖుద్స్ ఫోర్స్ కమాండర్ ఇస్మాయిల్ ఖానీ స్పష్టంచేశారు. ఈ హెచ్చరికల నేపథ్యంలో జూన్ 1న అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు 4 శాతానికిపైగా పెరిగాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 93 డాలర్లను దాటింది. మరోవైపు రాబోయే వారంలోగా హార్ముజ్ వివాదాన్ని పరిష్కరించుకోవడానికి ఇరాన్‌తో కొత్త ఒప్పందం కుదురుతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆశాభావం వ్యక్తంచేశారు.

మళ్లీ విరుచుకుపడ్డ రష్యా

ఉక్రెయిన్ నగరాలపై క్షిపణుల దాడి, తొమ్మిది మంది బలి

కీవ్:

మిస్సైళ్లు, డ్రోన్లతో ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై మంగళవారం రాత్రి రష్యా దాడి(Russia Attack) చేసింది. కీవ్‌తో పాటు పలు నగరాలపై దాడులు జరిగాయి. ఆ దాడుల్లో సుమారు 9 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. బిల్డింగ్ శిథిలాల కింద అనేక మంది చిక్కుకున్నట్లు తెలుస్తోంది. సుమారు 29 మంది గాయపడినట్లు సమాచారం ఉంది.కీవ్‌లో రెసిడెన్షియల్ బిల్డింగ్‌లు డ్యామేజ్ అయ్యాయి. కొన్ని పాక్షికంగా కూలిపోయాయి. దీంతో ఆ శిథిలాల్లో స్థానికులు చిక్కుకున్నారు. కీవ్‌లో అనేక జిల్లాలో ఆ దాడులు ప్రభావం చూపినట్లు సైనిక అధికారి తైమూర్ తాచెంకో తెలిపారు. దిన్రోలో అయిదుగురు మృతిచెందారు. అక్కడ 25 మంది గాయపడ్డారు. కీవ్‌లో నలుగురు మృతిచెందారు. 51 మంది



గాయపడ్డారు. రెండు బహుళ అంతస్థుల భవనాలు దెబ్బతిన్నాయని కీవ్ మేయర్ విటాలీ క్లిచ్‌కోవ్ తెలిపారు.తెల్ల వారుజాము వరకు కీవ్‌పై రష్యా దాడులు కొనసాగించింది. డ్రోన్ల శబ్దం భారీగా వినిపించింది. డజన్ల సంఖ్యలో భారీగా డ్రోన్ల పేలుళ్లు జరిగాయి. ఓ గ్యాస్ స్టేషన్ వద్ద భారీగా నిప్పులు అంటుకున్నాయి. ఓ నిర్మాణ కేంద్రం, అనేక అపార్ట్‌మెంట్ బ్లాకులు డ్యామేజ్ అయ్యాయి. జపోరిజియాలో ఉన్న పారిశ్రామిక కేంద్రంపై కూడా దాడి జరిగింది. రష్యా భారీగా దాడి చేసే అవకాశాలు ఉన్నట్లు సోమవారం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వార్నింగ్ ఇచ్చిన 24 గంటల్లోనే అటాక్ జరిగింది. మిలిటరీతో పాటు కీవ్‌లోని కీలక కేంద్రాలను టార్గెట్ చేయనున్నట్లు గత వారం రష్యా ప్రకటించిన విషయం తెలిసిందే.

సీబీఎస్ఈ నూతన ఛైర్మన్‌గా లోఖండే సీతారామ్



సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ నూతన ఛైర్మన్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి లోఖండే ప్రశాంత్ సీతారామ్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. మరో ఐఏఎస్ అధికారి వరుణ్ భరద్వాజ్‌ను బోర్డు కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు సంస్థ ఛైర్మన్‌గా ఉన్న రాహుల్ సింగ్, కార్యదర్శి హిమాంశు గుప్తాలపై బదిలీ వేటు వేసిన ప్రభుత్వం.. మరో ఐఏఎస్ అధికారి వరుణ్ భరద్వాజ్‌ను బోర్డు కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సీబీఎస్ఈ 12వ తరగతి పరీక్షల మూల్యాంకనంలో ఇటీవల ప్రవేశపెట్టిన ఆన్‌స్క్రీన్ మార్కింగ్ విధానంపై వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు సంస్థ ఛైర్మన్‌గా ఉన్న రాహుల్ సింగ్, కార్యదర్శి హిమాంశు గుప్తాలపై బదిలీ వేటు వేసిన ప్రభుత్వం..

ఆ స్థానాల్లో కొత్త వారిని నియమించింది.

అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ నూతన డైరెక్టర్‌గా పుల్టే

వాషింగ్టన్:

అమెరికా జాతీయ నిఘా సంస్థ తాత్కాలిక డైరెక్టర్‌గా బిల్ పుల్టే నియమితులయ్యారు. ఇటీవల తులసి గబ్బార్డ్ ఈ పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో పుల్టేను ఎంపిక చేసినట్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. అమెరికాఇరాన్ మధ్య యుద్ధం జరుగుతున్న వేళ జాతీయ భద్రతా విషయాలను సమన్వయం చేసుకునే కీలక విభాగానికి ఈయనను నియమించడం.. కీలక పదవుల్లో ట్రంప్ తన విధేయులకు ప్రాధాన్యం ఇస్తారనడానికి సంకేతంగా భావిస్తున్నారు.అయితే తాత్కాలిక డైరెక్టర్‌గా నియమితులైన పుల్టే..పూర్తి కాలం కొనసాగాలంటే సెనేట్ ఆమోదం తప్పనిసరి.. అమెరికాఇరాన్ మధ్య యుద్ధం



జరుగుతున్న వేళ జాతీయ భద్రతా విషయాలను సమన్వయం

.. కీలక పదవుల్లో ట్రంప్ తన విధేయులకు ప్రాధాన్యం ఇస్తారనడానికి సంకేతంగా భావిస్తున్నారు. అయితే తాత్కాలిక డైరెక్టర్‌గా నియమితులైన పుల్టే.. పూర్తి కాలం కొనసాగాలంటే సెనేట్ ఆమోదం తప్పనిసరి.

కేరళ డిప్యూటీ స్పీకర్‌గా షానిమోల్ ఉస్మాన్ ఏకగ్రీవం

తిరువనంతపురం , జూన్ 02 (జి.ఎన్.ఎస్):

కేరళ అసెంబ్లీ లో డిప్యూటీ స్పీకర్‌గా కాంగ్రెస్ నేత షానిమోల్ ఉస్మాన్ ఎన్నికయ్యారు. ఎల్డీఎఫ్ అభ్యర్థి మొహమ్మద్ ముషిన్‌పై ఆమె గెలుపొందారు. షానిమోల్‌కు 99 ఓట్లు పోలయ్యాయి. ముషిన్‌కు 34 ఓట్లు పడ్డాయి. ముగ్గురు బీజేపీ ఎమ్మెల్యేలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. స్పీకర్ తిరువంచూర్ రాధాకృష్ణణ్ ఓటింగ్‌లో పాల్గొన్నలేదు. కేరళ అసెంబ్లీలో డిప్యూటీ స్పీకర్ పోస్టుకు ఎన్నికైన నాలుగవ మహిళగా ఆమె రికార్డు నెలకొల్పారు. కేఓ అయేషా బాయ్, నఫీసాత్ బీవీ, భార్గవి థంకప్పన్ గతంలో డిప్యూటీ స్పీకర్లుగా చేశారు. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో యూడీఎఫ్ కూటమికి 102 సీట్లు వచ్చిన విషయం తెలిసిందే. స్పీకర్‌ను



మినహాయిస్తే, ఆమెకు 101 ఓట్లు రావాలి. కానీ షానిమోల్‌కు 99 ఓట్లు మాత్రమే వచ్చాయి. అయితే ఎవరు ఓటు వేయలేదన్న దానిపై క్లారిటీ లేదు. ఇక ప్రత్యర్థి ఎల్‌డీఎఫ్ కూటమిలో 35 మంది ఉన్నారు. కానీ 34 ఓట్లు పడ్డాయి. ఓటింగ్ ప్రక్రియ నుంచి బీజేపీ దూరంగా నిలిచింది. అలప్పుజా జిల్లాలోని ఆరూర్ నియోజకవర్గంకు షానిమోల్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు.



వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు



ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

: ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా జూన్2 (వుదయం ప్రతినిధి):

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగామంగళవారం వరంగల్ లోని తూర్పు నియోజక వర్గం పరిధిలోని 21, 32వ,డివిజన్లలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గద్దల ప్రవంతి, కిన్నర సుశీలలు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లు పాల్గొని నూతన గృహ ప్రవేశాలు చేసి రిబ్బన్ కట్ చేసి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా గృహప్రవేశం చేసిన దంపతులకు నూతన వస్త్రాలను మంత్రి బహూకరించారు. ఇందిరమ్మ పథకం లో ఎంపికైన లబ్ధిదారులకు సొంత ఇంటి కల నెరవేరడం ఆనందదాయకమని లబ్ధిదారులు పేర్కొన్నారు. ఈ గృహప్రవేశ కార్యక్రమంలో జెడ్పి సి ఓ రాందెడ్డి, సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే

ప్రభుత్వ లక్ష్యం



మంత్రి పొంగులేటి
ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్‌కే గృహాల పత్రాల పంపిణీ
హనుమకొండ, జూన్ 02
(వుదయం జిల్లా ప్రతినిధి) :

రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.మంగళవారం హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్‌కే గృహాల మంజూరు పత్రాలను ఆయన పంపిణీ చేశారు. అంతకుముందు ఖాజీపేట మండలం న్యూ శాయంపేటలో నూతనంగా నిర్మించిన 2బీహెచ్‌కే గృహ సముదాయాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో రూ.22,500 కోట్ల వ్యయంతో 4.50 లక్షల ఇండ్లను మంజూరు చేశామని, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున అందిస్తున్నామని చెప్పారు. నిన్ననే (జూన్ 1) ఆసిఫాబాద్‌లో రెండో విడత కింద మరో 2.50 లక్షల ఇళ్ల మంజూరుకు శ్రీకారం చుట్టామన్నారు. హైదరాబాద్ తరహాలోనే వరంగల్‌లోనూ పెద్ద ఎత్తున గృహ నిర్మాణాలు చేపట్టేందుకు ప్రభుత్వ భూములను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. అలాగే, రూ.5,300 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు టెండర్లు చేపట్టామని, మామునూర్ విమానాశ్రయ భూసేకరణ పూర్తయిందని వెల్లడించారు.అర్హులకే ఇళ్లు - పారదర్శక ప్రక్రియ చేపట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ.. కులమతాలు, రాజకీయాలకు అతీతంగా కేవలం పేదరికాన్నే ప్రాతిపదికగా తీసుకుని పూర్తిగా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేశామని స్పష్టం చేశారు. ఇళ్ల పేరుతో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ..ఇందిరమ్మకమిటీలు, అధికారుల క్షేత్రస్థాయి ధృవీకరణ తర్వాతే లబ్ధిదారుల తుది జాబితా రూపొందించామని తెలిపారు. మార్కెట్‌లో ఎంతో విలువైన 500 చదరపు అడుగుల నాణ్యమైన ఇంటిని ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని, లబ్ధిదారులు వీటిని విక్రయించకుండా త్వరగా గృహప్రవేశాలు చేసి ఇక్కడే నివసించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి. అజీజ్ ఖాన్, అదనపు కలెక్టర్ రవి, ఆర్డీఓ వెంకటేష్, గృహనిర్మాణ శాఖ పీడీ సిద్ధార్థ నాయక్ తదితర అధికారులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం: భట్టి విక్రమార్క



ఖమ్మం, జూన్ 2 (వుదయం ప్రతినిధి):

సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో తెలంగాణ ను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం పెవిలియన్ గ్రౌండ్ వద్ద నున్న అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి నివాళులు అర్పించి, పోలీస్ పరేడ్ గ్రౌండ్ కు విచ్చేసి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.పోలీసు కవాతు నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కమల్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉన్న తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి ఒక ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు, 2047 నాటికి మూడు ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున జీవిత బీమా రక్షణ కల్పించే "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా" పథకాన్ని నూతనంగా అమలు చేస్తున్నామని తెలిపారు. కుటుంబ పోషకుడు మరణించిన సందర్భంలో కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. విద్యారంగంలో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అల్పాహార పథకాన్ని అమలు చేయనున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 1,187 ప్రభుత్వ పాఠశాలల్లో 61,065 మంది విద్యార్థులకు అల్పాహారం అందించనున్నట్లు, 6,300 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం కూడా అందించనున్న మహిళా సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ రాష్ట్ర వ్యాప్తంగా 8 వేలకు పైగా స్వశక్తి భవనాలు నిర్మిస్తుండగా ఖమ్మం జిల్లాలో 458 వీఓ భవనాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, రైస్ మిల్లుల స్థాపన వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తున్నామని చెప్పారు. జిల్లాలోని 52,059 మహిళా సంఘాలకు రూ.57.15 కోట్ల వడ్డీ రాయితీ విడుదల గతంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన రైతులకు భూ పట్టాలు అందించామని తెలిపారు. ప్రస్తుతం 1,12,442 సాదా బైనామా దరఖాస్తులను వేగంగా పరిష్కరించి అర్హులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. గత ఏడాది కాలంలో సుమారు 8,500 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించినట్లు తెలిపారు.

సాగునీటి రంగంలో సీతారామ ఎత్తిపోతల పథకం కింద రాజీవ్ లింక్ కెనాల్ పనులు పూర్తి చేసి వైరా రిజర్వాయర్‌కు అనుసంధానం చేసే చర్యలు చేపట్టామని తెలిపారు. సత్తుపల్లి ట్రంక్ పనుల్లో భాగంగా యాతాలకుంట టన్నెల్ పనులను పూర్తి చేశామని చెప్పారు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా 2,412 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని తెలిపారు.107 కోట్లతో మున్నేరు-పాలేరు లింక్ పనులు,రూ.525.36 కోట్లతో మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం కొనసాగుతోందన్నారు. మధిర, ఎర్రుపాలెం మండలాల్లో నాగార్జునసాగర్ చివరి ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు రూ.630 కోట్లతో జవహర్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టి 33 వేల ఎకరాలకు సాగునీరు అందేలా కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు.

ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ 202526 సంవత్సరంలో 9,913 ఎకరాలలో కొత్త సాగును ప్రోత్సహించి రైతులకు రూ.23.30 కోట్ల సబ్సిడీ అందించినట్లు తెలిపారు. ఖమ్మం మార్కెట్ యార్డును రూ.155 కోట్లతో మోడల్ మార్కెట్‌గా అభివృద్ధి చేస్తున్నామని, మద్దులపల్లి ప్రాంతంలో నూతన మార్కెట్ యార్డును పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు.

ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రూ.23.75 కోట్లతో నిర్మిస్తున్న 50 పడకల క్రిటికల్ కేర్ భవనం తుదిదశకు చేరుకుందని చెప్పారు. సత్తుపల్లి, వైరా, ముదిగొండ, ఎర్రుపాలెం, తిరుమలాయపాలెం, కూసుమంచి ప్రాంతాల్లో వందల కోట్ల రూపాయలతో ఆరోగ్య మౌళిక సదుపాయాల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంతో పాటు కేంద్ర ఆర్థిక సంఘానికి సంబంధించి 202324, 202425 ఆర్థిక సంవత్సరాలకు రూ.86.37 కోట్ల నిధులను గ్రామాలకు విడుదల చేసినట్లు తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా గత ఆర్థిక సంవత్సరంలో 31 జాబ్ మేళాలు నిర్వహించి 336 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 4న నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 654 మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించాయని చెప్పారు. టీజీ ఐపాస్ ద్వారా రూ.436 కోట్ల పెట్టుబడులతో 200 పారిశ్రామిక యూనిట్లకు అనుమతులు మంజూరు చేసి 1,391 మందికి ఉపాధి కల్పించినట్లు వెల్లడించారు.

జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో 21 బ్యాచ్‌ల ద్వారా 1,605 మంది యువతీ యువకులకు బ్యూటీషియన్, కంప్యూటర్, ఫ్యాషన్ డిజైనింగ్ తదితర కోర్సుల్లో నైపుణ్య శిక్షణ అందించగా పలువురు ఉపాధి పొందినట్లు తెలిపారు. 202526 సంవత్సరంలో జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయిలో 24 పతకాలు, రాష్ట్ర స్థాయిలో 314 పతకాలు సాధించారని చెప్పారు. 44 వేసవి క్రీడా శిక్షణా శిబిరాల ద్వారా 1,416 మంది క్రీడాకారులకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. సీఎం కప్2026 పోటీల్లో జిల్లా నుంచి 510 మంది పాల్గొని 72 పతకాలు సాధించారని పేర్కొన్నారు. ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో రూ.8.50 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 400 మీటర్ల 8 లైన్ల సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ పనులు ముగింపు దశకు చేరుకున్నాయని వెల్లడించారు.

పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ఖమ్మం ఖిల్లా వద్ద రూ.29 కోట్ల వ్యయంతో రోప్‌వే నిర్మాణ పనులు చేపట్టి 2026 డిసెంబర్ నాటికి పూర్తి చేసేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. పాలేరు సరస్సు అభివృద్ధికి రూ.5 కోట్లు, నేలకొండపల్లి బౌద్ధ స్థూపం అభివృద్ధికి రూ.2.50 కోట్లు, మధిర పెద్ద చెరువులో పర్యాటక సౌకర్యాల కల్పనకు రూ.6 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు.

ఖమ్మం నగరంలో ప్రజలు సాఫీగా ప్రయాణం కొనసాగించేందుకు ఆరు ప్రధాన రహదారుల విస్తరణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అమృత్ 2.0 పథకం క్రింద రూ.250 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎస్‌టీపీ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. మధిరలో వైరా నదికి సమాంతరంగా రూ.65 కోట్లతో రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టామని, సత్తుపల్లిలో రూ.15 కోట్లతో 34 అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా 427 కిలోమీటర్ల రహదారులను రూ.1,230 కోట్ల అంచనాతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. మున్నేరు నదిపై రూ.180 కోట్లతో తీగల వంతెన నిర్మాణం కొనసాగుతోందన్నారు. ఆర్ అండ్ బీ శాఖ ద్వారా రూ.2,927.69 కోట్లతో 133 అభివృద్ధి పనులు మంజూరు చేయగా 23 పనులు పూర్తి చేసి మిగిలిన పనులు వివిధ దశలలో ఉన్నాయని పేర్కొన్నారు.

గత రెండు సంవత్సరాలలో ఉపాధి హామీ పథకం క్రింద మొత్తం 4,078 సీసీ రోడ్లు, డ్రైనేజీ పనుల...



గ్రామసభలతో సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

– సీఎస్ కె. రామకృష్ణారావు
సూర్యాపేట జూన్ 02
(వుదయం ప్రతినిధి)

రాబోయే నాలుగు రోజుల్లో జిల్లావ్యాప్తంగా జరిగే గ్రామ సభలకు మండలాల వారీగా పక్కా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. గ్రామ సభల్లో శానిటేషన్, తాగునీరు, సీజనల్ వ్యాధుల నివారణ, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, ఎస్.ఐ.ఆర్ వంటి అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియపై సులభంగా వివరించి, సోషల్ మీడియాలో ప్రచారం చేయాలని సూచించారు. జిల్లా 72% రిజిస్ట్రేషన్ పూర్తి చేసి రాష్ట్రంలో 3వ స్థానంలో ఉందని వ్యవసాయ శాఖను అభినందించారు. నకిలీ విత్తనాల అరికట్టేందుకు టాస్క్ ఫోర్స్ నిఘా పెంచాలని, లోటు వర్షపాతం కోసం ప్రత్యామ్నాయ పంటల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని తెలిపారు. వర్షాకాలానికి ముందు డ్రైనేజీల శుభ్రత, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్లాన్ ఒక వారంలో పూర్తి చేయాలని ఆదేశించారు.

గ్రామ సభలకు పూర్తి సహకారం - ఎస్పీ కె. నరసింహ గ్రామ, వార్డు సభలు ప్రశాంతంగా జరిగేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎస్పీ కె. నరసింహ తెలిపారు. మహిళల భద్రత, యాంటీ డ్రగ్స్, నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జూన్ 12న పాఠశాలలు తెరిచే నేపథ్యంలో విద్యార్థులకు డ్రగ్స్ నిరోధంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు.

సమావేశంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు పాల్గొన్నారు.

జిల్లాను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపడానికి

అధికారులు కృషి చేయాలి



జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
భూపాలపల్లి జూన్ 02
(వుదయం విలేకరి)

జిల్లాను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు మంగళవారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పి ప్రత్యేక అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జడ్పి సీఈఓ, ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అమర వీరుల త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ, జిల్లాను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.జిల్లా అభివృద్ధికి పరిపాలనా యంత్రాంగం సమగ్రంగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

జూన్ 4 నుంచి 10 వరకు గ్రామ, వార్డు సభలు

యాదాద్రి భువనగిరి,
జూన్2 (వుదయం ప్రతినిధి):



జూన్ 4, 6, 8, 10 తేదీలలో జిల్లా వ్యాప్తంగా గ్రామ సభలు, వార్డు సభలు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు.రాష్ట్రప్రభుత్వం చేపట్టిన "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ, పర్యావరణ వారోత్సవాల నిర్వహణతో పాటుగా గ్రామ సభల నిర్వహణపై మంగళవారం హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ సివి ఆనంద్ లు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణారావు మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పర్యావరణ వారోత్సవాల నిర్వహణతో పాటుగా రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 4, 6, 8, 10వ తేదీలలో గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించి,ప్రజల్లో అనేక అంశాలపై అవగాహన కల్పిస్తూ, ప్రత్యక్ష ప్రజా భాగస్వామ్యాన్ని పెంపొందించాలని సూచించారు.జూన్ నెల నుంచి ప్రారంభం కానున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (SIR)పై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.అలాగే రాష్ట్రంలో రైతాంగం స్థిరమైన వ్యవసాయం కోసం పంటల మార్పిడి దిశగా మారాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించాలన్నారు. వర్షాకాల సన్నద్ధత, విస్తృత స్థాయి మొక్కల నాటకం, ఘన వ్యర్థాల నిర్వహణతో పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణం వంటి అంశాల్లో ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు. స్వయం సహాయక సంఘాలు, స్థానిక నాయకుల భాగస్వామ్యంతో ప్రజల్లో చైతన్యం కల్పించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

అదే విధంగా డీజీపీ సివి ఆనంద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి, ప్రజలకు విస్తృత స్థాయిలో చేరువ కావాలని సూచించారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల విజయవంతమైన అమలుకు పోలీస్ శాఖతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం బలోపేతం చేయాలని పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ జూన్ 4, 6, 8, 10 తేదీలలో జిల్లా వ్యాప్తంగా మండలాల వారీగా గ్రామ సభలు, వార్డు సభలు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్సవాలను కొనసాగిస్తూనే గ్రామ, వార్డు సభలను కూడా చేపట్టాలన్నారు .గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా స్థాయి వరకు అధికారులందరూ సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించి,విజయవంతం చేయాలని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



నూతన డీఈఓగా బాధ్యతలు స్వీకరించిన డి. వసంతి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 2
(వుదయం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా విద్యాశాఖ అధికారిణి గా శ్రీమతి డి. వాసంతి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.నూతనంగా విధులలో చేరిన జిల్లా విద్యా శాఖాధికారిణి వాసంతి జిల్లా విద్యాశాఖా కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ శంభు ప్రసాద్ మరియు కార్యాలయ సిబ్బంది పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారుబాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె జిల్లా కలెక్టర్ నీ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు సంకేతంగా జిల్లా కలెక్టర్ కు మొక్కను అందజేశారు.జిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుదల,ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ఫలితాల పెంపు, ప్రభుత్వ విద్యా కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు ప్రత్యేక కృషి చేస్తానని శ్రీమతి డి. వాసంతి తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ అమరవీరులకు ఘనమైన నివాళులు



ములుగు, జూన్ 02
(వుదయం ప్రతినిధి) :

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభసందర్భంగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకలకు మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు, ఆర్థిక పురోగతి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. రైతుల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రజలకు పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పాలన అందిస్తూ ప్రతి కుటుంబానికి అభివృద్ధి ఫలాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,

ఐక్యత, సౌభ్రాతృత్వంతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మున్సిపాలిటీ చైర్ పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆసియా షాహిన్, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
నల్గొండ టౌన్ జూన్2
(వుదయం ప్రతినిధి):

నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా, శ్రీమతి సోనియా గాంధీ చూపిన తెగువతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, జూన్ 2 మనందరికీ పండగ రోజని కొనియాడారు. తెలంగాణ చరిత్ర గురించి మాట్లాడాలంటే నల్లగొండ ప్రస్తావన లేకుండా ఒక్క పేజీ ముందుకు సాగదని, మన జిల్లా విప్లవ పోరాటాల పురిటిగడ్డ, సాయుధ పోరాటాల ఖిల్లా అని స్పష్టం చేశారు. నాటి సాయుధ పోరాటంలో మల్లు స్వరాజ్యం, చాకలి ఐలమ్మ, ఆరుట్ల కమలాదేవి, సుద్దాల హనుమంతు, భీమిరెడ్డి నరసింహారెడ్డి లాంటి వీరులు రజాకార్లపై తిరగబడ్డ చరిత్రను స్మరించుకున్నారు. మలిదశ ఉద్యమంలోనూ నల్లగొండ సింహభాగం పాత్ర పోషించిందని, శ్రీకాంతాచారి లాంటి యువకులు ప్రాణత్యాగం చేస్తుంటే చూస్త

కరీంనగర్ |అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ సాధ్యం అయింది: నాయకులు





మల్హార్, జూన్ 2: (వుదయం ప్రతినిధి)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం తాడిచెర్ల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు గ్రామ శాఖ ఆధ్వర్యంలో హనుమాన్ సెంటర్‌లో గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నంనేని మధు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 60 ఏళ్ల పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత రైతు బంధు, దళిత బంధు, కళ్యాణ లక్ష్మి, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికి మేలు జరిగిందని పేర్కొన్నారు. యూత్ లీడర్ మేసం రాకేష్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ నియోజకవర్గ అభివృద్ధికి ఎన్నో సేవలు చేశారని కొనియాడారు. ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ వైపే ఉన్నారని, పుట్ట మధుకర్ తిరిగి ఎమ్మెల్యేగా గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు కామబాబు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవర్నేని రాజేశ్వరరావు, మండల ఉపాధ్యక్షుడు మేడగని సాంబయ్య, నాయకులు మేసం బాపు, కేసారపు రాజయ్య, మల్క రాజేశ్వర రావు, సిద్దుల ఓదెలు, ఆకుల రాజేశం, తిక్క వినయ్, సేనం నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేరాలి

రాష్ట్ర అవతరణ వేడుకల్లో ఎమ్మెల్యే పాయల్ శంకర్



ఆదిలాబాద్, జూన్ 2:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధన కోసం సుమారు 1200 మంది అమరవీరులు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. వారి బలిదానాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. తెలంగాణ బిల్లుకు పార్లమెంట్‌లో మాజీ కేంద్ర మంత్రి సుష్మా స్వరాజ్ సంపూర్ణ మద్దతు తెలపడంతో పాటు బిల్లు ఆమోదానికి భారతీయ జనతా పార్టీ కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు ఒక పార్టీ, గత రెండేళ్లుగా మరో పార్టీ పాలనలో కొనసాగుతున్నప్పటికీ ఉద్యమ లక్ష్యాలు పూర్తిస్థాయిలో నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మగౌరవం, ఉపాధి అవకాశాలు, నీళ్లు, నిధులు, నియామకాల కోసం జరిగిన తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు ఇప్పటికీ అమలుకాలేదన్నారు. ప్రజలు ఆశించిన ఫలితాలు అందకపోవడంతో నిరాశకు గురవుతున్నారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మంథని మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పోడ్నాల శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మంథని పట్టణ అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి, జూన్ - 02 (వుదయం ప్రతినిధి)

సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పెద్దపల్లి పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ఆయన అమరవీరుల స్తూపానికి నివాళులర్పించి అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుకవాతు నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉన్న తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి ఒక ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు, 2047 నాటికి మూడు ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు.రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున జీవిత బీమా రక్షణ కల్పించే "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా" పథకాన్ని జూన్ 2 నుంచి అమలు చేస్తున్నామని తెలిపారు. కుటుంబ పోషకుడు మరణించిన సందర్భంలో కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు పరిశుభ్రత, ఆరోగ్యం, విద్య, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువజనాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యారంగంలో ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు నూతనంగా అల్పాహార పథకాన్ని ప్రారంభిస్తున్నామని



తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించామని చెప్పారు. జిల్లా లోని 547 పాఠశాలల ద్వారా సుమారు 37 వేల మంది విద్యార్థులకు విద్య అందుతోందని, ఎఫ్.ఆర్.ఎస్ విధానం లో 96 శాతం హాజరు నమోదవుతోందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా రూ.17 కోట్లతో మౌలిక వసతు లు కల్పించామని, రూ.66 లక్షలతో భవిత కేంద్రాలను అభివృద్ధి చేశామని, పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన 16 పాఠశాలలను ఆధునికీకరిస్తున్నామని తెలిపారు. అభయహస్తం కార్యక్రమం కింద జిల్లాలో 9,823 కొత్త తెల్ల రేషన్ కార్డులు జారీచేయడంతో పాటు 8,978 మంది కొత్త సభ్యులను పాత కార్డుల్లో చేర్చామని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో 1,18,953 మంది లబ్ధిదారులకు 4,73,691 గ్యాస్ సిలిండర్లను రూ.14.03 కోట్ల సబ్సిడీతో రూ.500కే అందించామని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా జిల్లాలో మహిళలు రూ.193.35 కోట్ల మేర ఆదా చేసుకున్నారని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో జిల్లాకు మంజూరైన 6,451 ఇళ్ల నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయని, లబ్ధిదారుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.126 కోట్లు జమ చేశామని తెలిపారు. రెండో విడతలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 2 వేల చొప్పున మొత్తం 6 వేల ఇందిరమ్మ ఇళ్ల మంజూ రుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగిస్తున్న 1,39,760 కుటుంబాలకు రూ.135.92 కోట్ల సబ్సిడీతో ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలి పారు. మహిళా శక్తి మిషన్ కింద జిల్లా లోని 6,851 స్వయం సహాయక సంఘా లకు రూ.454.66 కోట్ల బ్యాంక్ లింకేజ్ రుణాలు, 1,642 సంఘాలకు రూ.52.90 కోట్ల స్త్రీనిధి రుణాలు అందించామని చెప్పారు. 8,909 సంఘాలకు రూ.18.03 కోట్ల వడ్డీ రాయితీ విడుదలచేశామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా 15 అద్దె ఆర్టీసీ బస్సులు, ఒక మెగా వాట్ సోలార్ ప్లాంట్, ఒక పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలో 5,668 మహిళా ఎంటర్‌ప్రైజ్‌లు స్థాపించబడ్డాయని పేర్కొన్నారు. రంగంపల్లి వీ-హబ్ కేంద్రం ద్వారా 376 మందికి శిక్షణ అందించామని తెలిపారు.2025-26 ఆర్థిక సంవత్సరంలో 93,659 మంది లబ్ధిదారులకు రూ.252.22 కోట్ల చేయూత పింఛన్లు అందించామని తెలి పారు. నరేగా కింద రూ.18.21 కోట్ల వ్యయంతో 30,659 కుటుంబాలకు ఉపాధి కల్పించామని చెప్పారు. వ్యవసా య యాంత్రీకరణ పథకం కింద 456 మంది రైతులకు రూ.1.92 కోట్ల సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు పంపిణీ చేశామని తెలి పారు. రైతు భరోసా కింద 1,54,598 మంది రైతులకు రూ.114.04 కోట్ల నిధులు జమ చేశామని చెప్పారు. 50 శాతం సబ్సిడీపై 6,900 క్వింటాళ్ల పచ్చి రొట్టె విత్తనాలు పంపిణీ చేశామని తెలి పారు.రైతు బీమా కింద గతరెండు సంవత్సరాల్లో మరణించిన 1,002 మంది రైతు కుటుంబాలకు రూ.44.85 కోట్ల పరిహారం అందించామని పేర్కొన్నారు.

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



కరీంనగర్ జూన్ 02(వుదయం ప్రతినిధి):

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో మంగళవారం నాడు 13వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగానిర్వహించారు. అదేవిధంగా, కమిషనరేట్ పరిపాలన కార్యాల యం వద్ద అడిషనల్ డీసీపీ (అడ్మిన్) శ్రీ వెంకటరమణ జాతీయ జెండాను ఎగురవేశారు.పతాకావిష్కరణ అనంతరం పోలీస్ కమిషనర్ మరియు ఉన్నతాధికారులు సిబ్బందికి, అధికారులకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లను పంపిణీ చేశారు.శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి ఈ సందర్భంగా రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమర వీరులను స్మరించుకుంటూ, ప్రజల రక్షణలో కరీంనగర్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలియజేసారు.ఈ వేడుకల్లో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, పలువురు పోలీసు ఉన్నతాధికారులు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, మినిస్టీరియల్ విభాగం అధికారులు, ఆర్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వంతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

మంథని పట్టణ రూపురేఖలు మార్చేందుకు కృషి: మున్సిపల్ చైర్మన్ పోడ్నాల శ్రీనివాస్

మంథని, జూన్ 2: (వుదయం ప్రతినిధి)



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, తెలంగాణ నవనిర్మాణం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని మంథని మున్సిపల్ చైర్మన్ పోడ్నాల శ్రీనివాస్ పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మంథని మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పోడ్నాల శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మంథని పట్టణ అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. వ చ్చే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాటికి మంథని పట్టణ రూపురేఖలను మరింతగా మార్చి అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్, పాలకవర్గ సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, మద్దికట్ల స్రవంతి,జంభోజు శ్రీమతి,లైశెట్టి రజిత, మారుపాక నిహారిక, వేముల లక్ష్మి, ఎల్లంకి వంశీధర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, టీజీఈఆర్సీ సలహాదారు శశిభూషణ్ కాచే, ఆర్టీఐ సభ్యుడు మంథని సురేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు మూల సరోజన పురుషోత్తం రెడ్డి, మాజీ ఎంపీపీ కొండ శంకర్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్లి రమ, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్, నాయకులు గోటికార్ కిషన్ జి, మంథని సత్యం, చొప్పకట్ల హనుమంతరావు, రమేష్ బాబు, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ఆరేళ్లి కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ముఖ్య అతిథిగా రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రి మహ్మద్ అజహారుద్దీన్

జగిత్యాల జూన్ 02 (వుదయం ప్రతినిధి)



జగిత్యాల కలెక్టరేట్ లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రి మహ్మద్ అజహారుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించారు కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రి మహ్మద్ అజహారుద్దీన్ జిల్లా ప్రగతి సందేశం అందించారు ప్రియమైన సోదర సోదరీమణులారా! తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు విచ్చేసిన జిల్లా ప్రజలకు ప్రజా ప్రతినిధులకు అధికారులకు పాత్రికేయసహోదరులకు విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు ఈ రోజు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో వైభవంగా జరుపుకుంటున్న జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలో ప్రపంచ స్థాయిలోనూ అగ్రస్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్-2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది 2047 నాటికి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్పం మాది ఈ సంకల్పానికి దార్శనిక పత్రమే 'తెలంగాణ రైజింగ్ 2047 ప్రతి పౌరుడికి సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయం అందించడమే పరిపాలన లక్ష్యం అని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన అడుగుజాడల్లోనే నడుస్తూ రాష్ట్రంలో ప్రజా పాలన సాగిస్తున్నాం ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి సాధించడానికి ప్రజలను భాగస్వాములుగా చేస్తూ ముందుకు సాగడానికి అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని క్యూర్ ప్యూర్ రేర్ అనే మూడు ప్రధాన ప్రాంతాలుగా గుర్తించాం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం...ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింతగా చేరువ చేయాలనే సంకల్పంతో 6 మార్చి 2026 నుంచి 12 జూన్ 2026 వరకు చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం జగిత్యాల జిల్లాలో విజయవంతంగా జరుగుతోంది.గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు...పరిశుభ్రత పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్ ఆరోగ్యం రోడ్డు సేఫ్టీ (ఆరైవ్ అలైవ్) స ంక్షేమ ం పిల్లల భద్రత డ్రగ్స్ కు నో రైతు సంక్షేమం విద్య యువత క్రీడలుమహిళలు పర్యావరణం వంటి పది అంశాలతో కూడిన ఈ కార్యక్రమాలను అందరి భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహిస్తున్నాము మహిళా ఆర్థిక సాధికారత...రాష్ట్రంలో వచ్చే ఐదేళ్లలో లక్ష కోట్ల బ్యాంకు బుణాలను వడ్డీ లేకుండా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుంది జిల్లాలో ఇప్పటి వరకు 783 కోట్ల 70 లక్షల వడ్డీ లేని రుణాలను అందించడం జరిగింది.వడ్డీ మాఫీ కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి 793 కోట్ల 74 లక్షల వడ్డీ మాఫీ నిధులను అందించడం జరిగింది.

సీడీపీవోగా మానస బాధ్యతల స్వీకరణ

లక్షెట్టిపేట్, జూన్ 2 (వుదయం న్యూస్):



ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీవోగా మానస మంగళవారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ సీడీపీవోగా పని చేసిన రేష్మ బదిలీపై వెళ్లారు.దీంతో ఆమె స్థానంలో నిర్మల్ సీడీపీవోగా విధులు నిర్వహించిన మానస లక్షెట్టిపేట్ ఐసిడిఎస్ సీడీపీవోగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. బాధ్యతలు చేపట్టిన సీడీపీవోకు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

అమరవీరుల పోరాటం, ఆత్మత్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం

సాధ్యమైందిజిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి, జూన్ 2 (వుదయం ప్రతినిధి):



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కామారెడ్డి జిల్లా క్యాంపు కార్యాలయం, జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం అవతరించి 12 వసంతాలు పూర్తి చేసుకొని, నవశకానికి నాంది పలుకుతూ 13వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో అమరులు చేసిన ఆత్మ బలిదానాలు, మహనీయుల త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి ఆశయ సాధనలో భాగంగా రాష్ట్ర అభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. తెలంగాణ బిడ్డలుగా రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.జిల్లా పోలీసు శాఖ తరపున కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల ద్వారా వివిధ రకాల ఆన్‌లైన్ మోసాలు, పోక్సో చట్టం కింద నమోదవుతున్న నేరాలు, మహిళలు, చిన్నారుల భద్రతకు సంబంధించిన అంశాలపై ప్రజలను నిరంతరం అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు.

కలెక్టరేట్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం



నిర్మల్ జిల్లా 2 జూన్ 2026 (వుదయం ప్రతినిధి)

కలెక్టరేట్లో మంగళవారం ఉదయం 13వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ప్రభుత్వ విప్ వేముల వీరేశం ముఖ్యఅ తిథిగా హాజరయ్యారు. ముందుగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. తర్వాత జాతీయ జెండాను ఎగురవేశారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేడుకలలో భాగంగా, ప్రభుత్వవిప్ జిల్లా ప్రగతికి సంబంధించిన సందేశాన్ని శాఖల వారీగా చదివి వినిపించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా నిర్మల్ జిల్లా అద్భుత ప్రగతి సాధిస్తుందని వివరించారు. పేదలకు ఎన్నో రకాల పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. జిల్లా మరింత అభివృద్ధి సాధించేలా అధికారులు కృషి చేయాలని అన్నారు. మహిళా సంఘాలకు మంజూరైన 74 కోట్ల 93 లక్షల రూపాయల చెక్కును, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ కమిషన్ కు సంబంధించి 3 కోట్ల 94 లక్షల 91 వేల 512 రూపాయల చెక్కును అందించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ వేడుకల్లో భాగంగా పలువురు విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. వేడుకల అనంతరం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ రాష్ట్రావతరణ వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఏఎస్పీలు సాయికిరణ్, ఉపేంద్ర రెడ్డి, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, జిల్లా ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలి. కలెక్టర్



నిజామాబాద్, జూన్ 02 :

ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఈ నెల 4, 6, 8, 10వ తేదీలలో జిల్లా వ్యాప్తంగా గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు గ్రామ, వార్డు సభల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తో కలిసి నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ ఇలా త్రిపాఠి,సంబంధిత శాఖల జిల్లా అధికారులు వీ.సీలో పాల్గొన్నారు. సభలను విజయవంతం చేసేందుకు అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియకు సహకరించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రస్తుతం నిర్వహిస్తున్న పర్యావరణ వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం విజయవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వీసీ అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై కీలక సూచనలు చేశారు. గ్రామ, వార్డు సభలలో ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులతో పాటు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా కృషి చేయాలని అన్నారు. సభల నిర్వహణకు నిర్దిష్ట షెడ్యూల్ తయారు చేసి, తదనుగుణంగా ముందుకెళ్లాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఎంఏఓలను నోడల్ అధికారులుగా నియమించి నిర్దేశిత తేదీలలో ఆయా గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్ ఆర్మూర్ భీమ్‌గల్ మున్సిపల్ పట్టణాలలో వార్డుల వారీగా సభలను ఏర్పాటు చేసి, ప్రభుత్వం నిర్దేశించిన అంశాలపై చర్చించాలని అన్నారు. ఈ సభల్లో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్,

మహబూబ్‌నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలి



జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల

జూన్ 02 (వుదయం)

జూన్ 4, 6, 8, 10వ తేదీల్లో జిల్లా వ్యాప్తంగా గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.మంగళవారం హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పలు శాఖల ఉన్నతాధికారు లతో కలిసి గ్రామ, వార్డు సభల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సివిస్ మాట్లాడుతూ సభలను విజయవంతం చేసేందుకు సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ జాబితా సమగ్ర సవరణ ప్రక్రియకు ప్రజలు సహకరించేలా అవగాహన కలిగించాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా ప్రస్తుతం నిర్వహిస్తున్న పర్యావరణ వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం విజయవంతం చేయాలని సూచించారు. గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత శాఖల అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ గ్రామ, వార్డు సభల్లో మహిళా సంఘాల సభ్యులతో పాటు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా కృషి చేస్తామన్నారు. విసి అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ సభల నిర్వహణకు షెడ్యూల్ తయారు చేసి దాని ప్రకారం ముందుకెళ్లాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఎంఏఓ లను నోడల్ అధికారులుగా నియమించి నిర్దేశిత రోజుల్లో ఆయా గ్రామపంచాయతీలలో గ్రామసభలను నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీల లోనూ వార్డుల వారీగా కౌన్సిలర్లను సభలకు ఆహ్వానించి ప్రభుత్వం సూచించిన అంశాలపై చర్చించాలన్నారు. రెండు వార్డులకు కలిపి ఒకచోట సభను నిర్వహించేలా షెడ్యూల్ రూపొందించాలని పేర్కొన్నారు. ఈ సభల్లో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, వర్షపు నీరు హార్వెస్టింగ్, తదితర అంశాలపై అవగాహన కలిగించాలన్నారు. గ్రామ సభల్లోనూ రైతులకు ఆయిల్ ఫామ్, హార్టికల్చర్, ఫార్మర్ రిజిస్ట్రీ, నానో యూరియా, తదితర అంశాలపై పిపిటి ద్వారా తెలియజేయాలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలోనూ కరెంటు షాక్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇతర అంశాల గురించి ఈ సభల్లో అవగాహన కల్పించాలన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేసి సభలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, డిఆర్డిఓ ముషాహిదా బేగం, డీఎపో వీరప్ప, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సుహిత, మత్స్య శాఖ అధికారి షకీలా భాను, డిపిఓ శ్రీకాంత్, సిపిఓ పాపయ్య, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

క్రియాశీల తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి

ప్రభుత్వ ఫలాలు అందజేయాలి..... శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు కు వినతిపత్రం అందజేసిన ఉద్యమకారులు.



వికారాబాద్ జూన్ 2 (వుదయం బ్యూరో)

తెలంగాణ ఉద్యమంలో తమ జీవితాలను పణంగా పెట్టి ఉద్యమమే ఉద్యోగంగా పనిచేసిన ఉద్యమకారులు అందరినీ గుర్తించి ప్రభుత్వ ఫలాలు వారికి అందజేసేలా చూడాలని తెలంగాణ ఐక్య కార్యాచరణ కమిటీ(TJAC) పశ్చిమ రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ కే.శ్రీనివాస్ కోరారు. మంగళవారం నాడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భం గా వికారాబాద్ లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించి, అక్కడికి వచ్చిన శాసన సభస్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు తోటి ఉద్యమకారులతో కలిసి వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన వారికి ప్రభుత్వ ఫలాలు అందజేసే ఉద్దేశంతో ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు అధ్యక్షతన కమిటీ వేసి ప్రక్రియను మొదలుపెట్టి నందుకు జిల్లా ఉద్యమకారుల తరపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.కమిటీ సభ్యులు ఉద్యమకారులను గుర్తించి పరిమిత కాల వ్యవధిలో ప్రభుత్వానికి జాబితాలు అందజేయాలని,ప్రభుత్వం వీలైనంత త్వరగా ప్రభుత్వ ఫలాలు ఉద్యమకారుల కు అందేలా చూడాలని కోరారు. ఉద్యమకారులను గుర్తించే క్రమంలో అమరవీరుల కుటుంబాలను ,జైలుకు వెళ్లిన వారిని,రాష్ట్ర రైల్వే పోలీసు కేసులు నమోదైన వారిని, ఉద్యమంలో కాళ్లు, చేతులు విరిగిన వారిని,అదేవిధంగా ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన వారిలో ఉద్యమ బాధ్యులు, మేధావులు, అధ్యాపకులు,న్యాయవాదులు,విద్యార్థులు,కళాకారులు,రచయితలు,జర్నలిస్టులు,ఆర్టీసి సింగరేణి కార్మికులు,ఉద్యోగులు ఉన్నారని,వీరందరినీ గుర్తించి న్యాయం చేయాలని వారు వినతిపత్రంలో కోరారు. ఉద్యమకారులను గుర్తించి వీరందరికీ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 250 గజాల ప్లాటు,ఫించన్,గుర్తింపు కార్డు, ఉచిత విద్యా, వైద్య సౌకర్యాలు, ఆర్టీసి రైల్వే లలో ఉచిత ప్రయాణ సౌకర్యం లాంటి ఫలాలు,రాజకీయంగా పదవుల లో ప్రాధాన్యత ఉండేలా చూడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు రాష్ట్ర బిసి కమీషన్ మాజీ సభ్యులు శుభ ప్రధ పటేల్,జేఏసీ నాయకులు సి.రమేష్ కుమార్, ఎర్రవల్లి జాఫర్, నర్సింలు,జిల్లా పరిషత్తు మాజీ వైస్ చైర్మన్ విజయ కుమార్,ఎమ్.సురేష్, శివప్రసాద్,రవిశంకర్,కృష్ణారెడ్డి,దేవాదాస్,శివకుమార్ రెడ్డి ,కృష్ణయ్య,సుభాస్,కిషోర్ ,తిరుపతి రెడ్డి,బాలరాజు,మారుతి,అబ్దుల్ సమద్ దత్తు, తదితరులు పాల్గొన్నారు.

గీతంలో వేసవి క్రీడా శిబిరం ప్రారంభం



ఉత్సాహంగా పాల్గొంటున్న అధ్యాపకులు, సిబ్బంది పిల్లలు - క్యాంపస్ లైఫ్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో నిర్వహణ

పటాన్చెరు (వుదయం):

ఉద్యోగుల సంపూర్ణ అభివృద్ధి,శ్రేయస్సు పట్ల తన నిబద్ధతలో భాగంగా, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు లోని క్యాంపస్ లైఫ్ డైరెక్టరేట్, అధ్యాపకులు, సిబ్బంది పిల్లల కోసం వేసవి క్రీడా శిబిరాన్ని ప్రారంభించింది. వేసవి సెలవులలో వారికి క్రమబద్ధమైన క్రీడా శిక్షణను అందించడమే లక్ష్యంగా దీనిని ఆరు నుంచి 15 సంవత్సరాల వయస్సు గల పిల్లల కోసం రూపొందించారు.ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన క్యాంపస్ కోచ్ ల మార్గదర్శనంలో టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్, ఫుట్ బాల్, క్రికెట్ లో శిక్షణను అందిస్తున్నారు. క్రమం తప్పని శిక్షణా తరగతుల ద్వారా, ఇందులో పాల్గొనేవారు జట్టు స్ఫూర్తి, క్రమశిక్షణ, పట్టుదల, క్రీడాస్ఫూర్తి వంటి విలువలను అలవరచుకుంటూ, ప్రాథమిక క్రీడా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశాన్ని పొందుతారు.శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందించడం ద్వారా యువ మనస్సులను తీర్చిదిద్దడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయి. చిన్న వయస్సులోనే పిల్లలకు క్రీడలను పరిచయం చేయడం ద్వారా, గీతం హైదరాబాద్ ప్రాథమిక స్థాయిలో ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించడానికి, క్రమశిక్షణను అలవర్చడానికి ప్రయత్నిస్తోంది.క్యాంపస్ లైఫ్ డైరెక్టరేట్ నేతృత్వంలోని ఈ చొరవ, చైతన్యవంతమైన, సమ్మిళిత క్యాంపస్ పర్యావరణ వ్యవస్థను సృష్టించడంపై గీతం యొక్క నిరంతర దృష్టిని ప్రతిబింబిస్తుంది. ఉద్యోగులకు, వారి కుటుంబాలకు అర్థవంతమైన భాగస్వామ్య అవకాశాలను కల్పించడం ద్వారా 'గొప్ప ప్రదేశంలో తాము పనిచేస్తున్నాం' అనే సంస్కృతిని పెంపొందించాలనే సంస్థ యొక్క విస్తృత మానవ వనరుల దార్శనికతకు అనుగుణంగా దీనిని రూపొందించారు.ఈ కార్యక్రమం గురించి క్యాంపస్ లైఫ్ డైరెక్టరేట్ అధికారులు మాట్లాడుతూ, ఈ శిబిరం కేవలం క్రీడా శిక్షణకు మాత్రమే పరిమితం కాదని, ఇది చిరస్మరణీయ అనుభవాలకు వేదికగా నిలవడం, చురుకైన జీవనశైలిని ప్రోత్సహించడం, గీతం కుటుంబాల మధ్య సామూహిక భావనను బలోపేతం చేయడం వంటి వాటికి సంబంధించిన దని వివరించారు.తరగతి గదులు, కార్యాలయాలకు అతీతంగా అభ్యసనం, అభివృద్ధి విస్తరించి, వ్యక్తులు, కుటుంబాల సంపూర్ణ ఎదుగుదలకు, శ్రేయస్సుకు దోహదపడతాయన్న గీతం హైదరాబాద్ నమ్మకాన్ని ఈ వేసవి క్రీడా శిబిరం మరింత బలపరుస్తోంది.

మూస ధోరణి వీడండి.. ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోండి!

అధికారులకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఆదేశం కలెక్టర్, సీపీలతో కలిసి జిల్లా అధికారుల సమీక్షా సమావేశం వర్షా కాల ప్రణాళికలు, సన్నవరి సాగు, వన మహోత్సవంపై ప్రత్యేక ఫోకస్



సిద్దిపేట, జూన్ 02 (వుదయం బ్యూరో)

అధికారులు తాము చేసే పనిలో మూస ధోరణిని వీడి, ప్రత్యేక గుర్తింపు వచ్చేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. మంగళవారం సిద్దిపేట సమగ్ర జిల్లా కార్యాలయాల సముదాయం లోని స్టేట్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాల్‌తో కలిసి ఆయన జిల్లా అధికారులతో సాధారణ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, పేద ప్రజల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటిని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి అర్హులకు అందించాల్సిన పూర్తి బాధ్యత అధికారులపైనే ఉందని స్పష్టం చేశారు. వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో వన మహోత్సవం కార్యక్రమం ద్వారా పెద్ద ఎత్తున మొక్కలు నాటి, పచ్చదనాన్ని పెంపొందించేలా పక్కా ప్రణాళికతో చర్యలు తీసుకోవాలి. సాంప్రదాయ పంటలకు భిన్నంగా రైతులు పప్పు దినుసులు, నూనె గింజలు, ఇతర వాణిజ్య (కమర్షియల్) పంటలు పండించేలా వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా గ్రామాల్లో చైతన్యం తేవాలి. ఇందుకోసం విత్తన సరఫరాదారులతో ముందస్తుగా సంప్రదింపులు జరపాలి. జిల్లాకు ఏడాదికి 1.50 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం అవసరం కాగా, ప్రస్తుతం 50 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే పండుతోంది. మిగిలిన 1 లక్ష మెట్రిక్ టన్నుల కొరతను అధిగమించడానికి రైతులను సన్న రకం వరి సాగువైపు మళ్లించాలి. వారికి అవసరమైన సన్న రకం వరి విత్తనాలను సకాలంలో సరఫరా చేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని పేద ప్రజలకు వివరించి, 'బడిబాట' ద్వారా ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ (నమోదు) పెంచాలి. ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేస్తూ రైతు పంట భూముల్లో ఇంకుడు గుంతల నిర్మాణాలను పెద్ద ఎత్తున చేపట్టాలి. జిల్లాలోని కొత్త మండలాల్లో ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు తక్షణమే ప్రతిపాదనలు పంపాలి. అలాగే ఎక్కడా తాగునీటి సరఫరాకు ఇబ్బంది కలగకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలి. జిల్లాలో ఎలాంటి ప్రభుత్వ వేడుకలు, అధికారిక కార్యక్రమాలు నిర్వహించినా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పకుండా హాజరై, సమన్వయంతో వాటిని విజయవంతం చేయాలి అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ కిరణ్, జిల్లా అటవీ శాఖ అధికారి, ఆర్డీవోలు, అదనపు డీసీపీ, ఏసీపీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

మెదక్ జిల్లా వుదయం ప్రతినిధి



నిజాంపేట మండల వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదిక వద్ద వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి,తాహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్,గ్రామపంచాయతీ వద్ద గ్రామ సర్పంచ్ చలిమేటి నరేందర్,ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో రాజిరెడ్డి, విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం వద్ద విద్యుత్ ఏఈ గణేష్,ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల ఫలితం పల్లే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ, ఆర్ఐ ప్రీతి,ఎంపీఓ రజినీకాంత్ రెడ్డి, వెటర్నరీ డాక్టర్ సుధాకర్ దేశముఖ్,కార్యదర్శి సరిత దేవి,వార్డు సభ్యులునాయిని లక్ష్మణ్, సంధ్య, తాడం లత,నగేష్,బండారి ఎల్లం,దుర్గయ్య,మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ద రాములు,నసీరుద్దీన్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొమ్మాట బాబు,వై. వెంకటేశం, రాజగోపాల్,అంజిరెడ్డి, బొమ్మెన శ్రీనివాస్,సిద్ద గౌడ్, మహేష్,సుధాకర్,బిఆర్ ఎస్ నాయకులు బిఆర్ఎస్వి అధ్యక్షులు రంజిత్ గౌడ్, యూత్ అధ్యక్షులు మాపురంరాజు,అబ్దుల్ అజీజ్, బిజ్జా సంపత్, రాములు గౌడ్,పున్న వెంకటస్వామి,వెంకటేశం, మల్లేశం, సదాశివలింగం,బండారి తిరుమల్,
తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

మహబూబ్ నగర్ జూన్02

(వుదయం ప్రతినిధి)

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్) లోమంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక,పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కలెక్టరేట్ కార్యాలయం లో పోలీసుల గౌరవ వందనం స్వీకరించి తెలంగాణ తల్లి విగ్రహానికి పుష్పాబి వందన చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. ఈ వేడుకల్లోదేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, జడ్పర్ల ఎమ్మెల్యే జె.అనిరుధ్ రెడ్డి, కలెక్టర్ కుష్బూ గుప్తా, ఎస్.పి.డి జానకి, డి.ఎఫ్.ఓ శివ్ ఆశిష్‌సింగ్,మేయర్ జి.మమత,డిప్యూట్ మేయర్ సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,అదనపు కలెక్టర్లు మధుసూదన్ నాయక్,జె.ఎల్.బి హరిప్రియ,డి.ఆర్.ఓ నిర్మల,వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు.
ప్రజా పాలన,అభివృద్ధి కార్యక్రమాలపై వివిధ శాఖలచే స్టాల్ ల ఏర్పాటుముఖ్య అతిథి మంత్రి జూపల్లి కృష్ణా రావు తో కలిసి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా,ఎమ్మెల్యేలు జి.మధుసూదన్ రెడ్డి,జె.అనిరుధ్ రెడ్డి,మేయర్ జి.మమత ఇతర అధికారులు స్టాళ్లను సందర్శించారు.జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో స్టాళ్లను ప్రదర్శించారు.జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయం చే ప్రజా పాలన స్టాల్, వైద్యారోగ్య శాఖ, వ్యవసాయ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ,పోలీస్ శాఖ చే సైబర్ సెక్యూరిటీ పై స్టాళ్లను ఏర్పాటు చేశారు.ఇందు లో ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయం చే ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు.... విద్యార్థి నీలచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వల్లూరు విద్యార్థినులకు మొదటి బహుమతి 25 వేల రూ.లు,జవహర్ బాలభవన్ చిన్నారులకు రెండవ బహుమతి 15 వేల రూ.లు,నాట్యం అకాడమీ విద్యార్థినులకు మూడవ బహుమతి 10 వేల రూ.లు,యోగా ప్రదర్శించిన 5 వేల రూ.లు నగదు బహుమతులను మంత్రి జూపల్లి అంద చేశారు.పాలమూరు,గండీడ్ మండల మహిళా సమాఖ్య లకు 5 ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్ లు నెలకొల్పుటకు 2 కోట్ల 46 లక్షల 17 వేల 525 రూ.లు చెక్కును మంత్రి అంద చేశారు.

సిద్దు యాదవ్‌కు జాతీయ కార్యదర్శి బాధ్యతలు



హైదరాబాద్ :

జూన్ 02;(వుదయం)

నేషనల్ బీసీ వెల్ఫేర్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా హైదరాబాద్ సైదాబాద్‌కు చెందిన పోలే బోయిన సిద్దు యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాజ్యసభ సభ్యులు, సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య బీసీ భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం డాక్టర్ ర్యాగ అరుణ్ సమక్షంలో పలువురు బీసీ నాయకులు, కార్యకర్తలు, సామాజిక సంస్థలప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.రాష్ట్రంలోని బీసీల సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ సంఘటితంగాపోరాటం చేయాలని పిలుపునిచ్చారు.బీసీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రానున్న ఎన్నికల్లో బీసీ లఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. బీసీల హక్కుల సాధనకోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. పోలే బోయిన సిద్దు యా దవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతనుఅప్పగించిన ఆర్.కృష్ణయ్యకు కతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికిసహకరించిన డాక్టర్ అరుణ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీసీ లసంక్షేమం,విద్య,ఉపాధి,సామాజిక న్యాయం అంశాల్లో కట్టుబాటుతో పనిచేస్తానని హామీనిచ్చారు. బీసీ సమాజం అభ్యున్నతికి రాష్ట్రవ్యాప్తంగా బలో పేతమైన కార్యాచరణను చేపట్టి, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకుబీసీల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. ఈ నియామకం బీసీనాయకత్వాన్ని మరింత బలపరుస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నీల వెంకటేష్, రాజేందర్, ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు

కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ని సన్మానించిన ఎమ్మెల్యే



వెల్దండ జూన్ 2 (వు దయం)

మండల కేంద్రానికి చెందిన బాదేపల్లి మల్లయ్య ముదిరాజ్ ని టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గా మరియు కాంగ్రెస్ పార్టీ టౌన్ ఉప అధ్యక్షులు గా గుద్దటి కిష్టల్ ని నియమించిన సందర్భంగా ఎమ్మెల్యే ఆయనని సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు అందించేందుకు కృషి చేయాలని అన్నారు. మల్లయ్య ముదిరాజ్ మాట్లాడుతూ నన్ను నమ్మి ఈ పదవిని ఇచ్చిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు యెన్నం భూపతి రెడ్డి, గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్యగౌడ్, కిషన్ సెల్ పర్వత్ రెడ్డి మార్కెట్ చైర్మన్ వావిళ్ళ ఉమా సంజీవ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరికిషన్, గ్రామ ఉప సర్పంచ్ ఎర్ర శ్రీను కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవ పోస్టర్ల ఆవిష్కరణ



సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాల వినియోగం – వ్యర్థాల వేర్వేరు సేకరణపై ప్రజల్లో అవగాహన పెరగాలి: అదనపు కలెక్టర్లు సంగీత, పాండు

సంగారెడ్డి, జూన్ 2:-వుదయం.

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాల వినియోగం, ఘన వ్యర్థాల వేర్వేరు సేకరణ (సెగ్రిగేషన్)పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రూపొందించిన పోస్టర్లను జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు టి.ఎల్. సంగీత, పాండు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, వస్త్ర సంచులు, కాగితం సంచులు వంటి పర్యావరణ హిత ప్రత్యామ్నాయాలను వినియోగించాలని సూచించారు. ఇంటి వద్దనే తడి, పొడి వ్యర్థాలను వేర్వేరుగా సేకరించడం ద్వారా వ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా జరుగుతుందని, పరిశుభ్రమైన పరిసరాల నిర్మాణానికి ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణపై ప్రతి కుటుంబం అవగాహన పెంచుకుని ఆచరణలో పెట్టాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఈఈ ఎన్. విజయలక్ష్మి,కలెక్టరేట్ ఏఓ పాల్గొన్నారు.

సీపీఆర్ అంబాసిడర్‌గా మారండి – ఒక ప్రాణాన్ని కాపాడండి

హైదరాబాద్,



ప్రీమేసనరీకి చెందిన నగరంలోని ప్రాథమిక యూనిట్ లాడ్జ్ కీస్ నెం. 297, జీవీకే (గ్రీన్ హెల్త్ సర్వీసెస్ (మాజీ జీవీకే ఈఎంఆర్ఐ) సహకారంతో జూన్ 6, 2026న మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు గోషామహల్ బరాదరీ మానోనిక్ భవనంలో సీపీఆర్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనుంది.ఈ కార్యక్రమం "బీ ఎ సీపీఆర్ అంబాసిడర్" అనే సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా నిర్వహించబడుతోంది. దీని లక్ష్యం 1,000 మంది సాధారణ పౌరులకు ప్రాణాలను కాపాడగలిగే కార్డియో పల్మనరీ రీసుసిటేషన్ (CPR) నైపుణ్యాన్ని అందించడం.గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు లేదా శ్వాస ఆగిపోయినప్పుడు ఇచ్చే అత్యవసర ప్రథమ చికిత్సే సీపీఆర్. వైద్య సహాయం చేరుకునే ముందు ఉండే "గోల్డెన్ మినిట్స్"లో సీపీఆర్ అందించడం ద్వారా బాధితుడి ప్రాణాలను కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి. గత ఒకటిన్నర సంవత్సర కాలంలో లాడ్జ్ కీస్ ఆధ్వర్యంలో ఇప్పటికే 758 మందికి ఉచితంగా సీపీఆర్ శిక్షణ అందించబడింది. 1,000 మంది సీపీఆర్ అంబాసిడర్ల లక్ష్యానికి చేరుకోవడానికి ప్రస్తుతం మరో 242 మంది మాత్రమే అవసరం. అదనంగా, అవగాహన సదస్సుల ద్వారా 1,400 మందికిపైగా ప్రజలను చేరుకోగా, భవిష్యత్తులో 10,000 మందికి పైగా ప్రజలకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో సంస్థ ముందుకు సాగుతోంది.జూన్ 6న నిర్వహించే కార్యక్రమంలో జీవీకే గ్రీన్ స్పందించాలో ఆత్మవిశ్వాసంతో నేర్చుకుంటారు.సీపీఆర్‌తో పాటు ఏఈడీ (AED - Automated External ఆటో మరియు క్యాబ్ డ్రైవర్లు, వీధి వ్యాపారులు, గృహ సహాయకులు, హౌస్‌కీపింగ్ సిబ్బంది, విద్యార్థులు వినియోగించుకోవాలని లాడ్జ్ కీస్ కోరుతోంది. యజమానులు, సంస్థలు కూడా తమ వద్ద పనిచేసే ఇలాంటి సిబ్బందిని ఈ ఉచిత శిక్షణకు నామినేట్ చేయాలని విజ్ఞప్తి చేసింది.మొదట నమోదు చేసుకున్న వారికి ప్రాధాన్యత ఆధారంగా గరిష్టంగా 40 మందికి మాత్రమే అవకాశం ఉంటుంది. ముందస్తు నమోదు మరియు ధృవీకరణ తప్పనిసరి.నమోదు కోసం సంప్రదించవలసిన వారు: డి. రామ్‌చంద్రమ్ - 98480 42020; పీ. వీరభద్రుడు - 93910 39047; అరుణ్ సెల్లామ్ - 98491 75197; జి. అశోక్ కుమ

ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం



తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ జూన్ 2 (వుదయం బ్యూరో)

ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయడానికి అంకిత భావంతో జిల్లా అభివృద్ధికి శక్తి వంచన లేకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపునిచ్చారు. తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పోలీసుల గౌరవ వందనాన్నిస్వీకరించి జాతీయ పథకాన్ని ఎగుర వేశారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి రాష్ట్ర శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ...ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండున్నర సంవత్సరాల కాలంలో అనేక ప్రతిష్టాత్మక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందన్నారు. సామాజిక వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు ప్రాధాన్యత ఇస్తూ సమగ్రాభివృద్ధి సాధిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన అన్నారు.సమైక్య రాష్ట్రంలో తెలంగాణ దారుణమైన అణిచివేతకు, దోపిడీకి గురైందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తప్ప తమ తలరాతలు మారవనే వాస్తవాన్ని గ్రహించి, ఉవ్వెత్తున ఉద్యమించి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులందరికి ఈ సందర్భంగా ఆయన ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశం మరియు ప్రపంచ స్థాయిలో అగ్ర స్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాలలో 21 పెట్టీ కేసులు నమోదు చేయడమే కాకుండా, పట్టుబడిన 17 మందికి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి ప్రవర్తనలో మార్పు తెచ్చే ప్రయత్నం చేశారని అలాగే మహిళలు తమ హక్కులు, రక్షణ చట్టాల పట్ల అవగాహన పెంచుకునేలా జిల్లావ్యాప్తంగా 132 అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు.జిల్లాలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ మరియు నిందితులను త్వరగా పట్టుకోవడంలో సీసీ టీవీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని, ప్రజల భాగస్వామ్యంతో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున కెమెరాల ఏర్పాటు ప్రక్రియ సాగుతోందని ఆయన అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు, జూదాన్ని అరికట్టేందుకు, బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వారిపై కేసులు, నకిలీ విత్తనాల విక్రేతలపై స్పురియస్ సీడ్స్ కేసులు నమోదు చేశారని అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు గాను మోటార్ వెహికల్ యాక్ట్ కింద 26 వేల 565 కేసులు మరియు మద్యం మత్తులో వాహనాలు నడిపిన వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి భారీగా జరిమానాలు విధించడం జరిగిందని ఆయన అన్నారు. అవతరణ దినోత్సవ సందర్భంగా వివిధ పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వివిధ శాఖల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగస్తులకు ప్రశంసా పత్రాలను స్పీకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా ఎస్పీ స్నేహమేహర, జిల్లా అదనపు కలెక్టర్ లు ఉమా శంకర్ ప్రసాద్, కె.వెంకటాచారి, తాండూర్, పరిగి శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి, టి.రామ్మోహన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య, వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

భూమి ఉంది... పార్క్ లేదు!

19 ఏళ్లుగా శంకుస్థాపనలు, హామీలకే పరిమితం
గద్వాల చేనేత పార్క్

గద్వాల జూన్ 2 (వుదయం బ్యూరో)



రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన గద్వాల చేనేత కళ నేడు మనుగడ కోసం పోరాడుతున్న వేళ, చేనేత కార్మికుల అభివృద్ధి కోసం ప్రతిష్టాత్మకంగా ప్రతిపాదించిన గద్వాల చేనేత పార్క్ మాత్రం దశాబ్దాలుగా కాగితాలకే పరిమితమైందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భూమి కేటాయింపులు, శంకుస్థాపనలు, ప్రకటనలు వరుసగా జరిగినప్పటికీ నిర్మాణ పనులు మాత్రం ముందుకు సాగకపోవడంతో చేనేత వర్గాల్లో తీవ్ర నిరాశ నెలకొంది. గద్వాల చీరలకు దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా విదేశాల్లోనూ ప్రత్యేక గుర్తింపు ఉంది. తరత రాలుగా చేనేత వృత్తినే జీవనాధారంగా కొనసాగిస్తున్న వేలాది కుటుంబాలకు ఆధునిక సదుపాయాలు, శిక్షణ, మార్కెటింగ్ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2007లో చేనేత పార్క్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. గద్వాల పట్టణానికి సమీపంలోని ఎర్రవల్లి చౌరస్తా వద్ద 47.25 ఎకరాల భూమిని ఇందుకోసం కేటాయించారు. అనంతరం 2008 అక్టోబర్ 5న అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రాథమికంగా ప్రహరీ నిర్మాణం, భూ సరిహద్దుల గుర్తింపు వంటి పనులు చేపట్టినట్లు అధికారిక రికార్డులు అయిన ప్పటికీ ఆ ప్రకటనలు కార్యరూపం దాల్చ లేదు. రూ.52 కోట్ల డీపీఆర్...నిధులు మాత్రం మంజూరు కాలేదు 2022లో సుమారు రూ.52 కోట్ల అంచనా వ్యయంతో డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించినట్లు సమాచారం. తొలి దశలో రూ.21 కోట్ల నిధులు అవసరమని ప్రతిపాదించినప్ప టికీ, మాస్టర్ వీవర్స్ నుంచి 30 శాతం వాటా సమకూర్చాలనే నిబంధన కారణంగా ప్రాజెక్టు అమలు ముందుకు సాగలేదని చేనేత వర్గాలు చెబుతున్నాయి. ఫలితంగా కోట్ల రూపాయల ప్రాజెక్టు మరోసారి ఫైళ్లకే పరిమితమైంది. చేనేతకు ఊతమిచ్చే కేంద్రంగా మారే అవకాశం గద్వాల చేనేత పార్క్ నిర్మాణం పూర్తయితే ఒకే వేదికపై నూలు నిల్వ కేంద్రాలు, రంగుల యూనిట్లు, శిక్షణ కేంద్రాలు, మార్కెటింగ్ సదుపాయాలు, ఆధునిక మగ్గాల వినియోగం వంటి అనేక అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. దీనివల్ల ఉత్పత్తి వ్యయం తగ్గడమే కాకుండా చేనేత ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో మరింత ప్రాధాన్యం లభించే అవకాశం ఉంది. వేలాది మంది చేనేత కార్మికులకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు కూడా ఏర్పడతాయని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలంటున్న కార్మికులు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగ పునరుద్ధరణ పై ప్రత్యేక దృష్టి సారిస్తున్న నేపథ్యంలో, గద్వాల చేనేత పార్క్ నిర్మాణానికి అవసర మైన నిధులను వెంటనే విడుదల చేసి పనులు ప్రారంభించాలని కార్మికులు, చేనేత సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఈ ప్రాజెక్టు అమలైతే గద్వాల చేనేతకు కొత్త ఊపిరి లభించడమే కాకుండా, ఈ ప్రాంత ఆర్థికా భివృద్ధికి కూడా దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.శంకుస్థా పనలతో కాదు... కార్యరూపంతోనే ఫలితంఏళ్ల తరబడి శంకుస్థాపనలు, ప్రకటనలు, హామీలతోనే కొనసాగుతున్న గద్వాల చేనేత పార్క్‌కు ఇకనైనా మోక్షం కల్పించా ల్సిన అవసరం ఉంది.చేనేత కళాకారుల కష్టం, నైపుణ్యానికి తగిన గౌరవం దక్కాలం టే పార్క్ నిర్మాణాన్ని ప్రాధాన్యంగా తీసుకు ని ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలి

ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



వికారాబాద్, జూన్ 02: (వుదయం జిల్లా ప్రతినిధి);

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర గౌరవ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమరుల త్యాగాలను స్మరించుకుంటూ, తెలంగాణ సాధించిన ప్రగతిని, భవిష్యత్తు కార్యాచరణను వివరించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ శ్రీ దీపక్ తివారీ , జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా,ఐపిఎస్ , పరిగి శాసనసభ్యులు శ్రీ రామ్ మోహన్ రెడ్డి , తాండూర్ శాసనసభ్యులు శ్రీ మనోహర్ రెడ్డి , ఇతర ప్రజాప్రతినిధులు మరియు ఉన్నతాధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యం శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న షీ టీమ్స్ (She Teams), బాధితులకు అండగా నిలిచే భరోసా కేంద్రం స్టాల్, ఐటీ విభాగానికి చెందిన ఐటీసీటీ (ITCT) స్టాల్, డీఏఆర్ (DAR) స్టాళ్లతో పాటు క్లూస్ టీమ్ (Clues Team) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అత్యాధునిక ఫోరెన్సిక్ వాహన ప్రదర్శన సందర్శకులను విశేషంగా అలరించాయి. అలాగే పోలీస్ విభాగం ప్రదర్శించిన డాగ్ స్క్వాడ్ షో మరియు డాగ్ హర్డిల్స్ (దాటుడు ప్రదర్శనలు) వీక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. కార్యక్రమ ముగింపులో భాగంగా, జిల్లా పోలీస్ శాఖలో తమ విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 10 మంది ప్రతిభావంతులైన పోలీస్ అధికారులకు గౌరవ స్పీకర్, కలెక్టర్ మరియు ఎస్పీ ఇతర ప్రముఖుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేసి, వారి సేవలను అభినందించారు.

జిల్లా ఉత్తమ టైక్వాండో కోచ్‌గా శ్రీహరి మాస్టర్‌కు ప్రశంసాపత్రం



గద్వాల జూన్ 02 (వుదయం బ్యూరో)

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం లో మంగళవారం ఘనంగా నిర్వహించిన వేడుకల్లో జిల్లా స్థాయి ఉత్తమ టైక్వాండో కోచ్‌గా కరాటే శ్రీహరి మాస్టర్‌ను సత్కరిం చారు.జిల్లాలో టైక్వాండో క్రీడాభివృద్ధికి యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిం చేందుకు, అనేక మంది క్రీడాకారులను జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలకు తీర్చి దిద్దడంలో ఆయన అందించిన విశిష్ట సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా శ్రీహరి మాస్టర్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. క్రీడారంగంలో శ్రీహరి మాస్టర్ నిరంతరం చేస్తున్నకృషి యువతకు ఆదర్శప్రాయమని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు కొనియా డారు. జిల్లా క్రీడా అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలు భవిష్యత్తులో మరింత మంది ప్రతిభావంతు లైన క్రీడాకారులను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయనకు క్రీడాకారులు, శిష్యులు, అభిమానులు, పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసిన

అయిజ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్

అయిజ జూన్ 02 (వుదయం)



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం అయిజ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ సి.ఎం. సురేష్, కమిషనర్ చంద్రశేఖర్ రావు, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల త్యాగాల ఫలితమే ప్రత్యేక రాష్ట్రమని,గత 10ఏళ్లు తెలంగాణ రాష్ట్రము అభివృద్ధి పథంలో కేసీఆర్ నడిపించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనేది ఆరు దశాబ్దాల పాటు సాగిన ప్రజా ఉద్యమాలు, విద్యార్థుల పోరాటాలు, ఉద్యోగుల ఆందోళనలు, వేలాది మంది అమరవీరుల త్యాగాల ఫలితమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల స్వాభిమానాన్ని కాపాడేందుకు ఎన్నో కుటుంబాలు తమ పిల్లలను కోల్పోయాయని, వారి త్యాగాల వల్లే నేడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాకారమైందని అన్నారు.స్థానిక సంస్థలకు మరింత నిధులు అందించడం,అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగడం అవసరమని పేర్కొన్నారు. తెలంగాణ అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కె. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. తెలంగాణ సాధనకు ప్రతీకగా నిలిచిన తెలంగాణ ఉద్యమకారుల ఆశయాలు స్మరించుకుంటూ తెలంగాణ ఉద్యమ వీరులను గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని బలంగా వినిపిస్తూ, ప్రజలను ఏకం చేస్తూ, ఉద్యమాన్ని విజయవంతంగా కె సి ఆర్ ముందుకు నడిపించారని కొనియాడారు.అమరవీరుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షలు మరియు కేసీఆర్ రాజకీయ చాతుర్యం, ఉద్యమ నాయకత్వం కలిసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి దారితీశాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం గత పదేళ్ల కాలంలో వ్యవసాయం, సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, పారిశ్రామిక రంగం, ఐటీ రంగం, మౌలిక సదుపాయాలు, గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి రంగాల్లో గణనీయమైన ప్రగతి సాధించిందని చైర్మన్ తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణ, రైతు బంధు, రైతు బీమా వంటి పథకాల ద్వారా రైతులకు భరోసా కల్పించడం, కాళేశ్వరం వంటి భారీ సాగునీటి ప్రాజెక్టులు, ఐటీ రంగంలో హైదరాబాద్‌ను ప్రపంచస్థాయికి చేర్చడం, విద్యా మరియు వైద్య రంగాల్లో మౌలిక సదుపాయాల విస్తరణ వంటి కార్యక్రమాలు తెలంగాణను దేశంలోనే అభివృద్ధి రాష్ట్రంగా నిలబెట్టాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ వార్డుల కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజా సంఘాల నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ నేతలకు సత్కారం



నారాయణపేట జూన్02 (వుదయం ప్రతినిధి)

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు సకల జనుల సమ్మెలో నిరంతరం పోరాడిన తెలంగాణ ఉద్యమ నాయకులు నాగురావ్ నామాజీ, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజులను వేరు వేరుగా మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎస్పి బాలసుబ్రహ్మణ్యం అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువ జ్ఞాపికతో సత్కరించి మిఠాయిలు పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఎందరో వీరుల త్యాగం ఫలంతో కవులు కళకారులు పాత్రికేయులు ప్రతి ఒక్కరి సమిష్టి కృషి వల్లనే జాతి కుల మత బేధం లేకుండా ఉద్యమం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ జిల్లా అధ్యక్షులు కాంత్ కుమార్, మాజీ కౌన్స్ లర్ మారుతి, సంగ నర్సింహులు, వసంత్, కిరణ్ దగె ,జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బారాస ఆధ్వర్యం లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



వికారాబాద్, జూన్ 02; (వుదయం బొంరాస్ పేట ప్రతినిధి):

బొంరాస్ పేట: తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల బారాస పార్టీ ఆధ్వర్యం లో ఆ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.రాష్ట్ర సాధన లో అమరులైన వారిని స్మరించుకున్నారు.జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం మూకుమ్మడిగా బారాస శ్రేణులు పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు ప్రతిజ్ఞ భూనారు. ఈ సందర్భంగా మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, మండల బారాస యూత్ అధ్యక్షుడు మహేందర్ సాగర్ లు మాట్లాడుతూ తన చావును సైతం లెక్క చేయక కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో అంటూ బారాస అధినేత కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరహార దీక్ష మరియు అధినేత సారథ్యం లో చేపట్టిన అనేక పోరాటాల ఫలితంగా 4 కోట్ల తెలంగాణ ప్రజల దశాబ్దాల కల నెరవేరిందని వారు గుర్తు చేశారు. ఈ ఆవిర్భావ వేడుకల్లో బారాస నాయకులు,కార్యకర్తలు సుదర్శన్ రెడ్డి, తిరుపతయ్య, పొట్ట రామకృష్ణ, లచ్చప్ప,రవిగౌడ్,అనంత్ గౌడ్, మల్లేష్ గౌడ్,సలాం, కారేగారి శ్రీనివాస్ గౌడ్, బండ శీను, దాసరి రమేష్, అనిల్ సాగర్, దాసరి నర్సింలు , నాగేందర్, కేశవ్, ఆలమయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



గద్వాల జూన్ 02 (వుదయం కరస్పాండెంట్)

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో కృషి, త్యాగాల వల్ల ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిందని, వారు కలలు కన్నా రాష్ట్రంగా అభివృద్ధి చెందుతూ రాష్ట్రం ముందుకు పోతుందని అన్నారు. సామాన్య ప్రజలో భరోసా కల్పిస్తూ, ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందిస్తునామని అన్నారు. అధికారులు, సిబ్బంది మరింత బాధ్యతతో పనిచేసి జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందిస్తూ పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం 2026 నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ సేవ పతకాలకు ఎంపికయినా ఎస్సై చంద్రశేఖర్ సిసిఎస్ (ఉత్తమ సేవ పతకం), ఏఎస్సై వెంకట ప్రసాద్ మనో పాడ్ పోలీస్ స్టేషన్(సేవ పతకం), ప్రేమ్ కుమార్ రాజోలి పోలీస్ స్టేషన్ (సేవ పతకం) లకు జిల్లా ఎస్పీ సేవ పతకాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీ కె. శంకర్, డి.ఎస్పీ. వై.మోగిలయ్య, సాయుధ దళ డి.ఎస్పీ నరేందర్ రావ్, కార్యాలయ ఏ ఓ సతీష్ కుమార్, గద్వాల్ సి ఐ టంగుటూరు శ్రీను, ఆర్ఐ లు వెంకటేష్, నరేష్, హరీష్ లు, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో విషసర్పం బీభత్సం.. ఇద్దరు మహిళా కూలీలకు కాటు



ఎర్రవల్లి జూన్ 02 (వుదయం)

ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న సమయంలో విషసర్పం కాటుకు గురై ఇద్దరు మహిళా కూలీలు ఆస్పత్రిపాలైన ఘటన గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం ధర్మవరం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. అధికారుల సకాల స్పందనతో బాధితులు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. గ్రామ శివారులో జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో పాల్గొన్న సకినాబేగం (40), పుల్లమ్మ (43) అనే మహిళా కూలీలను అకస్మాత్తుగా విషసర్పం కాటేసింది. దీంతో అక్కడ ఒక్కసారిగా భయాందోళనలు నెలకొ న్నాయి. తోటి కూలీలు వెంటనే అధికారు లకు సమాచారం అందించారు. మాచారం అందుకున్న పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ సాయిబాబా హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకుని బాధితులను 108 అంబులెన్స్‌లో అలం పూర్ చౌరస్తాలోని 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు తక్షణ చికిత్స అందించి వారి ప్రాణాలను కాపాడారు. ప్రస్తుతం ఇద్దరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ప్రమాదం నుంచి బయటపడ్డారని అధికారులు వెల్లడిం చారు. అధికారుల వేగవంతమైన చర్యలపై గ్రామస్థులు, కూలీల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

గ్రామసభల ఎజెండా ముందే సిద్ధం చేయండి

సిద్ధంగా ఉండాలని జిల్లా అధికారులకు ఆదేశం
జిల్లా అధికారులతో సీఎస్ రామకృష్ణారావు వీడియో కాన్ఫరెన్స్
వర్షా కాల ముందస్తు చర్యలు, విపత్తుల నిర్వహణపై విస్తృత సమీక్ష

సిద్దిపేట, జూన్ 02 (వుదయం బ్యూరో)



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 4, 6, 8 మరియు 10 తేదీలలో జిల్లాలోని 508 గ్రామ పంచాయతీలలో ప్రజలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ప్రత్యేక గ్రామసభలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు.మంగళవారం రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లు, అధికారులతో ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రత్యేక గ్రామసభల నిర్వహణ, ఓటరు నమోదు, వానాకాలం సీజన్ ప్రణాళిక, విపత్తుల నిర్వహణ తదితర అంశాలపై సీఎస్ మార్గనిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఐడీఓసీ సమావేశ మందిరంలో కలెక్టర్ కె. హైమావతి జిల్లా అధికారులతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామసభల నిర్వహణ కోసం గ్రామాల వారీగా, తేదీల వారీగా ముందస్తు ప్రణాళికలు (రూట్ మ్యాప్) సిద్ధం చేయాలని, ఎజెండాను ముందుగానే రూపొందించి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలతో పాటు పట్టణ ప్రాంతాల్లోనూ వార్డు సభలను నిర్వహించాలన్నారు. గ్రామసభల ద్వారా వర్షాకాల ప్రణాళిక, పంటల మార్పిడి విధానం, సన్నబియ్యం సాగు, వ్యవసాయంలో ఆధునిక పద్ధతులపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి. ఉద్యానవన (హార్టికల్చర్), వ్యవసాయ శాఖలు సంయుక్తంగా బిందు సేద్యానికి (డ్రిప్ ఇరిగేషన్) ప్రాధాన్యతనిస్తూ రైతులను ప్రోత్సహించాలి. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ప్రమాదకరంగా మారిన బలహీన గృహాలను (శిథిలావస్థకు చేరిన ఇళ్లను) తక్షణమే గుర్తించాలి. భారీ వర్షాలు కురిసే సమయంలో ఆయా కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలి. లోతట్టు ప్రాంతాల ప్రజల రక్షణ కోసం ప్రత్యేక ప్లాన్ సిద్ధం చేయాలి. దోమల నివారణకు గ్రామాల్లో, పట్టణాల్లో ఫాగింగ్ ముమ్మరంగా నిర్వహించాలి. మురుగు కాలువలను పూర్తిగా శుభ్రం చేసి వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చూడాలి. తాగునీటి ట్యాంకులకు క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేపట్టి, ప్రజలకు పరిశుభ్రమైన తాగునీటిని అందించాలి. ఇరిగేషన్ ప్రాజెక్టులు, కాలువలు, ఇతర నీటి వనరుల వద్ద నీటి లీకేజీలు జరగకుండా తగిన మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలి. విద్యుత్ శాఖ అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలి. ప్రమాదాలకు ఆస్కారమున్న లూజ్ వైర్లను సరి చేయాలని, దెబ్బతిన్న ట్రాన్స్‌ఫార్మర్లను తక్షణమే మరమ్మతు చేయడం లేదా అవసరమైతే కొత్తవి మార్చడం వంటి చర్యలు చేపట్టాలి. జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులతో అవగాహన ర్యాలీలు నిర్వహించాలి. ఈ ఏడాది 'వనమహోత్సవం' కింద జిల్లాలో భారీ ఎత్తున మొక్కలు నాటడమే కాకుండా, నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలి.ప్రభుత్వం నిర్దేశించిన ప్రతి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో

ఉసిరి రసం, గోధుమ గడ్డి రసం

రెండింట్లో లివర్ ఆరోగ్యానికి ఏది ఎక్కువ మేలు చేస్తుంది..?



దేశంలో ప్రతి ముగ్గురిలో ఒకరికి నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ సమస్య ఉన్నట్లు అంచనా. బయటకు సన్నగా కనిపించినప్పటికీ, అంతర్గతంగా అవయవాల చుట్టూ కొవ్వు పేరుకుపోవడం దీనికి ప్రధాన కారణం. అధిక కార్బోహైడ్రేట్లు, కూర్చునే జీవనశైలి, ఒత్తిడి.. ఇవన్నీ లివర్ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. ఈ పరిస్థితిలో సరైన ఆహారపు అలవాట్లు ఎంతో ముఖ్యమవుతాయి. లివర్ ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే ఆహారాల్లో ఉసిరి రసం, గోధుమ గడ్డి రసం రెండూ శక్తివంతమైన పానీయాలు అని చెప్పవచ్చు. వీటి పోషక విలువలు, ప్రయోజనాలు భిన్నంగా ఉన్నప్పటికీ, ఫ్యాటీ లివర్ సమస్యను నియంత్రించడంలో రెండూ కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు చెబుతున్నారు.ఉసిరి రసం..ఉసిరి రసం లివర్ ఆరోగ్యానికి బలమైన సహాయకారిగా పనిచేస్తుంది. ఇది విటమిన్ సి ని సమృద్ధిగా కలిగి ఉంటుంది. నారింజ కంటే దాదాపు 20 రెట్లు ఎక్కువగా ఆ విటమిన్ ఉంటుంది. అలాగే టానిన్స్ వంటి ప్రత్యేక సమ్మేళనాలు లివర్‌లో హానికర పదార్థాలు పేరుకుపోవడాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. ప్రచురితమైన అధ్యయనం ప్రకారం, ఉసిరి ఎక్స్‌ట్రాక్ట్ చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిసరైడ్లను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇక గోధుమ గడ్డి రసాన్ని గ్రీన్ బ్లడ్ చిన్నగా కనిపించే ఒక సూపర్ ఫుడ్ శరీరంలో కేవలం రెండు వారాల్లో మార్పులు తీసుకురాగలదా? అవును, అది చియా గింజల వల్ల సాధ్యమే. పోషక విలువలతో నిండిన ఈ గింజల్లో ఫైబర్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, ప్రోటీన్లు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. పరిమాణంలో చిన్నవైనా, ప్రతిరోజూ తీసుకుంటే ఆరోగ్యంపై పెద్ద ప్రభావం చూపిస్తాయి. నిపుణుల ప్రకారం, రోజూ ఒకటి లేదా రెండు టేబుల్ స్పూన్ల చియా గింజలను 14 రోజుల పాటు తీసుకుంటే జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా శక్తి స్థాయిలు పెరగడం, హృదయ ఆరోగ్యం మెరుగుపడడం వంటి ప్రయోజనాలు పొందవచ్చు. వీటిలో ఉన్న అధిక ఫైబర్ గట్ (జీర్ణ వ్యవస్థ)లో మంచి బ్యాక్టీరియాను పెంచడంలో సహాయపడుతుంది. అలాగే నీటిని ఎక్కువగా శోషించుకునే గుణం ఉండటం వల్ల ఎక్కువ సేపు ఆకలి లేకుండా ఉంచి రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా

వారాల పాటు ఈ గింజలను తినండి..




నియంత్రించుకునే విధానం. చర్మంలో ఉన్న స్వేద గ్రంథులు చెమటను ఉత్పత్తి చేస్తాయి. ఇవి శరీరం మొత్తం ఉన్నప్పటికీ నుదురు, చంకలు, అరచేతులు, పాదాలు వంటి భాగాల్లో ఎక్కువగా ఉంటాయి. చెమటలో నీరు మాత్రమే కాకుండా ఉప్పు కూడా ఉంటుంది. చెమట ఆవిరైపోతే చర్మం చల్లబడుతుంది, దీంతో శరీర ఉష్ణోగ్రత సమతుల్యంలో ఉంటుంది. అయితే చెమట కేవలం చల్లబరచడం మాత్రమే కాదు, అది ఆరోగ్యం గురించి కూడా ముఖ్యమైన సంకేతాలు ఇస్తుంది. చెమటను ఒక సైలెంట్ హెల్త్ మెసెంజర్‌గా పరిగణిస్తారు. హార్మోన్ అసమతుల్యతల నుంచి మెటబాలిక్, న్యూరాలజికల్ సమస్యల వరకు అనేక గోప్యమైన ఆరోగ్య సమస్యలను ఇది తెలియజేస్తుంది. మొత్తం శరీరానికి చెమట పడితే..మొత్తం శరీరానికి అధికంగా చెమట పట్టడం (హైపర్‌హైడ్రోసిస్) ఒక హెచ్చరిక సంకేతంగా భావించాలి. చల్లని గదిలో లేదా విశ్రాంతి సమయంలో కూడా చెమట ఎక్కువగా పడితే, అది హైపర్‌థైరాయిడిజం, డయాబెటిస్, ఇన్ఫెక్షన్లు, మెనోపాజ్ లేదా లింఫోమా వంటి వ్యాధుల సూచన అయ్యే చాన్స్ ఉంటుంది. ఇలాంటి చెమట రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేస్తే వైద్యుడిని సంప్రదించడం అవసరం. చేతులు, పాదాలు లేదా ముఖం వంటి నిర్దిష్ట ప్రాంతాల్లో మాత్రమే చెమట రావడం ఫోకల్ హైపర్‌హైడ్రోసిస్ గా పిలుస్తారు. ఇది సాధారణంగా ప్రమాదకరం కాకపోయినా, మానసిక ఒత్తిడి, ఆందోళనలతో సంబంధం ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. కొందరిలో హార్మోన్ మార్పులు లేదా కొన్ని మందులు తీసుకోవడం వల్ల కూడా ఇది పెరుగుతుంది. రాత్రిపూట చెమటలు (నైట్ స్వెట్స్) ఒక ముఖ్యమైన సంకేతం. చల్లని వాతావరణంలో కూడా చెమటతో మెళకువ రావడం ట్యూబర్‌క్యులోసిస్ వంటి ఇన్ఫెక్షన్లు, థైరాయిడ్ సమస్యలు, మెనోపాజ్, లింఫోమా వంటి వ్యాధులను సూచించే అవకాశాలు ఉంటాయి. ఇది బరువు తగ్గడం, అలసట, జ్వరం వంటి లక్షణాలతో ఉంటే నిర్లక్ష్యం చేయకూడదు.తక్కువ చెమట పడితే..కొంతమందికి చెమట తక్కువగా పడుతుంది (అన్హైడ్రోసిస్). ఇది నరాల దెబ్బతినడం, చర్మ వ్యాధులు లేదా జన్యుపరమైన సమస్యల వల్ల అయ్యే అవకాశాలు ఉంటాయి. చెమట తక్కువగా పడితే శరీరం చల్లబడలేక హీట్ ఎగ్జాస్షన్, హీట్ స్ట్రోక్ ప్రమాదం పెరుగుతుంది. చెమట చాలా ఉప్పగా ఉండటం లేదా చర్మంపై తెల్లటి మచ్చలు ఏర్పడటం అధిక ఎలక్ట్రోలైట్ నష్టాన్ని సూచిస్తుంది. ఎక్కువ సేపు చెమట పట్టే వారు సోడియం లోపం (హైపోనాట్రేమియా) ప్రమాదంలో ఉంటారు. చెమట పట్టడం, గుండె వేగంగా కొట్టుకోవడం (పాల్పిటేషన్స్), ముఖం ఎర్రబడటం వంటి లక్షణాలు హార్మోన్ లేదా రక్తనాళ సమస్యలను సూచిస్తాయి. ఫియోక్రోమోసైటోమా వంటి అరుదైన ట్యూమర్లు లేదా హైపర్‌థైరాయిడిజం ఈ లక్షణాలకు కారణం అవుతాయి. ఇవి సాధారణంగా అధిక రక్తపోటు, తలనొప్పి, బరువు తగ్గడం వంటి లక్షణాలతో కూడి ఉంటాయి. చెమట వాసనలో మార్పులు కూడా అనారోగ్య సంకేతాలు అయ్యే అవకాశాలు ఉంటాయి. అసాధారణమైన, గట్టిగా ఉండే వాసన మెటబాలిక్ లేదా హార్మోనల్ మార్పులను సూచిస్తుంది. డయాబెటిస్ లేదా కిడ్నీ వ్యాధుల్లో లోహం లేదా అమోనియా వాసనలా అనిపిస్తుంది. కొన్ని మందులు లేదా ఇన్ఫెక్షన్లు కూడా చెమట వాసనను మారుస్తాయి. చెమటను నిర్లక్ష్యం చేయకుండా, దాని విధానంలో మార్పులను గమనించడం ద్వారా ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించవచ్చు. అవసరమైతే వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం.

అధికంగా చెమట పట్టడం

చక్కని ఆరోగ్యం

గ్లోకోమా లక్షణాలు ఇవే..

ముందుగా స్పందించకపోతే శాశ్వత అంధత్వం వచ్చే అవకాశం..



గ్లోకోమా ప్రపంచవ్యాప్తంగా శాశ్వత అంధత్వానికి ప్రధాన కారణాలలో ఒకటిగా నిలుస్తోంది. ప్రపంచంలో 80 మిలియన్లకు పైగా ప్రజలను ఇది ప్రభావితం చేస్తోంది. ముఖ్యంగా భారతదేశంలో గ్లోకోమా రోగులలో దాదాపు 90 శాతం మందికి ఇది ఉన్నట్లు కూడా తెలియకపోవడం ఆందోళనకర విషయంగా మారింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం దృష్టి లోపాలలో దాదాపు 80 శాతం వరకు సరైన సమయంలో గుర్తిస్తే నివారించవచ్చు లేదా చికిత్స చేయవచ్చు. కానీ లక్షణాలు ఎక్కువగా కనిపించకపోవడం వల్ల చాలామంది తీవ్రమైన దృష్టి నష్టం జరిగిన తర్వాతే వైద్యులను సంప్రదిస్తున్నారు. గ్లోకోమా ఒకే ఒక్క వ్యాధి కాదు. ఇది కళ్లలోని ఆప్టిక్ నర్వ్‌ను (కంటి నుండి మెదడుకు సమాచారాన్ని పంపించే నాడి) ప్రభావితం చేసే వ్యాధుల సమూహం. సాధారణంగా కంటిలోపల ఒత్తిడి పెరగడం లేదా నాడికి సరైన రక్తప్రసరణ లేకపోవడం వల్ల ఈ నాడి క్రమంగా దెబ్బతింటుంది. వయస్సు పెరగడం ఒక ముఖ్యమైన ప్రమాద కారకం అయినప్పటికీ, శిశువులు, పిల్లలు, యువతలో కూడా ఈ వ్యాధి కనిపించే అవకాశం ఉంది. మసక దృష్టి..గ్లోకోమా ప్రారంభ దశలో కనిపించే ముఖ్య హెచ్చరికలలో ఒకటి మసక దృష్టి. కంటిలో ఒత్తిడి పెరగడం వల్ల స్పష్టంగా కనిపించకుండా ఉండటం జరుగుతుంది. విశ్రాంతి తీసుకున్నా లేదా కళ్లద్దాలు మార్చుకున్నా మసక దృష్టి తగ్గకపోతే, వెంటనే కంటి నిపుణుడిని సంప్రదించడం అవసరం. ఇంకో ముఖ్య లక్షణం కాంతుల చుట్టూ వలయాలు కనిపించడం. ముఖ్యంగా రాత్రి సమయంలో లైట్ల చుట్టూ హాలోస్ కనిపించడం గ్లోకోమాకు సంకేతంగా భావించాలి. ఇది కంటి ఒత్తిడిలో మార్పులను సూచిస్తుంది, డ్రైవింగ్ వంటి పనుల్లో ఇబ్బందులను కలిగిస్తుంది. తలనొప్పులు కూడా గ్లోకోమాతో సంబంధం ఉండే అవకాశాలు ఉంటాయి. కంటిలో ఒత్తిడి పెరగడం వల్ల తరచుగా తలనొప్పి వస్తుంది. ఈ నొప్పి కొన్నిసార్లు స్వల్పంగా ఉండొచ్చు, కానీ కాలక్రమేణా తీవ్రంగా మారుతుంది. టన్నెల్ విజన్ మార్పు..తలనొప్పితో పాటు దృష్టి మార్పులు లేదా కంటి అసౌకర్యం ఉంటే నిర్లక్ష్యం చేయకూడదు. కొన్ని రకాల గ్లోకోమాలో, ముఖ్యంగా యాంగిల్-క్లోజర్ గ్లోకోమాలో, కంటి నొప్పి తీవ్రంగా ఉంటుంది. ఇది గుచ్చినట్లుగా లేదా మంటగా అనిపిస్తుంది. ఇలాంటి తీవ్రమైన నొప్పి ఉంటే వెంటనే వైద్య సహాయం తీసుకోవడం అత్యవసరం. వ్యాధి ముందుకు సాగుతున్న కొద్దీ పక్కదృష్టి తగ్గిపోవడం కూడా గమనిస్తారు. దీనిని టన్నెల్ విజన్ అని పిలుస్తారు. దృష్టి పరిధి క్రమంగా కుచించుకుపోతూ చివరికి పూర్తిగా చూపు కోల్పోయే ప్రమాదం ఉంటుంది.వైద్య పరీక్షలు చేయించుకోవాలి..40 సంవత్సరాల పైబడిన వారు, డయాబెటిస్ ఉన్నవారు, అధిక మైయోపియా ఉన్నవారు లేదా కుటుంబంలో గ్లోకోమా చరిత్ర ఉన్నవారు తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలి. కంటి ఒత్తిడి కొలత, ఆప్టిక్ నర్వ్ పరీక్షలు వంటి సమగ్ర పరీక్షలు చేయించడం ద్వారా వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించవచ్చు. త్వరగా గుర్తించడం ద్వారా చూపును కాపాడుకోవడం సాధ్యమవుతుంది. భారతదేశంలో అంధత్వాన్ని తగ్గించడానికి సమగ్ర చర్యలు అవసరం. గ్రామీణ ప్రాంతాల్లో కంటి పరీక్షలను అందుబాటులోకి తీసుకురావడం, కంటి వైద్య శిబిరాలు, మొబైల్ క్లినిక్‌లను ఏర్పాటు చేయడం ముఖ్యం. అలాగే కటారాక్ట్, గ్లోకోమా, డయాబెటిక్ రెటినోపతి వంటి వ్యాధులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి. తక్కువ ఖర్చుతో చికిత్సలు, కళ్లద్దాలు వంటి సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రజల కంటి ఆరోగ్యాన్ని రక్షించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

వేసవి తాపానికి నిమ్మ రసాలు



వేసవి తాపం నుంచి ఉపశమనం పొందాలంటే రోజువారీ ఆహారంలో కొన్ని మార్పులు తప్పనిసరిగా చేసుకోవాలి. అలాంటివాటిలో నిమ్మకాయ ఒకటి. ఇందులో సహజంగా ఉండే సి విటమిన్ శరీరాన్ని సంరక్షించడంలో మేలు చేస్తుంది. నిమ్మకాయతో చేసే వివిధ రకాల జ్యూసులు ఇలా తయారుచేసుకోవచ్చు.పెప్పర్ లెమన్ వాటర్ : ఒక గ్లాసు నీటిలో రెండు స్పూన్ల నిమ్మరసం, రెండు టేబుల్ స్పూన్ల పంచదార, పావు టీస్పూను చొప్పున ఉప్పు, మిరియాల పొడి, చాట్ మసాలా వేసి బాగా కలపాలి. ఇందులో రెండు ఐస్‌క్యూబ్స్ వేసి తీసుకుంటే చల్లగా ఉండడమే కాకుండా వేసవి తాపం నుండి ఉపశమనం ఇస్తుంది.పుదీనా లెమన్ వాటర్ : ముందుగా పది నుంచి పన్నెండు పుదీనా ఆకులు, రెండు టేబుల్ స్పూన్ల పంచదార, పావు టీస్పూను ఉప్పు మిక్సీజార్‌లో వేసి రుబ్బుకోవాలి. లేదా దంచుకోవచ్చు. ఒక గ్లాసు మంచినీళ్లు తీసుకొని అందులో ఈ పేస్టు, రెండు టీస్పూన్ల నిమ్మరసం, పావు టీస్పూను జీలకర్ర పొడి కలిపాలి. రెండు ఐస్‌క్యూబ్స్ వేస్తే చల్లగా తాగేయొచ్చు.జీరా లెమన్ వాటర్ : ఒక గ్లాసు నీటిలో రెండు టీస్పూన్ల నిమ్మరసం, రెండు టేబుల్ స్పూన్ల పంచదార, పావు టీస్పూన్ చొప్పున ఉప్పు, జీలకర్ర పొడి వేసి బాగా కలపాలి. ఈ నీళ్లల్లో రెండు ఐస్‌క్యూబ్స్ వేసి తీసుకుంటే చల్లగా ఉంటుంది. వేసవి కాలంలో విరివిగా వచ్చే మామిడి పండ్లంటే ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి! అయితే కొంతమంది మాత్రం ఈ పండు తింటే వేడి చేస్తుందని, ఇందులో అధిక చక్కెరలు, కొవ్వు పదార్థాలు ఉంటాయని.. వీటిని పూర్తిగా దూరం పెడతారు.. మరికొంత మంది తినాలనిపించినా ఆ కోరికను అదుపు చేసుకుంటూ చాలా మితంగా తింటుంటారు. మరి, నిజంగానే మామిడి పండు తింటే వేడి చేస్తుందా? వీటిలోని అధిక కొవ్వులు బరువు పెరిగేలా చేస్తాయా? ఇలా చాలామందిలో నెలకొన్న సందేహాలపై నిపుణులేమంటున్నారో తెలుసుకుందాం రండి..

వీటి విషయంలో ఈ అపోహలు వద్దంటున్నారు!



మామిడి పండ్లు తినాలన్న కోరికను చంపుకోకుండా.. మితంగా ఈ పండ్ల రుచిని ఆస్వాదించమంటున్నారు. చాలామందికి ఉండే సందేహం ఇది. అయితే ఇందులోని పోషకాలు సాధారణ వ్యక్తులకు ఎంత అవసరమో.. గర్భిణులకూ అంతే అవసరం! అయితే ఇప్పటికే అధిక బరువు, జెస్టేషనల్ డయాబీటీస్‌తో బాధపడే గర్భిణులు వీటిని అమితంగా కాకుండా మితంగా.. అది కూడా పగటి పూట.. వ్యక్తిగత వైద్యుల సలహా మేరకు తీసుకోవడం మంచిది అంటున్నారు నిపుణులు. తీసుకునే ఆహారాన్ని జీర్ణం చేయడం, దాన్ని శక్తిగా మార్చడంలో జీర్ణ వ్యవస్థ ఎంత బిజీగా ఉంటే శరీరంలో అంత వేడి జనిస్తుందంటున్నారు నిపుణులు. అంటే వేళాపాళా లేకుండా ఎప్పుడూ ఏదో ఒకటి నమలడం, అమితంగా ఆహారం తీసుకోకూడదని దీన్ని బట్టి అర్థమవుతుంది. అంతేతప్ప మామిడి పండ్లు తినడానికి, శారీరక వేడికి సంబంధమే లేదంటున్నారు. అయితే వీటిని ఎక్కువగా తీసుకోకుండా ఉండడం ఉత్తమం అంటున్నారు. ఇంకా ఈ విషయంలో సందేహంగా ఉంటే.. మామిడి పండ్లను కాసేపు చల్లటి నీటిలో నానబెట్టి.. ఆపై తీసుకుంటే మంచిదని సలహా ఇస్తున్నారు. మామిడి పండ్లను పూర్తిగా పండిన తర్వాతే ఫ్రిజ్‌లో పెట్టమంటున్నారు నిపుణులు. అప్పుడే అవి మరింత రుచిగా ఉంటాయంటున్నారు. అలాగే ఈ పండ్లకు ఎంత గాలి తగిలితే అవి అంత తాజాగా, రుచిగా ఉంటాయట! కాబట్టి వీటిని ప్లాస్టిక్ కవర్లు, బ్యాగుల్లో అస్సలు నిల్వ చేయకూడదని, తద్వారా అవి త్వరగా పాడైపోతాయని చెబుతున్నారు.

రోజూ 2 లేదా 3 కప్పుల కాఫీ తాగితే డిప్రెషన్ తగ్గుతుంది..



ప్రతిరోజూ కాఫీ తాగడం ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు కలిగిస్తుందని ఇప్పటికే పలు అధ్యయనాలు సూచించాయి. స్ట్రోక్, టైప్-2 డయాబెటిస్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో కాఫీ సహాయపడుతుందని చెబుతున్నారు. అయితే ఎంత వరకు తాగితే మంచిది? అనే సందేహం చాలామందిలో ఉంటుంది. ఏదైనా పరిమితి దాటితే దుష్ప్రభావాలు తప్పవు. ఇటీవల జరిగిన ఒక భారీ స్థాయి అధ్యయనం ప్రకారం, రోజుకు 2-3 కప్పుల కాఫీ తాగడం ఆందోళన (ఆంక్షైటీ), డిప్రెషన్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని తేలింది. కి చెందిన పరిశోధకులు 4.61 లక్షలకుపైగా ఆరోగ్యవంతుల డేటాను విశ్లేషించారు. వీరిని సగటున 13.4 సంవత్సరాల పాటు పరిశీలించారు. ఈ అధ్యయనం ప్రచురితమైంది. ఇందులో కాఫీ వినియోగం, మానసిక ఆరోగ్యానికి మధ్య జీ-ఆకార సంబంధం ఉందని తేలింది. అంటే మితమైన మోతాదులో కాఫీ తాగినవారికి అత్యధిక ప్రయోజనం కనిపించినట్లు స్పష్టమైంది.తగ్గిన ఆందోళన, డిప్రెషన్ ప్రమాదం..రోజుకు 2-3 కప్పుల కాఫీ తాగినవారిలో ఆందోళన, డిప్రెషన్ ప్రమాదం తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. కాఫీ తాగని వారితో పోలిస్తే రోజుకు మూడు కప్పుల కంటే ఎక్కువ తాగిన వారిలో కూడా రిస్క్ తక్కువగా ఉంది. అయితే మూడు కప్పుల కంటే ఎక్కువ తాగడం వల్ల ఇతర అదనపు ప్రయోజనం ఏమీ కనిపించలేదు. అలాగే డీకాఫ్ కాఫీ (కెఫీన్ లేకుండా) తీసుకున్నవారిలో ఈ రక్షణాత్మక ప్రభావం కనిపించలేదు. దీంతో కెఫీన్ కీలక పాత్ర పోషిస్తుందని పరిశోధకులు భావిస్తున్నారు. పరిశోధకుల ప్రకారం కెఫీన్‌లో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు గట్ (జీర్ణ వ్యవస్థ) ఆరోగ్యంపై ప్రభావం, న్యూరోట్రాన్స్‌మిటర్లపై ప్రభావం వంటి అంశాలు మూడ్‌ను నియంత్రించడంలో సహాయపడతాయి. దీంతో ఒత్తిడి తగ్గుతుంది. భారంగా మారుతున్న మానసిక ఆరోగ్య సమస్యలు..అయితే ఈ అధ్యయనం కారణ-ఫలిత సంబంధాన్ని పూర్తిగా నిరూపించలేదని కూడా వారు స్పష్టం చేశారు. మెదడు పనితీరును నేరుగా కొలవలేదు. గత దశాబ్దంలో మానసిక ఆరోగ్య సమస్యలు ప్రపంచవ్యాప్తంగా పెద్ద భారం అవుతున్నాయని పరిశోధకులు పేర్కొన్నారు. అందుకే జీవనశైలి, ఆహారపు అలవాట్లలో మార్పులు వంటి నివారణ చర్యలు అవసరమని వారు సూచిస్తున్నారు.

చిన్న ఇన్వెస్టర్ల కోసం ఎంసీఎక్స్ 'సిల్వర్ 100' ఫ్యూచర్స్

రిటెయిల్ మదుపర్లు, చిన్న ఆభరణాల వ్యాపారుల కోసం 'సిల్వర్ 100' ఫ్యూచర్స్ కాంట్రాక్టులను మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీ (ఎంసీఎక్స్) సోమవారం ప్రారంభించింది. ఎంసీఎక్స్‌లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న వెండి ఫ్యూచర్స్, ఆప్షన్స్‌కు ఈ కొత్త 100 గ్రాముల కాంట్రాక్టు అదనంగా చేరింది. ప్రస్తుతం వెండి ఫ్యూచర్స్‌లో 30 కేజీలు, 5 కేజీలు, 1 కేజీ కాంట్రాక్టులు ఉన్నాయి. మంత్లీ ఆప్షన్స్‌లో 30 కేజీలు, 5 కేజీల పరిమాణాల కాంట్రాక్టులు ఉంటాయి. వీటికి 100 గ్రాముల కాంట్రాక్టు జతచేరింది. కేవలం 100 గ్రాముల పరిమాణంలోనూ వెండి మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టే అవకాశం మదుపర్లకు లభిస్తుంది. ఇప్పటి వరకు కాంట్రాక్టుల అధిక విలువ వల్ల, పెద్ద సంస్థాగత పెట్టుబడిదారుల ఆధిపత్యం వీటిల్లో ఎక్కువగా ఉండేది. ఇకపై చిన్న మదుపర్లూ ముందుకు వచ్చేందుకు వీలవుతుంది. ఈ లావాదేవీల క్లియరింగ్, సెటిల్‌మెంట్ ప్రక్రియను మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీ క్లియరింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంసీఎక్స్‌సీసీఎల్) నిర్వహించనుంది.

బిజినెస్

మూడేళ్ల తర్వాత అన్ని రంగాల్లోనూ ఏఐనే: గూగుల్ ఎక్స్ మాజీ బిజినెస్ చీఫ్



రోజురోజుకూ కృత్రిమ మేధ అన్ని రంగాల్లోకి, ప్రజల జీవితంలోకి వేగంగా విస్తరిస్తోంది. చాట్‌జీపీటీ, క్లాడ్, జెమిని, గ్రోక్ వంటి ఏఐ అటూల్స్ మెయిల్స్ రాయడం, డాక్యుమెంట్లను విశ్లేషించడం వంటి పనుల్లో సహాయం చేస్తున్నాయి. అయితే ఆ టూల్స్ భవిష్యత్తులో ఎలా రూపుదిద్దుకుంటాయనే దానికి ఇదంతా ఒక ఆరంభం మాత్రమేనని గూగుల్ ఎక్స్‌లో చీఫ్ బిజినెస్ ఆఫీసర్‌గా పనిచేసిన మో గావ్‌దాట్ హెచ్చరించారు. ఈ టెక్నాలజీ పరిశ్రమలను తలకిందులు చేస్తుందని, లక్షలాది ఉద్యోగాలను తొలగిస్తుందని, ఈ సమాజాన్ని పునర్నిర్మిస్తుందన్నారు. అంతలా ఏఐ శక్తిమంతం కావడానికి మానవాళికి మూడేళ్లు మాత్రమే సమయం ఉందని వ్యాఖ్యలు చేశారు. ది డైరీ ఆఫ్ ఏ సీఈఓ పాడ్‌కాస్ట్‌లో ఈమేరకు హెచ్చరికలు చేశారు. ''ఏఐ దానంతట అదే ఈ ప్రమాదాలను సృష్టించదు. దానిని కంపెనీలు, ప్రభుత్వాలు ఎలా వాడతాయన్నదే ఇక్కడ కీలకం. చాట్‌బాట్, వీడియోలతో ఏఐ ఇప్పటికే ప్రజల జీవితంలో భాగమైంది. కానీ ప్రయోగశాలల లోపల జరుగుతున్నది అంతకంటే చాలా ముఖ్యమైంది. సిస్టమ్‌లు సొంతంగా కోడ్‌ను మెరుగుపర్చుకుంటున్నాయి. మార్పులను పరీక్షిస్తున్నాయి. ఎప్పటికప్పుడు మెరుగైన వెర్షన్లను వేగంగా విడుదల చేయడం వంటి పనులు చేస్తున్నాయి. ప్రజల అవగాహనకు, వాస్తవ సామర్థ్యానికి ఉన్న అంతరమే.. రాబోతున్న మార్పు ఏ స్థాయిలో ఉందో చాలామంది గ్రహించలేకపోవడానికి కారణం'' అని గావ్‌దాట్ అభిప్రాయపడ్డారు.

వాహన విక్రయాలు పైపైకి



మారుతీ సుజుకీ ఇండియా, కియా ఇండియా నెలవారీగా 2026 మేలో రికార్డు స్థాయిలో విక్రయాలు నమోదు చేశాయి. 2025 మేలో 1,80,077 వాహనాలను మారుతీ విక్రయించగా, గత నెలలో 2,42,688 వాహనాలను అమ్మింది. ఇందులో దేశీయ విక్రయాలు 1,38,690 నుంచి 39.5% పెరిగి 1,93,535కు చేరాయి. టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ విక్రయాలు 41,557 నుంచి 59,090కు పెరిగాయి. మహీంద్రా అండ్ మహీంద్రా దేశీయ విపణిలో 11% వృద్ధితో 58,021 వాహనాలను విక్రయించింది. హ్యుందాయ్ మోటార్ ఇండియా (హెచ్ఎంఐఎల్) 9.1% వృద్ధితో దేశీయంగా 47,837 కార్లు అమ్మింది. కియా ఇండియా గత ఏడాది మేలో 22,315 కార్లు అమ్మగా, గత నెలలో 23.6% వృద్ధితో 27,586 కార్లు విక్రయించింది. టయోటా కిర్లోస్కర్ మోటార్ దేశీయ విక్రయాలు 29,280 నుంచి 30,574కు చేరాయి. జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా గత నెలలో 6,048 కార్లు అమ్మింది. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో, కేంద్రప్రభుత్వం రెండు వారాల్లో నాలుగుసార్లు పెట్రోల్, డీజిల్ రిటెయిల్ ధరలు పెంచడంతో, సీఎన్‌జీ వాహనాల ఉత్పత్తి పెంపుపై మారుతీ సుజుకీ ఇండియా దృష్టి సారించింది. మే 11 నుంచి మారుతీ సీఎన్‌జీ వేరియంట్లకు బుకింగ్‌లు 40% పెరగడమే ఇందుకు కారణమని సంస్థ సీనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారి పార్థో బెనర్జీ తెలిపారు. మే నెలలో రికార్డు స్థాయిలో 78,000 సీఎన్‌జీ వాహనాలను డీలర్లకు అందించినట్లు పేర్కొన్నారు.

హెచ్1బీ టెకీలకు ఎన్విడియా భారీ ప్యాకేజీ!




వాటా 70 శాతానికి పైనే ఉంది. అంటే ఆ వీసా కింద నియామకాలు పెరిగితే.. లబ్ధిదారుల్లో ఎక్కువమంది భారతీయులే ఉండే అవకాశం ఉంది. ఎన్విడియా నియామకాల సంఖ్యను పెంచడమే కాకుండా.. ఇంజినీరింగ్, ఏఐ నిపుణులను తమ సంస్థలో చేర్చుకునేందుకు భారీగా వేతనాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉంది. ఒక ఇంజినీరుకు 3,91,000 డాలర్లు (సుమారు రూ.3.72 కోట్లు), రీసెర్చ్ సైంటిస్ట్‌లకు 3,56,500 డాలర్లు (రూ.3.39 కోట్లు), ప్రొడక్ట్ మేనేజర్‌కు రూ.3.61 కోట్లు, హార్డ్‌వేర్ ఇంజినీరింగ్ మేనేజర్లకు రూ.3.50 కోట్లు, ఇక డైరెక్టర్ స్థాయి పదవులకు అయితే రూ.4.64 కోట్ల వార్షిక వేతనాలను ఇవ్వనుంది. స్టాక్ గ్రాంట్స్, బోనస్ కాకుండానే ఈ వేతనాలు చెల్లించనున్నట్లు ఫైలింగ్స్‌లో వెల్లడించింది. టెక్ రోల్స్‌లో ఏఐ అల్గారిథమ్ ఇంజినీర్లు, ప్రిన్సిపల్ సిస్టమ్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లకు డిమాండ్ ఎక్కువగా ఉంది. వారికి రూ.4 కోట్లకు పైగా వేతనాలు లభించనున్నాయి. ఏఐ రేసులో ముందువరుసలో ఉండేందుకు ఎన్విడియా చేస్తోన్న ప్రయత్నాల్లో భాగంగా.. సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్, చిప్ డిజైన్, క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కస్టమర్ ఫేసింగ్ టెక్నికల్ రోల్స్‌లో ఈ నియామకాలు ఉండనున్నాయి. ఇది లాఉంటే.. ఈ ఏఐ యుగంలో డేటా సెంటర్లకు అత్యాధునిక చిప్‌లను అందిస్తూ ప్రపంచంలోనే అగ్రగామి కంపెనీగా ఉన్న ఎన్విడియా.. ఇకపై వ్యక్తిగత కంప్యూటర్లకూ ఏఐ ఆధారిత సూపర్ చిప్‌ను అందించనుంది. మౌస్, కీబోర్డ్ అవసరం లేకుండా ఏఐ ఏజెంట్లే కంప్యూటర్‌ను ఆపరేట్ చేస్తాయి. దాదాపు 40 ఏళ్ల తర్వాత పర్సనల్ కంప్యూటర్ (పీసీ) చరిత్రలో జరుగుతున్న అతిపెద్ద మార్పు ఇది. లేఆఫ్‌ల కారణంగా ఉపాధి కోల్పోయి అమెరికాలో నివసిస్తోన్న భారతీయ హెచ్-1బీ వీసాదారులు 60 రోజుల్లో మరో ఉద్యోగాన్ని వెతుక్కోవాల్సి ఉంటుంది. లేకపోతే ఆ దేశం నుంచి వెళ్లిపోవాల్సిన పరిస్థితి. టెక్ దిగ్గజ సంస్థలన్నీ ఉద్యోగాలకు కోత పెడుతూ, పెద్దగా నియామకాలు చేపట్టక పోవడంతో ఈ వీసాదారులు గందరగోళ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సమయంలో ఎన్విడియా విదేశీ టాలెంట్‌పై దృష్టిసారించింది. అందులోభాగంగా హెచ్-1బీ వీసాదారుల నియామకాల సంఖ్యను పెంచుతోంది. 2026లో మొదటి రెండు త్రైమాసికాలకు 1200 మంది హెచ్-1బీ కేటగిరీ కింద ఉద్యోగులను తీసుకునేందుకు కావాల్సిన అనుమతులు పొందింది. గతేడాది ఇదే సమయంలో ఆ సంఖ్య వెయ్యిగా ఉంది. ఫెడరల్ ఫైలింగ్స్ కంపెనీ ఈ వివరాలను పేర్కొంది. అమెరికాకు హెచ్-1బీ (H-1B) టాలెంట్‌ను ఎక్కువగా అందిస్తోన్న దేశం భారత్. ఆ వీసాను పొందుతున్న విదేశీయుల్లో భారతీయుల

మార్కెట్‌లోకి కొత్త బజాజ్ అవెంజర్ 220 స్ట్రీట్



ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ బజాజ్ అప్‌డేట్ చేసిన అవెంజర్ స్ట్రీట్ 220ని దేశీయ మార్కెట్‌లోకి విడుదల చేసింది. దీని ధరను రూ.1.30 లక్షలుగా (ఎక్స్‌షోరూమ్) నిర్ణయించింది. ఇటీవల స్ట్రీట్ 160ని బజాజ్ నిలిపివేసిన వేళ.. కొత్త స్ట్రీట్ 220ను లాంచ్ చేయడం విశేషం. క్రూయిజర్ స్టైల్ మోటార్ సైకిల్ సెగ్మెంట్‌లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న అవెంజర్.. ప్రస్తుతం బజాజ్ వెబ్‌సైట్‌లో దర్శనమిస్తోంది. అవెంజర్ 220 క్రూయిజ్ కంటే వెయ్యి రూపాయలు ధర ఎక్కువ. కొత్త బజాజ్ అవెంజర్ 220 ఎబోనీ బ్లాక్, కాక్‌టెయిల్ రెడ్ వైన్ రంగుల్లో లభ్యమవుతోంది. డిజైన్‌లో పెద్దగా మార్పులు చేయలేదు. రౌండ్ హెడ్‌ల్యాంప్, రిలాక్స్‌గా కూర్చోవడానికి వీలుగా ఉండే సీటింగ్ పొజిషన్, ఎత్తైన హ్యాండిల్ బార్‌ను యథాతథంగా కొనసాగించారు. ఇందులో 220 సీసీ ఎయిర్‌కూల్డ్ సింగిల్ సిలిండర్ ఇంజిన్ ఇచ్చారు. 8500 ఆర్‌పీఎం వద్ద 19 హెచ్‌పీ పవర్‌ను, 7000 ఆర్‌పీఎం వద్ద 17 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఫైవ్ స్పీడ్ గేర్ బాక్స్ ఉంది. ముందువైపు టెలిస్కోపిక్ ఫ్రంట్ ఫోర్క్, సస్పెన్షన్, వెనుక వైపు 5 స్టెప్ అడ్జస్ట్‌మెంట్‌తో కూడిన ట్విన్ షాక్ అబ్జార్బర్స్ ఉన్నాయి. ముందువైపు 280 ఎంఎం ఫ్రంట్ డిస్క్‌బ్రేక్, 130 ఎంఎంరియర్ డిస్క్‌బ్రేక్ ఇచ్చారు.

ద్రవ్యలోటు లక్ష్యాన్ని సాధించిన ప్రభుత్వం



గత ఆర్థిక సంవత్సరం (2025-26)లో ద్రవ్యలోటును జీడీపీలో 4.4 శాతానికి పరిమితం చేయాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం విజయవంతంగా సాధించినట్లు కాగ్ గణాంకాలు తెలిపాయి. సవరించిన బడ్జెట్ అంచనాల ప్రకారం.. ద్రవ్యలోటును రూ.15,58,492 కోట్లు లేదా జీడీపీలో 4.4 శాతంగా ఉంచాలని భావించగా, ప్రస్తుత గణాంకాల ప్రకారం రూ.15,19,169 కోట్లు (అంచనాలో 97.5%)గా నమోదైంది. 2025-26లో ప్రభుత్వం రూ.33.02 లక్షల కోట్ల ఆదాయాన్ని సాధించింది. ఇందులో పన్ను రాబడులు రూ.26.23 లక్షల కోట్లు, పన్నేతర ఆదాయం రూ.6.78 లక్షల కోట్లుగా ఉంది. మూలధన వసూళ్లు రూ.83,757 కోట్లుగా నమోదయ్యాయి. ఇదే సమయంలో వ్యయాలు రూ.49.05 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇందులో రెవెన్యూ ఖాతా కింద రూ.38.36 లక్షల కోట్లు ఖర్చు కాగా, మూలధన వ్యయం కింద రూ.10.69 లక్షల కోట్లు ఖర్చుచేశారు. మొత్తం రెవెన్యూ వ్యయాల్లో రూ.12.42 లక్షల కోట్లు వడ్డీ చెల్లింపులు, ప్రధాన సబ్సిడీలకు రూ.4.53 లక్షల కోట్లు ఖర్చయ్యాయి. 2026-27 ఏప్రిల్‌లో ద్రవ్యలోటు రూ.3,62,303 కోట్లుగా నమోదైంది. బడ్జెట్ అంచనా రూ.16,95,768 కోట్లలో ఇది 21.4 శాతానికి సమానం.





ప్రేమానంద్ మహారాజ్ ఆశ్రమాన్ని సందర్శించిన విరాట్

టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ దంపతులు ఉత్తర్‌ప్రదేశ్‌లోని బృందావన్ ఆశ్రమాన్ని సందర్శించి ఆధ్యాత్మిక గురువు ప్రేమానంద్ మహారాజ్ ఆశీస్సులు తీసుకున్నారు. ఇటీవల ఏప్రిల్ 20న అక్షయ తృతీయ సందర్భంగానూ వీరు ఆశ్రమాన్ని సందర్శించారు. ఇలా ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు మూడు సార్లు ప్రేమానంద్ మహారాజ్ ఆశీస్సులు తీసుకున్నారు. విరాట్ కోహ్లీ ప్రాతినిధ్యం వహిస్తున్న ఆర్సీబీ వరుసగా రెండో సారి ఐపీఎల్ టైటిల్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఫైనల్ మ్యాచ్‌లో విరాట్.. 42 బంతుల్లో 75 పరుగులతో నాటౌట్‌గా నిలిచి.. జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.

రూ.కోట్లు కుమ్మరించారు.. కానీ!




ఐపీఎల్ సంగ్రామం ముగిసింది. అభిమానులకు ఆనందాన్ని పంచింది. అయితే పలు ఫ్రాంచైజీలు రూ.కోట్లు కుమ్మరించి సొంతం చేసుకున్న కొంతమంది ఆటగాళ్లను సరిగా ఉపయోగించుకోలేకపోయాయి. కేవలం కొన్ని మ్యాచుల్లోనే వారు ఆడారు. మరికొందరైతే బెంచ్‌కే పరిమితమయ్యారు. పంజాబ్ కింగ్స్ బెన్ డ్వార్షుయిస్‌ను రూ.4.4 కోట్లకు కొనుగోలు చేసింది. కాని అతడిని రిజర్వ్ బెంచ్‌కే పరిమితం చేసింది. రాహుల్ చాహర్‌ను చెన్నె సూపర్ కింగ్స్ రూ.5.20 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే అతడికి ఒక్క మ్యాచ్‌లో మాత్రమే ఆడే అవకాశం దక్కింది. ఆ ఒక్క మ్యాచ్‌లోనూ అతడు వికెట్లు తీసుకోలేకపోయాడు. నాలుగు ఓవర్లలో అతడు 46 పరుగులు ఇచ్చుకున్నాడు. ఇదే ఫ్రాంచైజీ అన్‌క్యాప్డ్ ప్లేయరైన ప్రశాంత్ వీర్‌ను రూ.14.2 కోట్లకు సొంతం చేసుకుంది. అయితే అతడికి కేవలం ఒక్క మ్యాచ్‌లో మాత్రమే బౌలింగ్ చేసే అవకాశం దక్కింది. అది కూడా రెండు ఓవర్లే వేశాడు. 6 మ్యాచుల్లో 5 ఇన్నింగ్స్‌ల్లో 90 పరుగులు చేశాడు. జడేజాకు రీప్లేస్‌మెంట్‌గా ప్రశాంత్ వీర్‌ను తీసుకున్నామని చెన్నె సూపర్‌కింగ్స్ చెప్పినప్పటికీ అతడికి చాలా తక్కువ అవకాశాలే దక్కాయి. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగి వరుసగా రెండో సారి టైటిల్ విన్నర్‌గా నిలిచిన ఆర్సీబీ మంగేశ్ యాదవ్ కోసం రూ.5.2 కోట్లు కేటాయించింది. అయితే అతడు ఒక్క మ్యాచ్‌లోనూ బరిలోకి దిగలేదు. ఆర్సీబీ విజయాలతో దూసుకుపోతుండటంతో జట్టు కూర్పులో పెద్దగా మార్పులు చేయలేదు. ఇది కూడా మంగేశ్ యాదవ్‌కు అవకాశం రాకపోవడానికి కారణం. దిల్లీ క్యాపిటల్స్ జట్టు అకిబ్ నబీకి రూ.8.4 కోట్లు వెచ్చించింది. కేవలం అయిదు మ్యాచుల్లో మాత్రమే ఆడించింది. అయితే అతడు ఒక్క వికెట్ కూడా తీసుకోలేకపోయాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు లియామ్ లివింగ్‌స్టోన్‌కు రూ.13 కోట్ల వెచ్చించింది. కానీ అతడు కేవలం 3 మ్యాచుల్లోనే ఆడి 16 పరుగులు మాత్రమే చేశాడు. హైదరాబాద్ జట్టు రూ.8 కోట్లతో హర్షల్ పటేల్‌ను రిటైన్ చేసుకుంది. కానీ అతడు ఈ సీజన్‌లో కేవలం 5 మ్యాచులు మాత్రమే ఆడాడు. ఒక్క వికెట్ కూడా తీసుకోలేదు. పరుగులు సైతం భారీగానే సమర్పించుకున్నాడు. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ మయాంక్ యాదవ్‌కు రూ.11 కోట్లు వెచ్చించింది. కానీ అతడు కేవలం 4 మ్యాచులు మాత్రమే ఆడాడు. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు మతీశా పతిరనకు రూ.18 కోట్లు చెల్లించింది. అతడు ఈ సీజన్‌లో కేవలం 8 బంతులు మాత్రమే సంధించాడు. అంటే అతడు వేసిన ఒక్కో బంతికి రూ.2.25 కోట్లను కోల్‌కతా నైట్ రైడర్స్ చెల్లించిందన్నమాట. ఈ విషయమై టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ తాజాగా స్పందించాడు. 'ఒక ఫ్రాంచైజీ రూ.కోట్లు పెట్టి ఒక ఆటగాడిని ఎంపిక చేసుకుని, ఆ తర్వాత అతడిని రెండు మ్యాచ్‌ల కంటే ఎక్కువ ఆడించకపోతే, వారి సలహాదారులు వారికి ఒక డమ్మీ ఆటగాడిని అంటగట్టారని అర్థం. ఐపీఎల్‌లో ఒక ఆటగాడిని అవసరానికి మించి, అతిగా అంచనా వేశారని చాలా త్వరగా తెలిసిపోతుంది. అయినప్పటికీ, టోర్నమెంట్‌లో ఒకే ఒక్క ప్రదర్శన చేసే ఆటగాళ్లు ఉంటారు. అది కూడా సాధారణంగా వారి జట్టుకు పెద్దగా ప్రాముఖ్యం లేని మ్యాచ్‌లో అయి ఉంటుంది. కానీ ఆ ప్రదర్శన ఆధారంగా వారిని మరో ఏడాదికి ఎంపిక చేస్తారు. ఐపీఎల్‌లో పదేపదే ఎంపికయ్యే ఇలాంటి 'వన్ మ్యాచ్.. ప్లేయర్లతో' కనీసం నాలుగు జట్లను తయారుచేయవచ్చు' అని కుండబద్దలు కొట్టినట్లుగా విశ్లేషించారు.

ఫ్రాంచైజీ క్రికెట్ వేగంగా విస్తరిస్తోంది..

ప్రస్తుతం క్రికెట్‌లో టీ20 లీగ్‌ల హవా నడుస్తోంది. ఫ్రాంచైజీ క్రికెట్ వేగంగా విస్తరిస్తోంది. ఈ పరిణామాలపై ఐసీసీ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఐపీఎల్‌తో పాటు, ఎస్ఏ20, ఐఎల్‌టీ20, బిగ్ బాష్ లీగ్, బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్, లంక ప్రీమియర్ లీగ్, ది హండ్రెడ్, కరేబియన్ ప్రీమియర్ లీగ్ వంటి టోర్నమెంట్లు క్రికెట్ క్యాలెండర్‌లో ముఖ్యమైన స్థానాలను ఆక్రమిస్తున్నాయి. వీటికితోడు ఈ ఏడాది చివర్లో యూరోపియన్ టీ20 ప్రీమియర్ లీగ్ సైతం ప్రారంభం కానుంది.

ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో ప్రస్తుత వ్యవస్థకు భంగం కలగకుండా ఫ్రాంచైజీ క్రికెట్ అంతర్జాతీయ క్యాలెండర్‌తో కలిసి ఎలా కొనసాగలదో పరిశీలించడానికి ఓ ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు ఐసీసీ ఆమోదం తెలిపింది. దేశీయ లీగ్‌ల విస్తరణ ద్వైపాక్షిక ఒప్పందాలు, ఐసీసీ ఫ్యూచర్ టూర్స్ ప్రోగ్రామ్ (FTP)పై ఒత్తిడి పెంచుతున్నాయి. దీంతో ఐసీసీ స్పందన ప్రాధాన్యం సంతరించుకుంది. 'ఫ్రాంచైజ్ క్రికెట్ విస్తరణపై బోర్డు ఆందోళన వ్యక్తంచేసింది. అంతర్జాతీయ క్యాలెండర్‌తో ఫ్రాంచైజ్ క్రికెట్‌ను సమన్వయం చేయడం కోసం ఒక కమిటీని ఏర్పాటుచేయాలని తీర్మానించింది' అని ఐసీసీ ఒక ప్రకటనలో తెలిపింది. ఫ్రాంచైజీ టోర్నమెంట్లకు పెరుగుతున్న ప్రాముఖ్యాన్ని గుర్తిస్తూనే, అంతర్జాతీయ క్రికెట్‌ను పరిరక్షించగల యంత్రాంగాలను కొత్తగా ఏర్పడిన కమిటీ అన్వేషించనుంది. ఆటగాళ్ల లభ్యత, జాతీయ బాధ్యతలు, ఫ్రాంచైజ్ క్రికెట్ మధ్య సమతుల్యం సాధించడానికి ఈ నియంత్రణ సంస్థ చాలా కాలంగా పోరాడుతోంది. అంతర్జాతీయ బాధ్యతలకు ప్రాధాన్యం ఉండేలా చూసుకుంటూనే, ఒక సీజన్‌లో ఒక ఆటగాడు పాల్గొనగల లీగ్‌ల సంఖ్యపై పరిమితి విధించాలనే ప్రతిపాదనలపై ఐసీసీ కమిటీల్లో గతంలోనూ చర్చలు జరిగాయి. ఫ్రాంచైజ్ క్రికెట్ వల్ల ముఖ్యంగా చిన్న దేశాల క్రికెట్ బోర్డ్‌లు ఇబ్బందిపడుతున్నాయి. అక్కడ ఆటగాళ్లు అంతర్జాతీయ క్రికెట్ కంటే ఫ్రాంచైజీ క్రికెట్‌ను లాభదాయకమైన, నిలకడైన కెరీర్ మార్గంగా భావిస్తుండటమే దీనికి కారణం. ఇటీవల సంవత్సరాల్లో, పలువురు ప్రముఖ ఆటగాళ్లు ఫ్రాంచైజీ అవకాశాలపై దృష్టిపెట్టడానికి అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమయ్యారు. వెస్టిండీస్ బ్యాటర్ నికోలస్ పూరన్ 30 ఏళ్లు నిండకముందే అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. అలాగే దక్షిణాఫ్రికాకు చెందిన హెన్రిచ్ క్లాసెన్ సైతం జాతీయ జట్టు బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. వెస్టిండీస్ మాజీ స్పిన్నర్ సునీల్ నరైన్ కూడా తన జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించడం కంటే ఫ్రాంచైజీ బాధ్యతలకే తన కెరీర్‌లో ఎక్కువ భాగం ప్రాధాన్యమిచ్చిన విషయం తెలిసిందే. కొత్త లీగ్‌లు పుట్టుకొస్తుండటంతో పాటు, ఇప్పటికే ఉన్న టోర్నమెంట్లు విస్తరిస్తున్నాయి. దీంతో అనియంత్రిత ఫ్రాంచైజీ క్యాలెండర్ ద్వైపాక్షిక క్రికెట్‌ను మరింత బలహీనపరుస్తుందని, ఎఫ్‌టీపీ (FTP) కింద షెడ్యూలింగ్‌ను క్లిష్టతరం చేస్తుందని ఐసీసీ ఆందోళన వ్యక్తంచేస్తోంది. అయితే దీనికి భారత్ మినహాయింపుగా నిలుస్తోంది. ఆర్సీబీ వరుసగా రెండుసార్లు ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిచి రికార్డ్ సృష్టించింది. చెన్నె సూపర్ కింగ్స్, ముంబయి ఇండియన్స్ సరసన నిలిచింది. ఈ నేపథ్యంలో ఆర్సీబీ బ్యాటర్ వెంకటేశ్ అయ్యర్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు. తమ జట్టులో హార్డ్ వర్కర్ ఎవరో చెప్పేశాడు. ఆర్సీబీ బ్యాటింగ్ కోచ్ దినేశ్ కార్తిక్ ఎక్కువ శ్రమిస్తాడని వివరించాడు. 'రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరులో దినేశ్ కార్తిక్ అందరికన్నా హార్డ్ వర్కర్. బయటి నెట్స్‌లోకి వెళ్లి బ్యాటర్లతో కలిసి పనిచేస్తాడు. తర్వాత సెంటర్ నెట్స్‌లోకి తిరిగివచ్చి బ్యాటర్లతో మాట్లాడతాడు. డ్రిల్స్ కోసం బంతులు విసురుతాడు. దినేశ్ కార్తిక్ కంటే ఎక్కువగా కష్టపడే బ్యాటింగ్ కోచ్‌ను నేను ఎప్పుడూ చూడలేదు' అని వెంకటేశ్ అయ్యర్ కొనియాడాడు. ఆర్సీబీ హెడ్ కోచ్ ఆండీ ఫ్లవర్, క్రికెట్ డైరెక్టర్ మో బోబాట్ గురించి అతడు మాట్లాడాడు. 'ఆండీ ఫ్లవర్ విషయంలోనూ ఇదే వర్తిస్తుంది. అతడు ఎక్కడికి వెళ్లినా.. అక్కడ ఒక విజయ సంస్కృతిని సృష్టించాడు. వీటన్నింటినీ కలిపి ఉంచే కీలకమైన వ్యక్తి మో బోబాట్ అని నేను భావిస్తున్నా. క్రికెట్ డైరెక్టర్‌గా అతడు.. ఆర్సీబీ పునరుజ్జీవానికి నాయకత్వం వహించిన తీరు అసాధారణమైంది' అని వెంకటేశ్ అయ్యర్ తన అభిప్రాయాన్ని వెల్లడించాడు.

ఆర్సీబీలో కష్టపడేదెవరంటే.. వెంకటేశ్ అయ్యర్



ఈసారి సంబరాల్లేవ్..



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అభిమానులకు నిరాశ. ఆదివారం రెండో ఐపీఎల్ టైటిల్ గెలిచిన నేపథ్యంలో.. సొంత నగరం బెంగళూరులో ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు గానీ, సంబరాలు నిర్వహించడం లేదని ఆర్సీబీ ఫ్రాంచైజీ తెలిపింది. భద్రత కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. కర్ణాటకలోని లోక్‌భవన్‌లో నూతన ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం కూడా బెంగళూరు నిర్ణయానికి ఓ కారణం. ''బెంగళూరులో ఎలాంటి కార్యక్రమాలు ఉండబోవు. ఆ ప్రాంతంలో పలు నిబంధనలు అమల్లో ఉన్నాయి. మేం వాటికి కట్టుబడి ఉండాలనుకుంటున్నాం'' అని ఆర్సీబీ వర్గాలు తెలిపాయి. గత ఏడాది ట్రోఫీ చేజిక్కించుకున్న తర్వాత ఆర్సీబీ విజయోత్సవ ర్యాలీలో చోటుచేసుకున్న తొక్కిసలాటలో 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. పాటీదార్: రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్ రజత్ పాటీదార్ ఐపీఎల్ ట్రోఫీని మరణించిన అభిమానులకు అంకితం ఇచ్చాడు ''విజయానంతరం అభిమానులను కోల్పోవడం మమ్మల్ని బాధించింది. వాళ్లు ఫ్యాన్స్ మాత్రమే కాదు.. కుటుంబ సభ్యులు కూడా'' అని తెలిపాడు.

వుదయం సినిమా

ఏదోరకంగా మెగాస్టార్ కుటుంబీకుల సినిమాలను ఆపాలని కక్ష కట్టారు



వుదయం సినిమా మెగాస్టార్ చిరంజీవి, ఆయన కుటుంబీకులు నటించిన సినిమాలకు రిలీజ్ సమయంలో ఏదోరకంగా అడ్డంకులు సృష్టించి ఆపాలని దిల్ రాజు, శిరీష్ లు ప్రయత్నిస్తున్నారని, 'మన శంకర వరప్రసాద్' రిలీజ్ సమయంలో కూడా విశాఖపట్నం ఏరియాలో ఆ సినిమాను ఆపాలని వారు కుట్రలు పన్నారని సీనియర్ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్ నట్టి కుమార్ ఆరోపించారు. మంగళవారం విశాఖపట్నం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో నట్టి కుమార్ మాట్లాడుతూ, విశాఖపట్నంకు చెందిన గాయత్రి దేవి ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటర్ బత్తుల సత్యనారాయణ (వైజాగ్ సతీష్)ను అడ్డం పెట్టుకుని, దిల్ రాజు, శిరీష్ లు ఆ మధ్య చిరంజీవి నటించిన 'మన శంకర వర ప్రసాద్' చిత్రాన్ని విశాఖపట్నంతో పాటు ఉత్తరాంధ్రలో రిలీజ్ కాకుండా చేయాలని తీవ్రంగా ప్రయత్నించారని అన్నారు.

#NBK111-బాలయ్య బర్త్‌డే స్పెషల్ ఎక్స్‌ప్లోసివ్ 10న రిలీజ్



వుదయం సినిమా: గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, మాస్ యాక్షన్ స్పెషలిస్ట్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం #NBK111 ఇప్పటికే మ్యాసీవ్ బజ్ క్రియేట్ చేస్తోంది. 'వీరసింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఈ కాంబినేషన్ మళ్లీ రిపీట్ కావడంతో అంచనాలు తారాస్థాయికి చేరుకున్నాయి. పవర్‌ఫుల్ యాక్షన్, భారీ స్థాయి మేకింగ్ తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత వెంకట సతీష్ కిలారు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా జూన్ 10న ఈ చిత్రానికి సంబంధించిన ఓ భారీ అప్డేట్‌ను విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ మేరకు విడుదల చేసిన పోస్టర్ ఆకట్టుకుంటోంది. భారీ ఎన్‌బీకే అక్షరాలు ఇనుప గొలుసులతో బంధించినట్లుగా కనిపిస్తూ, బాలయ్య పవర్‌ను ప్రజెంట్ చేస్తున్నాయి. "No More Vintage, Only New Age" అనే ట్యాగ్‌లైన్ బాలకృష్ణను సరికొత్త అవతారంలో చూపించబోతున్న సంకేతాలు ఇస్తోంది. పోస్టర్‌లో కనిపిస్తున్న బుల్లెట్ విజువల్స్, జూన్ 10 తేదీతో కలిపి అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచుతున్నాయి.ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముంబైలో శరవేగంగా జరుగుతోంది. ప్రధాన తారాగణం పాల్గొంటుండగా, కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.ఇటీవల మంచు మనోజ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన కూడా ఈ చిత్రంలో భాగమవుతున్నట్లు ప్రకటించారు. కథలో కీలకమైన, పవర్‌ఫుల్ పాత్రలో మనోజ్ కనిపించనున్నారు.మాస్ ఎంటర్‌టైనర్లను తెరకెక్కించడంలో తనదైన ముద్ర వేసిన గోపీచంద్ మలినేని, మరోసారి హై-వోల్టేజ్ యాక్షన్‌తో పాటు బలమైన భావోద్వేగాలతో కూడిన కథను సిద్ధం చేశారు.మిగిలిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే మేకర్స్ ప్రకటించనున్నారు.

'పెద్ది' ప్రీరిలీజ్ ఈవెంట్

వుదయం సినిమా:మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా 'పెద్ది' దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. అద్భుతమైన గ్లింప్స్, చార్ట్ బస్టర్ పాటలు, పవర్ ఫుల్ థియేట్రికల్ ట్రైలర్‌తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తోంది. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. పెద్ది జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదల కానుంది. జూన్ 3న ప్రత్యేక ప్రీమియర్‌లు ప్రదర్శించనున్నారు. ఈ నేపధ్యంలో చిత్ర బృందం విజయవాడలో గ్రాండ్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. భారీ సంఖ్యలో అభిమానులు, ప్రేక్షకులు హాజరైన ఈ వేడుక కన్నుల పండగలా అత్యద్భుతంగా జరిగింది. ఏఆర్ రెహ్మాన్ లైవ్ పెర్ఫార్మెన్స్ ప్రేక్షకులుని మెస్మరైజ్ చేసింది. గ్రాండ్ ప్రీరిలీజ్ ఈవెంట్ లో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మాట్లాడుతూ.. నమస్తే విజయవాడ ఇది ప్రీ-రిలీజ్ ఫంక్షన్‌లాలేదు, ఒక సక్సెస్ మీట్‌లా అనిపిస్తోంది. ఇంత ప్రేమ, ఆదరణ చూపిస్తున్న మీ అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. ఎంపీ కేసినేని చిన్ని కి, మంత్రి కందుల దుర్గేష్ కి, అలాగే ఈ గ్రాండ్ ఈవెంట్ విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు. మీ అందరి ఎనర్జీని నేను ఎంతో ఎంజాయ్ చేస్తున్నాను. విజయవాడ మా కుటుంబానికి ఎంతో లక్కీ. నాన్నగారి 'ఇంద్ర', 'ఖైదీ నంబర్ 150' సహా ఎన్నో విజయోత్సవాలు ఇక్కడే జరిగాయి. ఈ వేదుకకు వచ్చిన అన్నలు, తమ్ముళ్లు, అక్కలు, చెల్లెళ్లు, అలాగే టీవీల్లో చూస్తున్న మా అభిమానులందరికీ ధన్యవాదాలు. కొన్ని కథలు విన్నప్పుడు నచ్చుతాయి, కొన్ని ఆశ్చర్యపరుస్తాయి. కానీ 'పెద్ది' కథ విన్నప్పుడు మాత్రం నా మనసుకు చాలా దగ్గరగా అనిపించింది. మా నాన్నగారు చెప్పినట్టు ఇలాంటి కథలు పది సంవత్సరాలకు ఒకసారి మాత్రమే వస్తాయి. అలాంటి కథను తీసుకొచ్చిన సుకుమార్కి, బుచ్చిబాబుకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. 'పెద్ది' సినిమా నా మూవీ జర్నీలో టాప్ సినిమాగా నిలిస్తుంది. ఈ సినిమా నన్ను వ్యక్తిగతంగా కూడా ఎంతో మార్చింది. ఒక నటుడిగా నాకు చాలా సంతృప్తిని ఇచ్చింది. బుచ్చిబాబు దీన్ని కేవలం సినిమా కథలా కాకుండా, ఒక మనిషి జీవిత ప్రయాణంలా చెప్పారు. ఇది ఎగిసిపడే వ్యక్తి కథ కాదు... పడిపోయి మళ్లీ లేచి నిలబడే వ్యక్తి కథ. ఈ సినిమా కోసం నేను చాలా కష్టపడ్డానని అందరూ అంటున్నారు. కానీ ఇలాంటి సినిమా కోసం కష్టపడకపోతే ఇంకెప్పుడు కష్టపడతాం? ఇది కష్టంతో చేసిన పని కాదు, ఇష్టంతో చేసిన పని.




పెద్ది మీ గుండెల్లో నిలిచిపోతాడు:

దర్శకుడు బుచ్చిబాబు సానా



వుదయం సినిమా: మెగా పవర్‌రామ్ చరణ్ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా 'పెద్ది' దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. అద్భుతమైన గ్లింప్స్, చార్ట్ బస్టర్ పాటలు, పవర్ ఫుల్ థియేట్రికల్ ట్రైలర్‌తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తోంది. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. పెద్ది జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదల కానుంది. జూన్ 3న ప్రత్యేక ప్రీమియర్‌లు ప్రదర్శించనున్నారు. ఈ నేపధ్యంలో డైరెక్టర్ బుచ్చిబాబు సానా విలేకర్ల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.పెద్ది జర్నీ గురించి చెప్పండి?- నా తొలి చిత్రం ఉప్పెన బ్లాక్‌బస్టర్ తర్వాత దాదాపు ఐదేళ్లకు పెద్దితో వస్తున్నాను. సాధారణంగా ఇండస్ట్రీలో ఒక బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత దర్శకుడికి ఐదేళ్ల సమయం పట్టడం జరగదు. కానీ నా విషయంలో అలా జరిగింది (నవ్వుతూ). మా గురువుగారు సుకుమార్ గారు నన్ను చరణ్ గారి దగ్గరకు తీసుకెళ్లారు. నేను కథ చెప్పాను. చరణ్ గారికి నచ్చింది. ఉప్పెన తర్వాత చరణ్ గారి దగ్గరకు వెళ్లడానికే నాకు రెండున్నరేళ్లు పట్టింది. ఆయన కథ ఓకే చేసిన తర్వాత దాదాపు ఏడాదిన్నరలో షూటింగ్ మొత్తం పూర్తయ్యింది.

'యుఫోరియా' నాకు కొత్త ఎనర్జీని ఇచ్చింది..



వుదయం సినిమా:

సెన్సేషనల్ డైరెక్టర్ గుణ శేఖర్ తన విభిన్న కథనాలు, మేకింగ్, టేకింగ్‌తో తెలుగు ప్రేక్షకుల్ని ఎప్పటికప్పుడు ఆకట్టుకుంటూనే ఉంటారు. 'చూడాలని వుంది', 'ఒక్కడు' వంటి బ్లాక్ బస్టర్ హిట్‌లను ఇచ్చిన గుణ శేఖర్ రీసెంట్‌గా 'యుఫోరియా' అంటూ న్యూ ఏజ్ సినిమాని తెరకెక్కించారు. 'యుఫోరియా' చిత్రానికి అద్భుతమైన స్పందన వచ్చింది. పుట్టిన రోజు (జూన్ 2) సందర్భంగా గుణ శేఖర్ మీడియాతో తన సినీ జర్నీకి సంబంధించిన విశేషాలెన్నో పంచుకున్నారు. ఆయన ఏం చెప్పిన సంగతులివే..'యుఫోరియా'పై వచ్చిన స్పందన మీకు ఎలా అనిపించింది?నేను నా కెరీర్‌లో చేసిన సినిమాలన్నీ ఒకెత్తు అయితే.. 'యుఫోరియా' ఇంకో ఎత్తు. ఇలాంటి గొప్ప సినిమాలు మళ్లీ చేయాలని సోషల్ మీడియాలో కామెంట్లు చూశాను. ఎంతో మంది అనలిటికల్‌గా రివ్యూలు చేస్తే.. వాటికే మిలియన్ల వ్యూస్ వచ్చేశాయి. ఈటీవీ విన్‌లోనూ, ఆహాలోనూ మూవీకి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది.

ఓటీటీలోకి వస్తున్న "ఎం4ఎం (మోటివ్ ఫర్ మర్డర్)"



వుదయం సినిమా: దర్శకుడు, నిర్మాత మోహన్ వడ్లపట్ల తెరకెక్కించిన, అమెరికన్ నటి Jo Sharma హీరోయిన్ గా నటించిన సస్పెన్స్ థ్రిల్లర్ "ఎం4ఎం (మోటివ్ ఫర్ మర్డర్)" మే 8న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలై ప్రేక్షకులు, మీడియా ప్రతినిధులు మరియు సినీ విమర్శకుల నుంచి విశేష ఆదరణను పొందింది.Jo Sharma, సమ్మీత్ ఆచార్య ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం ఐఎండీబీలో 9.1/10, బుక్ మై షోలో 9.6/10 వంటి అద్భుతమైన రేటింగ్స్‌ను సాధించింది. అలాగే పలు ప్రముఖ దినపత్రికలు, టెలివిజన్ ఛానెల్లు మరియు వినోద వెబ్‌సైట్లు ఈ చిత్రానికి 5లో 3.5 వరకు రేటింగ్స్ ఇస్తూ ప్రశంసించాయి. భారత్‌తో పాటు అమెరికాలోని ప్రేక్షకులు కూడా ఈ చిత్ర విజయాన్ని ఘనంగా జరుపుకుంటూ, ఇటీవలి కాలంలో వచ్చిన అత్యుత్తమ సస్పెన్స్ థ్రిల్లర్లలో ఒకటిగా అభివర్ణించారు.

'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు' నుంచి రెండో పాట

వుదయం సినిమా: వడ్డే జిష్ణు సమర్పణలో వడ్డే క్రియేషన్స్ బ్యానర్ మీద వడ్డే నవీన్ హీరోగా, నిర్మాతగా రూపొందించిన చిత్రం 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు'. కమల్ తేజ నార్ల దర్శకుడు. వడ్డే నవీన్, రాశి సింగ్ హీరో హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రంలో శిల్పా తులస్కర్, వివేక్ రఘువంశీ, రఘుబాబు, శివ నారాయణ, వడ్లమాని శ్రీనివాస్, జ్వాలా కోటి, దేవి ప్రసాద్, సూర్య, బాబా భాస్కర్, ప్రమోదిని, సాత్విక్ రాజు, అంజలి ప్రియ, గాయత్రి చాగంటి తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. జూన్ 19న ఈ మూవీ గ్రాండ్ రిలీజ్ అవుతుంది. ఇప్పటికే డిఫరెంట్ ప్రమోషనల్ స్టాటజీతో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. డైరెక్టర్ కమల్ తేజనార్లతో వడ్డే నవీన్‌కథ, స్క్రీన్ ప్లేలో భాగం కావటం విశేషం. రీసెంట్‌గా విడుదలైన టీజర్, టా టా అనే సాంగ్‌తో సినిమాపై మంచి బజ్ క్రియేట్ అయ్యింది. టా టా సాంగ్ బ్లాక్ బస్టర్ తర్వాత మేకర్స్ ఈ సినిమా నుంచి 'నువ్వే కదా..' అనే మరో సాంగ్‌ను ఎఫ్ ఎం రేడియో స్టేషన్ లో విడుదల చేశారు. కళ్యాణ్ నాయక్ సంగీత సార థ్యం వహిస్తోన్న సినిమాలోని ఈ పాటను భాస్కరభట్ల రాయగా.. పివిఎన్ఎస్ రోహిత్, హరిణి ఇవటూరి పాడారు.



వుదయం సినిమా: సామాజిక ఇతివృత్తాల నేపథ్యం లో చిత్రాలను రూపొందించే దర్శకుడు పి సునీల్ కుమార్ రెడ్డి శ్రావ్య ఫిల్మ్స్ బ్యానర్ పై సుభాష్ చక్రవర్తి రవడ సహ నిర్మాతగా ట్రాన్స్జెండర్ వ్యక్తుల జీవితాల మీద తీసిన కోర్ట్ రూమ్ డ్రామా " ఎల్ జి బి టి – ఏ లీగల్ బ్యాటిల్ " ఈ నెల 19th న దేశవ్యాప్తంగా విడుదల కానుంది.ప్రైడ్ మంత్ సందర్భంగా జూన్ నెలలో ఈ చిత్రాన్ని విడుదల చెయ్యదలచామని, ఎల్ బి శ్రీరామ్ , ఎస్తర్ నార్నోన్హ , రాజు ఖేర్, ఆనంద చక్రపాణి , ప్రీతీ నిగమ్ లాంటి ప్రముఖ నటీనటులతో పాటు చాలా మంది రియల్ ట్రాన్స్జెండర్ యాక్టర్స్ ఇందులో ప్రధాన పాత్రలు పోషించారని హీమ రాథోడ్ హీరోయిన్ గా , చంద్రముఖి , లైలా వంటి ప్రముఖ యాక్టివిస్టులు , గే యాక్టివిస్ట్ విష్ణు తేజ చాలా పరిణితితో నటించారని, దర్శకుడు చిత్ర టీజర్ విడుదల సందర్భంగా తెలియచేసారు.

విడుదలకి సిద్ధమవుతున్న సునీల్ కుమార్ రెడ్డి ఎల్ జి బి టి ఏ లీగల్ బ్యాటిల్



"పెళ్ళింది కాని NO కహాని" సినిమా పోస్టర్ లాంచ్



వుదయం సినిమా: శ్రీహరి హీరోగా నటిస్తున్న సినిమా "పెళ్ళింది కాని NO కహాని". ఈ చిత్రంలో స్మిత హీరోయిన్ గా నటిస్తోంది. ఈ మూవీని మై3 సినిమాస్ బ్యానర్ నిర్మిస్తోంది. ఏడుకొండలు తాడిశెట్టి దర్శకత్వం వహిస్తున్నారు. రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ ద్వారా రాబోతోంది. ఈ రోజు ఈ చిత్ర పోస్టర్ ను హీరో రాజ్ తరుణ్ చేతుల మీదుగా లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో హీరో శ్రీహరి మాట్లాడుతూ – ఈరోజు మా సినిమా పోస్టర్ లాంచ్ చేసేందుకు అతిథిగా వచ్చిన హీరో రాజ్ తరుణ్ గారికి థ్యాంక్స్. అలాగే గెస్ట్ గా వచ్చిన ఐఎఫ్ఎక్స్ అధినేత పద్మనాభరెడ్డి గారికి కూడా కృతజ్ఞతలు చెబుతున్నాం. "పెళ్ళింది కాని NO కహాని" సినిమా చాలా బాగా వచ్చింది. మరో నేలన్నర సమయంలో మీ ముందుకు రిలీజ్ కు తీసుకురాబోతున్నాం. సినిమా ఆద్యంతం హిలేరియస్ ఫన్ తో ఎంటర్ టైన్ చేస్తుంది. డైరెక్టర్ ఏడుకొండలు గారు చాలా బాగా రూపొందించారు. హీరో రాజ్ తరుణ్ మాట్లాడుతూ – "పెళ్ళింది కాని NO కహాని" మూవీ పోస్టర్ లాంచ్ చేయడం హ్యాపీగా ఉంది.

నటీనటులకు ఆహ్వానం.. "రాజు వెడ్స్ రాంబాయి" మేకర్స్

వుదయం సినిమా: చిన్న చిత్రంగా రిలీజై పెద్ద విజయాన్ని సాధించింది "రాజు వెడ్స్ రాంబాయి" సినిమా. ఈ మూవీ సక్సెస్ చిన్న చిత్రాల్లో ఎంతో స్ఫూర్తినింపింది. ఇలాంటి బాక్సాఫీస్ సక్సెస్ అందుకున్న "రాజు వెడ్స్ రాంబాయి" మేకర్స్ మరో కొత్త ప్రాజెక్ట్ కు శ్రీకారం చుట్టారు. తెలంగాణలో పుట్టిన మరో మట్టి కథ పరిమళాన్ని ప్రేక్షకులకు అందించబోతున్నారు.



Printed, Published & Owned by Sirikonda Maria, Printed at LAKSHYAM TELUGU DAILY, D. No.1227/1, 11 GPR Flats, Pedakakani Village and Mandal, Guntur, Andhra Pradesh - 522509 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : Sirikonda Augustin, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.